జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 05 ఫిబ్రవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 331 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:43 AM , సూర్యాస్తమయం : 06:23 PM. దిన ఆనందాది యోగము : మాతంగ యోగము , ఫలితము: వాహన లాభం ,పెద్దల దర్శన భాగ్యము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## భారత్,అమెరికా ట్రేడ్ డీల్‌పై హర్షం

**కీలక ఖనిజాల అన్వేషణపై ఇరుదేశాలు ఫోకస్**

**భారత్, అమెరికా విదేశాంగమంత్రులు భేటీ**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 4(ప్రజాజ్యోతి): వాణిజ్య ఒప్పందంపై ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అవగాహనకు

మిగతా1 2లో..

## కొత్త విద్యుత్ కనెక్షన్ల జారీలో మార్పులు

**నేటి నుంచి ఫిక్స్డ్ ఛార్జీలు వసూలు**

**దూరాన్ని బట్టి ఫీజు వసూలుకు చెల్లుచీటి**

హైదరాబాద్,ఫిబ్రవరి 4(ప్రజాజ్యోతి): తెలంగాణలో విద్యుత్ కొత్త కనెక్షన్ల జారీలో నేటి

మిగతా 2లో..

తెలంగాణ రాష్ట్రంలో సనాతన ధర్మం మీద జరుగుతున్న దాడులను సహించమని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ హెచ్చరించారు. హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా కాంగ్రెస్ సర్కారు నోరు మెదపట్లేదని, హిందువుల మనోభావాలు దెబ్బతీస్తూ ఆలయ భూములు ఆక్రమిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడైన తర్వాత మొదటి సారి తెలంగాణలో పర్యటించారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబ్ నగర్‌లో నిర్వహించిన బీజేపీ విజయ సంకల్ప సమ్మేళానికి హాజరయ్యారు.

## ముస్లింల ఓట్ల కోసం కాంగ్రెస్

# ఆరాటం

**ఎస్సీఎస్టీ నిధులు మైనార్టీలకు బదలాయింపు**

**నిజాం నిరంకుశంపై అంకుశం దింపిన గడ్డ**

**ఎన్నికల హామీలను తుంగలో తొక్కిన సీఎం రేవంత్**

**మహబూబ్‌నగర్ ప్రచారంలో బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబిన్**





మహబూబ్‌నగర్,ఫిబ్రవరి 4(ప్రజాజ్యోతి): తెలంగాణలో రాజకీయాలు చాలా దయనీయంగా ఉన్నాయని.. మనదేశ సంస్కృతి సంప్రదాయాలపై సీఎం రేవంత్ రెడ్డి దాడి చేస్తున్నారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సిన్హా విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ అంటే ముస్లింల పార్టీ అని స్వయంగా ముఖ్యమంత్రే ప్రకటించారని గుర్తు చేశారు. బుధవారం నాడు మహబూబ్ నగర్‌లోని

మిగతా 2లో..



"7 కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల్లో ఎన్నికలు జరగబోతున్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదు, మన విజయాన్ని అడ్డుకోలేరు. అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో తీర్పు ఇవ్వాలి. రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్లపాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి. రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి 6 కిలోల సన్నబియ్యం ఇస్తున్నాం. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం. రైతు రుణమాఫీ కింద 25.35 లక్షల మందికి రూ.21 వేల కోట్లు ఖర్చు చేశాం. రైతు భరోసా కింద రూ.6 వేల చొప్పున రూ.9 వేల కోట్లు ఇచ్చాం. మున్సిపల్ ఎన్నికలు ముగిశాక రైతుభరోసా నిధులు జమచేస్తాం" -రేవంత్ రెడ్డి, సీఎం

# కొత్త బడ్జెట్‌లో లక్షలాది ఇళ్లు

- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌నే గెలిపించండి
- సన్నబియ్యం తీసుకున్న వారంతా ఓటేయాలి
- మున్సిపల్ ఎన్నికల తరవాత రైతుభరోసా
- రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్
- తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్
- తెలంగాణ తల్లి మన సోనియమ్మ
- మిర్యాలగూడ ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి



మిర్యాలగూడ,ఫిబ్రవరి 4(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలి. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఎదురే లేదు.. విజయాన్ని అడ్డుకోలేరని అన్నారు. మిర్యాలగూడ మండలం గూడూరులో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటు చేసిన 'ప్రజా పాలన – ప్రజా విజయోత్సవ' సభలో సీఎం ప్రసంగించారు. రేషన్ కార్డుల కోసం గతంలో పదేళ్ల పాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి. ప్రస్తుతం రాష్ట్రంలో 3.17 కోట్ల మందికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఇస్తున్నాం. సన్న బియ్యం వచ్చిన వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత

మిగతా 12లో..

## లోక్‌సభలో విపక్ష సభ్యుల ఆందోళన

**నేటికి వాయిదా వేసిన స్పీకర్ ఓం బిర్లా**

**ఐదు నిమిషాలకే లోక్‌సభ వాయిదా**

**నరవణె పుస్తకంపై భయపడుతున్న ప్రభుత్వం**

**కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ విమర్శలు**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 4(ప్రజాజ్యోతి): పార్లమెంటు బ్జడెట్ సమావేశాల్లో యూరోపియన్ యూనియన్, అమెరికాతో చేసుకున్న ఒప్పందాల వివరాలను పార్లమెంటు ముందుంచాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. దీంతో బుధవారం కూడా లోక్‌సభ ప్రారంభం అవ్వగానే ప్రతిపక్ష సభ్యులు ఈ ఒప్పందాలపై చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ పరిణామాలతో సభ

మిగతా 12లో..

### జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు

# క్లీన్ చిట్

**పార్టీ మారిన దాఖలాలు లేవన్న స్పీకర్**

స్పీకర్ తీర్పును స్వాగతించిన సంజయ్

తాను బిఆర్ఎస్ ఎమ్మెల్యేగానే ఉన్నానని వెల్లడి



హైదరాబాద్,ఫిబ్రవరి 4(ప్రజాజ్యోతి): జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ క్లీన్‌చిట్ ఇచ్చారు. సంజయ్ పార్టీ మారినట్లు ఆధారాలు లేవని, ఆయన్ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేగానే పరిగణిస్తున్నామని స్పీకర్ తీర్పు ఇచ్చారు. దీనికి సంబంధించిన గెజిట్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. సంజయ్‌పై అనర్హత కోరుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఇక, పార్టీ ఫిరాయిపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న పది మంది ఎమ్మెల్యేలలో ఇప్పటికే ఏడుగురికి స్పీకర్ క్లీన్‌చిట్ ఇచ్చిన విషయం తెలిసిందే.

మిగతా 12లో..

### స్పీకర్ తీరు రాజ్యాంగానికే గొడ్డలి పెట్టు

**కళ్లముందు కనిపిస్తున్నా సాక్ష్యాలు లేవంటే ఎలా?**

**ఎమ్మెల్యే సంజయ్‌కు క్లీన్‌చిట్‌పై కేటీఆర్ ఆగ్రహం**

హైదరాబాద్,ఫిబ్రవరి 4(ప్రజాజ్యోతి): ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను స్పీకర్ వరుసగా కొట్టివేస్తున్న తీరు రాజ్యాంగానికే గొడ్డలిపెట్టని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రే స్వయంగా జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్‌కి కండువా కప్పి కాంగ్రెస్‌లో చేర్చుకున్న ఫోటోలు, వీడియోలు కళ్లముందు కనిపిస్తున్నా ఆధారాలు లేవని అనర్హత పిటిషన్‌ను తిరస్కరించడం అర్థరహితం అన్నారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన రద్దు

**ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్రపతి ముర్ము**

**కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమం**

**సిఎంగా యమునాం ఖేమ్‌చంద్ ప్రమాణం**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి4(ప్రజాజ్యోతి): మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను రద్దు చేశారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము బుధవారంనాడు ఉత్తర్వులు జారీ

మిగతా 12లో..

## పవన్ ఆంధ్రా రాజకీయాలు చూసుకో

**తెలంగాణను అవమానించిన నీకు ఇక్కడేం పని?**

**టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యలు**

హైదరాబాద్,ఫిబ్రవరి 4(ప్రజాజ్యోతి): పవన్ ఒక ఆంధ్ర నాయకుడని, ఆయన తెలంగాణ వ్యతిరేకి అని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.ఈ మేరకు పవన్ కల్యాణ్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ తన

మిగతా 12లో..

### తెలుగు చిత్ర పరిశ్రమకు

# పెద్దపీట



- సినీ పరిశ్రమ కేంద్రంగా హైదరాబాద్
- అన్ని భాషల వారు తరలివచ్చినా ప్రోత్సాహం
- ఉగాది రోజు గద్దర్ అవార్డుల ప్రదానం
- మీడియాతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,ఫిబ్రవరి 4(ప్రజాజ్యోతి): తెలుగు సినీ పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో గద్దర్ అవార్డుల జ్యూరీ సభ్యులతో డిప్యూటీ సీఎం కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌ను ఫిల్మ్ ఇండస్ట్రీకి కేంద్రంగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. అన్ని భాషల సినీ పరిశ్రమలు ఇక్కడికి విస్తరించేలా అనుకూల వాతావరణం కల్పిస్తామన్నారు. దీని ద్వారా సినీ రంగంలో యువత, టెక్నీషియన్లకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని వెల్లడించారు. కళల ద్వారా

మిగతా 12లో..

# సంపాదకీయం

## గాడితప్పతున్న పార్లమెంట్ సమావేశాలు !

పార్లమెంట్ సమావేశాలు గాడి తప్పాయి. సభలో చర్చలకు ఆస్కారం లేదు. రూల్స్ పాటించడం లేదు. అటు ప్రభుత్వం, ఇటు విపక్షం రెండు పక్షాలు కూడా పంతాలకు పోతూ ప్రజాధనాన్ని, సమయాన్ని వృధా చేస్తున్నాయి. పోడియంలోకి దూసుకుని రావడం, అరవడం, కేకలు పెట్టటం సభనుంచి వెళ్లిపోవడం ఏ రకమైన ప్రజాస్వామ్యమో కాంగ్రెస్ చెప్పాలి. గత మూడు రోజులుగా ఇదే తంతు సాగుతోంది. గతంలో లాగానే ఈ బడ్జెట్ సమావేశాల్లో కూడా ఇది కనిపిస్తోంది. సమస్యలను చర్చించడానికి ఉన్న పద్దతులను వదిలేసి కాంగ్రెస్ సభాస్తంభన అస్త్రాన్ని ఉపయోగించుకుంటోంది. కేవలం సభా కార్యక్రమాలకు అవరోధం లేదా, అంతరాయం కల్పించడం ద్వారా సభా కార్యక్రమాలు సాగకుండా చేస్తోంది. గతంలో అనేక సందర్భాల్లో ఇదే పద్దతిని అవలంబించింది. సాధారణంగా బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చ, ఆ తరవాత బడ్జెట్‌పై చర్చలు ప్రధానంగా ఉంటాయి. ఈ సందర్భంగా ఏదేని అంశాన్ని చర్చించే అవకాశం ఉంటుంది. కానీ కాంగ్రెస్ చర్చ కోరుకోవడం లేదు. కేవలం రచ్చనే కోరుకుంటోంది. దీంతో ప్రచారం వస్తుందన్న ధీమాలో ఉంది. ఇకపోతే ప్రధానంగా మాజీ ఆర్మీ చీఫ్ నరవణె పుస్తకం ఆధారంగా చైనా సరిహద్దుల్లో పరిస్థితులు, అమెరికాతో ఒప్పందం పైనా చర్చించాలని రాహుల్ లేదా కాంగ్రెస్ కోరుకుం టోంది. అయితే దీనికి కొన్ని రూల్స్ ఉన్నాయి. ఈ మేరకు చర్చకు ప్రతిపాదించి, చర్చ చేయవచ్చు. ఇకపోతే అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రభుత్వం ప్రకటన చేయకముందే కాంగ్రెస్ యాగీ చేస్తోంది. ఇంతకాలం ట్రేడ్ డీల్ జరగనందుకు మోడీపై దుమ్మెత్తి పోసారు. మన సమస్యలపై పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పుడు ట్రేడ్ డీల్ కుదరగానే అదేదో ద్రోహం జరిగినట్లుగా లేదా మోడీ అమెరికాకు అమ్ముడు పోయినట్లుగా ఆరోపిస్తున్నారు. పార్లమెంటులో ప్రభుత్వం ప్రకటనకు సిద్దంగా ఉన్న సమయంలోనే సమావేశాల్లో రచ్చ చేయడం కాంగ్రెస్÷–కే చెల్లింది. అమెరికా –భారత్ మధ్య వాణిజ్య ఒప్పందం జరిగిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్సోషల్ మీడియాలో ప్రకటించటం, ఆ తరువాత మన ప్రధాని మోడీ అవునన్నట్టుగా ట్రంప్‌నకు ధన్యవాదాలు చెప్పుకోవటం జరిగింది. భారతదేశ ఆత్మగౌరవాన్ని, ఆర్థిక ప్రయోజనాలను పరిరక్షించేదిగా ఉన్నదీ లేనిదీ చర్చిస్తే తెలుస్తుంది. ఏకపక్షంగా అదనపు సుంకాలు విధించటం దగ్గర నుంచి మన ఆర్థిక వ్యవస్థను అవహేళన చేయటం దాకా ట్రంపు సాగించిన బెదిరింపులపై భారత్ ఓపిక పట్టింది. యూరోపియన్ యూరియన్‌తో ఒప్పందం కుదరగానే ఇప్పుడు ట్రంప్ దిగివచ్చారు. అయితే దీనిని సానుకూలంగా చూడాల్సి విపక్షాలు ప్రభుత్వం లొంగిపోయిందని విమర్శలకు దిగడం ఎంతవరకు సమంజసమో సమాధానం చెప్పాల్సిందే! దేశ అవసరాలను బట్టి, అవకాశాలను బట్టి మనం వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు చేసుకోవటం సాధారణ విసయం. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఇదే చేస్తుంది. నిజానికి అహంకారపూరితంగా అమెరికా అధ్యక్షుడు బెదిరింపు ధోరణితో వ్యవహరించారు. మన దేశం చౌకగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుంటే– వద్దని అడ్డం పడ్డాది. మన దేశ రైతాంగాన్ని దారుణంగా దెబ్బ తీసేవిధంగా తన వ్యవసాయోత్పత్తులను దిగుమతి చేసుకోవాలని ఒత్తిడి తెచ్చారు. మనం ఏయే దేశాలతో వాణిజ్య సంబంధాలను కలిగి ఉండాలో, కూడదో అదే నిర్దేశించాలని చూశారు. . ఇలాంటి తలబిరుసు పెత్తనానికి భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ తలవొంచకూడదని నిర్ణయించి, ఇంతకాలం ట్రేడ్ డీల్‌ను పక్కన పెట్టింది. పాకిస్తాన్–ఇండియా యుద్దాన్ని తానే ఆపానని ట్రంప్ అనేకసార్లు ప్రకటించుకున్నా, భారత్‌పై సుంకాలను భారీగా విధించినా, అక్రమ వలసల పేరిట భారతీయులకు సంకెళ్లు వేసి, దేశంలో దించిపోయినా– భారత్ ఓపిక పట్టింది. ఇప్పుడు కూడా ట్రంప్ ప్రకటించేదాకా ఒప్పందంపై మనం ముందుకు రాలేదు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి ఎన్నికయ్యాక– తన దారిలోకి రాని దేశాలపై ఎడాపెడా సుంకాలు విధించటం ఒక వ్యూహంగా ఎంచుకున్నాడు. కెనడా, బ్రిటన్, దక్షిణ కొరియా వంటి మిత్రదేశాలపైనా, రష్యా, చైనా వంటి పోటీ దేశాలపైనా విరుచుకుపడ్డాడు. సుంకాల విధింపుతో ఆయా దేశాల వాణిజ్యానికి తాత్కాలికంగా నష్టం కలిగించారు. అయితే ధరలు పెరిగి అమెరికా పౌరులకు కూడా అంతే సమస్య ఎదురవుతుంది. దీంతో, ట్రంప్ దూకుడుకు వ్యతిరేకంగా అమెరికాలోనూ పెద్దఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. సుంకాలు ఎదుర్కొన్న అనేక దేశాలు సైతం అదే పద్ధతిలో సమాధానం చెప్పాయి. నీకు మేమంత దూరమో మాకు నువ్వూ అంతే దూరం అని సమాధానం ఇచ్చాయి. భారత్ కూడా అదే పద్దతిని అవలంబించింది. మోడీ ప్రభుత్వం ఏ మాత్రం లొంగుబాటుకు ఒప్పుకోలేదు. మనపట్ల అమెరికాలోనే సానుకూలత వ్యక్తం అయ్యింది. అమెరికాలో ఒత్తిడి తట్టుకోలేక ట్రంప్ భారత్‌తో ఓ రకంగా కాళ్ల బేరానికి వచ్చాడని చెప్పుకోవాలి. అంతేగానీ భారత్ పరువు పోయిందని, మోడీ లొంగిపోయాడని విమర్శించే వారికి అంతర్జాతీయ వ్యవహారాలు తెలియవను కోవాలి. ఈ విషయంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు ముందున్నారు. ట్రంప్ బెదరింపులకు లొగివుంటే ఎప్పుడో ఒప్పందం ఖరారు అయ్యేది. అయితే ఇవన్నీ చర్చించాల్సిన అంశాలే. కాదని ఎవరూ అనడం లేదు. పార్లమెంటులో చర్చకు ముందే గలాభా సృష్టించడం ద్వారా కాంగ్రెస్ రాజకీయ పైత్యాన్ని చాటుకుంది. మోడీ ప్రకటన చేసే వరకు ఆగాలి. తాము కోరుకున్నట్లు ఇప్పుడే..ఈ క్షణమే చర్చ జరగాలని అనుకోవడం దుర్మార్గం తప్ప మరోటి కాదు. పార్లమెంటులో సమస్యలపై చర్చించకుండా, జారుకోవడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి.

## పులి జాడలతో జనం బెంబేలు

### అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన

జనగామ,ఫిబ్రవరి4(ప్రజాజ్యోతి): పెద్దపులి సంచారం ఇప్పుడు మూడు జిల్లాల వాసులను భయాందోళనకు గురి చేస్తోంది. సిద్దిపేట, యాదాద్రి, జనగామ జిల్లాల సరిహద్దుల్లో తిరుగుతున్నట్లుగా గుర్తించారు. జనగామ మండలంలోని సిద్దెంకి, పెంబర్తి, పెద్దరాంచర్లలో పెద్దపులి సంచరిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. యాద్రాది భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామ మీదుగా పెద్దపులి జనగామకు ప్రవేశించినట్లు రైతులు ఆటవీశాఖ, పోలీసులు సమాచారం అందించారు. దీంతో అధికారులు ఆయా గ్రామాలకు వెళ్లి పులి పాదముద్రలను సేకరించారు. వ్యవసాయ బావుల ప్రాంతాల్లో సంచరిస్తూ ఉ ండోచ్చని కావున వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. జగదేవ్‌పూర్ మండలం దౌలాపూర్ అటవీ ప్రాంతం నుంచి బయటకు వచ్చిన పెద్దపులి వరుస గ్రామాల్లో సంచరిస్తూ ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. తాజాగా ఈ పులి యాదాద్రి భువనగిరి(జజీటజీటసతి ఃథబీలజీనిజీణతిసతి) జిల్లా రాజపేట మండలం బసంతపూర్ సమీపంలో ఓ లేగదూడపై దాడి చేసి చంపేసినట్లు అటవీ శాఖ అధికారులు నిర్ధారించారు. పులి కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తున్న అధికారులు, తాజాగా జనగామ జిల్లా ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామ పరిసరాల వైపు పులి వెళ్లినట్లు పాదముద్రల ఆధారంగా గుర్తించారు. ఘటనా స్థలాల్లో అటవీ శాఖ బృందాలు విస్తృతంగా తనిఖీలు చేపట్టాయి. పులి ప్రయాణించే మార్గాల్లో ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. పులి సంచారం కారణంగా సరిహద్దు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.



# ముస్లింల ఓట్ల కోసం కాంగ్రెస్ ఆరాటం

మొదటిపేజీ తరువాయి..

ఎంవిఎస్ కాలేజీ గ్రౌండ్‌లో బీజేపీ విజయ సంకల్ప సమ్మేళనం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రసంగించిన నితిన్ నబీన్.. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన బడ్జెట్ నిధులను మైనార్టీలకు బదలాయించారని ఆరోపించారు. రాష్ట్రంలో 77 వేల ఎకరాల భూమి వక్ఫ్ బోర్డుకు ఉ ందని గుర్తు చేశారు. ముస్లింల ఓట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ నేతలు ఆరాటపడుతున్నారని నితిన్ నబీబ్ విమర్శించారు. నిజాం నిరంకుశానికి వ్యతిరేకంగా ఈ గడ్డ నుంచి పోరాడారు. హైదరాబాద్ విముక్తి కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలమైంది.

ఎన్నికల హామీలను ప్రభుత్వం తుంగలో తొక్కింది. రైతు భరోసా, రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. ఎస్సీలు, ఆదివాసీలు, బీసీలను ప్రభుత్వం మోసం చేసింది. అభివృద్ధి పనులు, బిల్లుల మంజూరుకు ఆర్‌ఆర్ ట్యాక్స్ కట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. అవినీతి, కమీషన్ల ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే భాజపాను గెలిపించాలి.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అనేక హిందూ దేవాలయాలను కూల్చారంటూ మండిపడ్డారు నితిన్ నబీన్. ఆలయాలపై రాజకీయం చేస్తే.. బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. అవసరమైతే తాము ప్రాణ త్యాగానికైనా సిద్ధమని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన విధానాలు మార్చుకోకపోతే.. ఎక్కువ రోజులు ఉండబోదంటూ హెచ్చరించారు. ప్రధాని మోదీ.. మహిళలను లక్షాధికారులను చేయాలని చూస్తే.. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మహిళలను పూర్తిగా మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు అధికమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని కార్యకర్తలకు నితిన్ నబీన్ సూచించారు. తెలంగాణకు సముచిత స్థాయిలో కేంద్రం నిధులు మంజూరు చేస్తోంది. రాష్ట్రంలో రైల్వేకు రూ.5,400 కోట్లకుపైగా కేటాయించింది. తెలంగాణకు మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు కేటాయించింది. రాష్ట్రంలో రెండు పారిశ్రామిక కారిడార్ల నిర్మాణం జరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా మోదీ ప్రభుత్వం పట్ల ఆదరణ పెరుగుతోంది. ఈయూతో ఒప్పందం చేసుకుని దేశాభివృద్ధికి కృషి చేస్తోంది. కొన్నివర్గాలను సంతృప్తి పరచడానికి కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారు. ముస్లిం ఓటు బ్యాంకు కోసం ఆరాటపడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో బలహీనవర్గాలకు ఎలాంటి న్యాయం జరగలేదు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల నిధుల్లో ప్రభుత్వం కోత పెడుతోంది. వక్ఫ్ బోర్డును బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ సర్కారు యత్నిస్తోంది. హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా నోరు మెదపట్లేదు.



హిందువుల మనోభావాలు దెబ్బతీస్తూ ఆలయ భూములు ఆక్రమిస్తున్నారు. రాష్ట్రంలో సనాతన ధర్మం మీద జరుగుతున్న దాడులను సహించం‘ అని నితిన్ నబీబ్ అన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీలు డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పలువురు భాజపా నేతలు పాల్గొన్నారు. అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని.. ఒక్క ఉచిత బస్సు ప్రయాణం తప్ప అని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పాలనలోనే కాదు.. బీఆర్ఎస్ పాలనలో సైతం పాలమూరుకు అన్యాయం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతాయని.. చేతలు మాత్రం గడప కూడా దాటవని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో అవినీతి జరిగిందని చెప్పిన రేవంత్ రెడ్డి ఏ ఒక్కరి మీద చర్య తీసుకున్నారో చెప్పాలంటూ డిమాండ్ చేశారు. కేసీఆర్, రాహుల్ గాంధీ మధ్య ఒప్పందం కుదిరిందని కేంద్రమంత్రి ఆరోపించారు. అందుకే చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. అందరి ఫోన్లు ట్యాపింగ్ చేసి పౌరహక్కులు కాలరాసిందంటూ బీఆర్ఎస్ పార్టీపై నిప్పులు చెరిగారు. బీజేపీ కార్యాలయంలో క్లర్క్ ఫోన్ సైతం ట్యాపింగ్ చేశారంటూ విమర్శించారు. సిట్ నోటీసులు టీవీ సీరియల్‌ను తలపిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి ఆశీర్వదించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తద్వారా అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీకి రాజకీయ దురహంకారం పెరిగిందని రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎన్ రాంచందర్ రావు మండిపడ్డారు. బీజేపీని చూసి కాంగ్రెస్, బీఆర్ఎస్ భయపడుతున్నాయన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లోపించాయని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు గెలిస్తే మాత్రం ట్యాక్స్‌లు పెరుగుతాయని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలవాలంటే మాత్రం.. ఈ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచి తీరాలని కేడర్‌కు ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి.. బీజేపీ జెండాను ఎగురవేయాలని కార్యకర్తలకు టీబీజేపీ చీఫ్ రాంచందర్ రావు స్పష్టం చేశారు.

## మరణించిన జర్నలిస్ట్ కుటుంబాలకు లక్ష సాయం

### ప్రముఖ జర్నలిస్టుల జీవితాలపై పుస్తకాల ప్రచురణ

### మీడియా అకడామీ కృషిని అభినందించిన మండలి ఛైర్మన్ గుత్తా

హైదరాబాద్,ఫిబ్రవరి 4(ప్రజాజ్యోతి): మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు అండగా మేమున్నాం అనే భరోసా ఇచ్చి వారికి ఆర్థిక సహాయం అందజేస్తున్న తెలంగాణ మీడియా అకాడమీ జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమం అభినందనీయం అని తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. బుధవారంనాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి ఆడిటోరియంలో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెక్కుల పంపిణీ మరియు అకాడమి ప్రచురించిన చిరుపుస్తకాలు ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావుతో కలిసి శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనమండలి ఛైర్మన్ మాట్లాడుతూ, అక్షరమే ఆయుధంగా క్షేత్రస్థాయిలో పని చేసే జర్నలిస్టులు అకాల మృతి చెందడం బాధాకరమన్నారు. మరణించిన జర్నలిస్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమ నిధి నుండి ఆర్థిక సహాయంగా లక్ష రూపాయలు మంజూరు చేయడంతోపాటు అయిదు సంవత్సరాల పాటు పెన్షన్ సదుపాయం కల్పించడం మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు తోడ్పడుతుందని అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా పాత్రికేయ రంగంలో అనేక సంవత్సరాలు సేవలందించిన ప్రముఖ జర్నలిస్టు జీవిత విశేషాలు తెలిపే చిరు పుస్తకాలు ఆవిష్కరించడం వలన రాబోయే తరాలకు స్పూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. నేటి సమాజంలో ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో ఎన్ని మార్పులు వచ్చినా తను నేను మాత్రం పత్రికలు చదివితినే సంతృప్తి చేందుతానని తన అభిప్రాయాన్ని వెల్లడించారు. విద్యా, ప్రజా వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు కె. కేశవ రావు మాట్లాడుతూ, ప్రముఖుల చరిత్ర తెలిపే పుస్తకం చదవడం సులభం. కాని అదే చరిత్ర ను మోనోగ్రాఫ్ గా అందించడం మాటలు కాదు. అది అక్షర రూపం దాల్చడంలో భాగస్వాములైన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సమాజానికి అద్దం పట్టేది వార్త అయితే ఆ వార్త వెనుక ఉన్న నిజాన్ని వెలికితీసిన జర్నలిస్ట్ భవిష్యత్తు తరాలకు దారి చూపిన వారవుతారు. సోషల్ మీడియా ను కంట్రోల్ చేయడం ఎవరి తరం కాదన్నారు. కానీ దీనిపై మన జర్నలిస్టులందరూ ఎకతాటిపై వచ్చి చర్చించడం లేదా వర్క్ షాప్ లు నిర్వహించి కొంత మార్పుకు నాంది పలకాలన్నారు. తెలంగాణ మీడియా అకాడమి ఛైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, చనిపోయిన 18 మంది జర్నలిస్టుల కుటుంబాలకు ఒక లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చెక్కుల పంపిణీ, ప్రమాదానికి గురైన జర్నలిస్టుకు 50 వేల ఆర్థిక సహాయం చెక్కును అందజేసినట్లు ఆయన వివరించారు. ప్రముఖ పాత్రికేయులైన అబిద్ అలీఖాన్, డి. సీతారాం, బేతనబొట్ల నాగేశ్వరరావు, పొత్తూరి వెంకటేశ్వరరావు, ఎం.ఎస్.ఆచార్య,.ఎ.బి.కె. ప్రసాద్, జి.ఎస్. వరదాచారి, సి.రాఘవాచారి, వి.హనుమంతరావు, ఆదిరాజు వెంకటేశ్వరరావులపై మీడియా అకాడమి ప్రచురించిన 10 చిరుపుస్తకాలు (మోనోగ్రాఫ్స్) ఆవిష్కరణ చేసుకున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు,సీనియర్ జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మిర్చి రైతులకు గుడ్ న్యూస్

### ఎనుమాముల మార్కెట్‌లో భారీగా పెరిగిన ధరలు

### దేశీ మిర్చి క్వింటా 41,200 రూపాయలకు అమ్మకం

వరంగల్,ఫిబ్రవరి 4(ప్రజాజ్యోతి): తెలంగాణలో మిర్చి ధరలు గణనీయంగా పెరుగుతున్నాయి, రైతులకు ఆశాజనకంగా మారాయి. వరంగల్ జిల్లా ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో దేశీ మిర్చి క్వింటా 41,200 రూపాయలకు, ఎల్లో మిర్చి క్వింటా 44,000 రూపాయలకు అమ్ముడయ్యింది. వండర్ హాట్ మిర్చి ధర ఒక్కరోజులో 5,000 రూపాయలు పెరిగి క్వింటా 37,100కి చేరింది. అంతర్జాతీయ డిమాండ్ పెరుగుదల, ఇతర రాష్ట్రాల్లో ఉత్పత్తి తగ్గడం ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని వ్యాపారులు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా తక్కువ ధరల కారణంగా బాధపడ్డ రైతులకు ఈ పరిస్థితి పెద్ద ఊరటనిస్తుంది.వివిధ రకాల మిర్చి ధరలు ఊహించనంత వేగంగా పెరుగుతుండడం రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంచింది. ఎల్లో, దేశీ, వండర్ హాట్ మిర్చి వంటి రకాల డిమాండ్ అంతర్జాతీయంగా కూడా ఎక్కువగా ఉండటంతో మార్కెట్ ఉత్సాహంగా ఉంది. రైతులు తమ ఉత్పత్తిని పెద్ద ధరకు విక్రయించగలిగితే, ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది. వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో ప్రతి రకానికి ప్రత్యేక ధరలు ఉ న్నాయని, ధరల పెరుగుదల కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ధరల పెరుగుదల రైతుల ఉత్సాహాన్ని పెంచింది, కానీ నిలకడైన ఆదాయం కోసం మంచి మార్కెట్ వ్యూహాలు అవసరం. పంటలను సరైన సమయంలో మార్కెట్లో విడుదల చేయడం, నిల్వ మరియు రవాణా సదుపాయాలను మెరుగుపరచడం కీలకం. అంతర్జాతీయ మార్కెట్ ట్రెండ్‌లను గమనించి, ధరల మార్పులపై రైతులు సరిగా నిర్ణయాలు తీసుకోవాలి. ఈ పరిస్థితులు, రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తూ, స్థిరమైన లాభాలను అందించగలవని విశ్లేషకులు పేర్కొన్నారు.

## భారత్,అమెరికా ట్రేడ్ డీల్‌పై హర్షం


మొదటిపేజీ తరువాయి..

రావడాన్ని భారత్, అమెరికా విదేశాంగమంత్రులు జైశంకర్, మార్కో రూబియో స్వాగతించారు. అమెరికా నిర్వహిస్తున్న తొలి కీలక ఖనిజాల మంత్రుల సమావేశానికి ముందు వాషింగ్టన్‌డీసీలో రూబియోతో జైశంకర్ భేటీ అయ్యారు. అరుదైన ఖనిజాల అన్వేషణ, మైనింగ్‌పై సహకారాన్ని బలోపేతం చేసుకోవడంపై ఇరువురు నేతలు చర్చలు జరిపారు. క్వాడ్ ద్వారా ద్వైపాక్షిక, బహుపాక్షిక సహకారాన్ని విస్తరించేందుకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించారు.మార్కో రూబియోతో భేటీ అయ్యి చర్చలు జరిపినట్లు జైశంకర్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. ప్రాంతీయ, ప్రపంచ అంశాలతో పాటు వాణిజ్యం, ఇంధనం, అణు, రక్షణ, సాంకేతికత వంటి అంశాలపైనా చర్చలు జరిపినట్లు తెలిపారు. ఇరు దేశాల ఉమ్మడి ప్రయోజనాలను మరింత ముందుకు తీసుకెళ్లడానికి మరిన్ని సమావేశాలను నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కొత్త ఆర్థిక అవకాశాలను అందిపుచ్చుకోవడానికి, ఉమ్మడి ఇంధన భద్రత లక్ష్యాలను సాధించడానికి కట్టుబడి ఉండాలని జైశంకర్, రూబియోలు నిర్ణయించారని అమెరికా విదేశాంగశాఖ ప్రకటన విడుదల చేసింది. క్వాడ్ ద్వారా ద్వైపాక్షిక, బహుపాక్షిక సహకారాన్ని విస్తరించేందుకు నిబద్ధతతో ఉన్నారని పేర్కొంది. ప్రపంచ దేశాల సహకారంతో క్రిటికల్ మినరల్స్ సరఫరా గొలుసును వైవిధ్యపర్చేందుకు, మరింత బలోపేతం చేసేందుకు ఈ సమావేశాలను నిర్వహిస్తున్నట్లు వివరించింది.భారత్ దిగుమతులపై సుంకాలను 25శాతం నుంచి 18శాతంకు తగ్గించిన తాజా వాణిజ్య ఒప్పందాన్ని జైశంకర్, మార్కో రూబియో స్వాగతించారు. ఇది ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలను మరింత బలపరుస్తుందని అభిప్రాయపడ్డారు. ఉమ్మడి ప్రయోజనాలను ప్రోత్సహించడానికి కీలకమైన సుసంపన్నమైన ఇండో– పసిఫిక్ ప్రాంతం కోసం ఇరువురు నేతలు పిలుపునిచ్చారు. క్వాడ్ ద్వారా సహకారాన్ని మరింత విస్తరించేందుకు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. క్వాడ్‌లో భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా భాగస్వాములుగా ఉన్నాయి.అమెరికా పర్యటనలో భాగంగా ఆ దేశ ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్‌తో జైశంకర్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో సరఫరా గొలుసులు, భద్రతతో పాటు పరస్పర ఆర్థిక, జాతీయ భద్రత అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ విషయాన్ని ఇరువురు నేతలు ఎక్స్ వేదికగా తెలిపారు.భారత మంత్రి జైశంకర్ తో భేటీ సంతోషకరమని స్కాట్ బెసెంట్ తెలిపారు. తమ చర్చల్లో సరఫరా గొలుసుల భద్రతతో పాటు పరస్పర జాతీయ, ఆర్థిక భద్రత అంశాలను ప్రస్తావించినట్లు పేర్కొన్నారు. మరోవైపు భారత్–అమెరికా ఆర్థిక భాగస్వామ్యం, వ్యూహాత్మక సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అంశాలపై ఉపయోగకరమైన చర్చలు జరిగాయని జైశంకర్ వెల్లడించారు. జైశంకర్ ప్రస్తుతం మూడు రోజుల అమెరికా పర్యటనలో ఉన్నారు. ఫిబ్రవరి 4న వాషింగ్టన్‌లో జరిగే మొదటి క్రిటికల్ మినరల్స్ మినిస్టీరియల్ సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశానికి 50కి పైగా దేశాల ప్రతినిధులు హాజరవుతారు. ప్రపంచ క్రిటికల్ మినరల్స్ సరఫరా గొలుసులను భద్రపరచడం, వైవిధ్యపరచడం లక్ష్యంగా చర్చలు జరగనున్నాయి.

## కొత్త విద్యుత్ కనెక్షన్ల జారీలో మార్పులు

మొదటిపేజీ తరువాయి..

నుంచి భారీ మార్పులు చోటు చేసుకోనున్నాయి. రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఇందుకోసం కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. గతంలో స్తంభాలు, లైన్స్ కోసం వినియోగదారుల నుంచి దూరాన్ని బట్టి ఒక్కో విధంగా ఫీజు వసూలు చేసేవారు. రేపటి నుంచి ఫిక్స్ ఛార్జీలు ఉ ఒదనున్నాయి. గృహ విద్యుత్ కనెక్షన్లకు 1 కిలో వాట్ వరకు రూ.500 వరకు వసూలు చేస్తారు. 1 కిలో వాట్ నుంచి 5 కేవీ వరకు రూ.500 వసూలు చేస్తారు. ఆపై ప్రతి అదనపు కిలో వాట్‌కు రూ.600 చొప్పున వసూలు చేస్తారు. 5 కిలో వాట్ల నుంచి 20 కిలో వాట్ల వరకు రూ.2,900 వసూలు చేస్తారు. అక్కడ్నించి ప్రతి అదనపు కిలో వాట్‌కు రూ.1,500 చొప్పున వసూలు చేస్తారు. 20 కిలో వాట్లు ఆ పైన.. రూ.10,000 వసూలు చేయనున్నారు. వాణిజ్య కనెక్షన్లు అయితే 1 కిలో వాట్ వరకు రూ.1,000 వసూలు చేస్తారు.



# ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్






**నేరడిగొండ జనవరి 04 (ప్రజాజ్యోతి) :** అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని గవర్నమెంట్ ఏహెచ్ఎస్ గర్ల్స్ లకంపూర్ పాఠశాలను అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, మరియు ఇచ్చోడ సిఐ బండారి రాజు, నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ ఖాన్‌తో పాఠశాలను సందర్శించి. విద్యా ప్రాముఖ్యత మరియు రోడ్ సేఫ్టీ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్పీ అఖిల్ మహాజన్ విద్యార్థులకు అందిస్తున్న భోజనం, విద్య, వైద్యం పై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ఎస్పీ ఇష్ట గోష్టిగా మాట్లాడుతూ, ఏమైనా సమస్యలు ఉన్నాయా సమయానికి భోజనం అందిస్తున్నారా, మెనూ ప్రకారంగా అందిస్తున్నారా, భోజనం రుచికరంగా ఉంటుందా అని తెలుసుకున్నారు. క్లాస్ రూమ్‌లో విద్యార్థులను సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం,తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఇందులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అర్క మధుకర్, ఉపాధ్యాయులు రాజేశ్వర్, జాదవ్ రాజు నాయక్, ఆర్ బాబు సింగ్ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## బాసర గోదావరి నది ఘాట్లపై స్వచ్ఛభారత్





**బాసర ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి) :** బాసర గోదావరి పేరుకపైన చెత్తాచెదారాన్ని ఆలయ సిబ్బంది బుధవారం తొలగించారు ఈఓ అంజనాదేవి ఏఇవో గంగా శ్రీనివాస్ సూపర్డెంట్ శివరాజ్ ఆదేశాల మేరకు శానిటేషన్ ఇన్స్పెక్టర్ రాజేందర్ ఆధ్వర్యంలో పరిశుద్ధ పనులు చేపట్టారు నది తీరంలో పేరుకుపోయిన చెత్తను తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లారు నది తీరాన పరిశుభ్రత కపడాల్సిన బాధ్యత భక్తులపై ఉందని ఎవరు చెత్తాచెదారాన్ని వేయకూడదని అధికారులు కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు గంగా పుత్రులు ఎన్ ఎమ్ ఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బాసరలో కోనో కార్పస్ మొక్కల తొలగింపు



**బాసర ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి) :** బాసర మండల కేంద్రంలోని రహదారుల వెంబడి ఉన్న కోన కార్పస్ మొక్కలను బుధవారం తొలగించారు మొక్కల వల్ల ప్రజల ఆరోగ్యానికి హానికరం కలిగిస్తాయని ఈ చెట్ల వల్ల ప్రజలకు కలిగే ఇబ్బందులను గుర్తించి సత్వరమే చర్యలు తీసుకోవడం జరిగిందని సర్పంచ్ వెంకటేష్ గౌడ్ అన్నారు గ్రామపంచాయతీ ఈవో ప్రసాద్ గౌడ్ ఆదేశాలకు సిబ్బంది రైల్వే స్టేషన్ నుండి గోదావరి నది తీరం వరకు ప్రధాన రహదారిపై ఉన్న మొక్కలను తొలగించారు దీంతో మొక్కల తొలగింపుపై గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## తపాలాపూర్‌లో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన



**జన్నారం, ఫిబ్రవరి4(ప్రజాజ్యోతి) :** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ ఆదేశాల మేరకు బుధవారం రోజున జన్నారం మండలంలోని తపాలాపూర్ గ్రామంలో హెల్త్ అసిస్టెంట్ కొల్లూరి కమలాకర్ క్యాన్సర్ వ్యాధిపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ బారిన పడకుండా ఆహారపు అలవాట్లను, ధూమపానం, మద్యపానం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎన్సిడి కార్యక్రమంలో భాగంగా క్యాన్సర్ వ్యాధిని ముందస్తుగా నిర్ధారించడం జరుగుతుందని 14 ఏళ్ల వయసు విద్యార్థులకు హెచ్‌పివి వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలు మమోగ్రఫి,పాప్ స్మియర్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మాధవి, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఆశా కార్యకర్తలు లలిత, విజయ గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాల్యాన్ని కాపాడుదాం





**ఆపరేషన్ స్మైల్ - XIIలో భాగంగా 66 మంది పిల్లల రెస్క్యూ ఆపరేషన్**
- తల్లితండ్రులకు పిల్లలను అప్పజెప్పిన నిర్మల్ పోలీస్
- జిల్లా వ్యాప్తంగా నెల రోజుల వ్యవధిలో 54 కేసుల నమోదు
- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**నిర్మల్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి) :** రాష్ట్రవ్యాప్తంగా జనవరి 1వ తేదీన ప్రారంభమైన ఆపరేషన్ స్మైల్ -- XII, నెల రోజుల వ్యవధిలో నిర్మల్ జిల్లాలోని అన్ని శాఖల సమన్వయంతో దిగ్విజయంగా కొనసాగిందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు.దీనికి నోడల్ ఆఫీసర్ గా అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఆపరేషన్ స్మైల్ బృందం విస్తృత గాలింపు చర్యల్లో భాగంగా,జిల్లాలో ముఖ్యంగా హోటల్ల యందు,పశువులు కాసే వద్ద, వెల్డింగ్ షాప్ ల వద్ద,నిర్మాణ పనుల నందు, వ్యాపార సముదాయాల నందు పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించారు.జిల్లాలోని బాలబాలికలు పాఠశాలకు బదులు పనిలోకి వెళ్తున్న వారిని గుర్తించి ఆపరేషన్ స్మైల్ -- XII, బృందం వారిని రెస్క్యూ చేసి మళ్ళీ బడికి వెళ్ళేలా ప్రోత్సహించడం జరిగింది. పెంబి గ్రామంలో గొర్రెల కాపరిగా పనిచేస్తున్న 12 ఏళ్ల బాలుడిని గుర్తించిన స్మైల్ బృందం, తల్లిదండ్రులతో కౌన్సిలింగ్ నిర్వహించి తిరిగి పాఠశాలలో చేర్పించారు. అతనికి స్కూల్ యూనిఫాం, పుస్తకాలు అందజేయడంతో పాటు హాస్టల్ వసతి కల్పించేలా ఏర్పాట్లు చేశారు. భైంసా పట్టణంలో రాయల్ పౌల్ట్రీ అండ్ చికెన్ షాప్‌లో బుచర్‌గా పనిచేస్తున్న 11 ఏళ్ల బాలుడను రక్షించి, యజమాని పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు. మహారాష్ట్రకు చెందిన 13 ఏళ్ల బాలిక 4వ తరగతి మధ్యలోనే చదువు మానేసి లోకేశ్వరం మండలం రాయపూర్ (కే) సమీపంలోని ఇటుక బట్టీలో 200 రూపాయల రోజువారి కూలీగా పనిచేస్తుండగా ఆమెను గుర్తించి, యజమాని పై కేసు నమోదు చేసి తిరిగి స్కూల్‌లో చేర్పించారు.

నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలానికి చెందిన 13 ఏళ్ల బాలుడు రూపాయల5000 వేతనంతో బాసరలోని గోదావరి ఫారెస్ట్ చెక్‌పోస్ట్ వద్ద గొర్రెల కాపరిగా పనిచేస్తుండగా, స్మైల్ బృందం రెస్క్యూ చేసి యజమాని పై కేసు నమోదు చేసి తల్లిదండ్రులకు అప్పగించారు. 15 ఏళ్ల బాలుడు శ్రీ భవాని బ్యాంగిల్స్ అండ్ జనరల్ స్టోర్‌లో షాప్ కీపర్‌గా పనిచేస్తుండగా, తండ్రి సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి యజమాని పై కేసు నమోదు చేసి తిరిగి బడికి వెళ్లేలా చేశారు. అదేవిధంగా సోఫీనగర్‌కు చెందిన 16 ఏళ్ల బాలుడు 9వ తరగతి మధ్యలోనే చదువు మానేసి ఇంటి నిర్మాణ పనుల్లో పనిచేస్తుండగా, స్మైల్ బృందం గుర్తించి తిరిగి పాఠశాలలో చేర్పించారు. బీరవెల్లి గ్రామానికి చెందిన 15 ఏళ్ల బాలుడు తల్లిదండ్రుల బలవంతంతో చదువు మానేసి ఇటుక బట్టీలో పనిచేస్తుండగా, స్మైల్ బృందం గుర్తించి యజమాని పై కేసు నమోదు చేసి బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించి తిరిగి స్కూల్‌లో చేర్పించారు. వడ్డేపల్లి గ్రామానికి చెందిన 14 ఏళ్ల బాలుడు గొర్రెలు కాస్తూ చదువు మానేయగా, అతడిని ఆపరేషన్ స్మైల్ బృందం పొంకల్ ప్రభుత్వ పాఠశాలలో తిరిగి చేర్పించారు. నిర్మల్ పట్టణంలోని సనా బట్టల షాపులో పనిచేస్తున్న 16 ఏళ్ల బాలికను రక్షించి, తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి యజమాని పై కేసు నమోదు చేసి తిరిగి పాఠశాలకు పంపించారు. కుబీర్‌కు చెందిన 15 ఏళ్ల బాలుడు కుటుంబ ఆర్థిక ఇబ్బందుల కారణంగా గ్యారేజీలో మెకానిక్‌గా పనిచేస్తుండగా, స్మైల్ బృందం గుర్తించి యజమాని పై కేసు నమోదు చేసి తిరిగి స్కూల్‌లో చేర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ మాట్లాడుతూ.. బాల కార్మిక వ్యవస్థ నేరమని, పిల్లలను పనుల్లో పెట్టే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పిల్లల చదువు భవిష్యత్తే సమాజ బాధ్యత అని తెలిపారు.బాల కార్మికులు కనిపిస్తే వెంటనే 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్) లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఇలా ఒకరు కాదు ఇద్దరు కాదు నెల రోజుల వ్యవధిలో ఆపరేషన్ స్మైల్ --XII బృందం మొత్తం 66 మంది పిల్లల జీవితాలల్లో మార్పును తీసుకొని రావడం జరిగింది. జిల్లాలోని రెండు డివిజన్ లలో కలిపి మొత్తం 66 మంది బాలబాలికలను గుర్తించినట్లు తెలిపారు.అందులో 54 మంది పై కేసు నమోదు చేయగా మిగతా వారికి జరిమానా విధించారు.నిర్మల్ డివిజన్ లో 34, భైంసా సబ్ డివిజన్ లో 32 మంది బాలబాలికలను రెస్క్యూ చేసి తల్లి తండ్రులకు అప్పజెప్పి కౌన్సిలింగ్ ఇచ్చారు.ఇందులో 61 మంది బాలురు కాగా ఐదుగురు బాలికలు ఉన్నారు. ఈ ఆపరేషన్ స్మైల్-- XII లో, పోలీస్ శాఖ విద్యాశాఖ రెవెన్యూ శాఖ కార్మిక శాఖ బాలల రక్షణ విభాగమ అధికారులు భాగమయ్యారని పేర్కొన్నారు.ఈ అధికారుల అందరి సమన్వయంతో జిల్లాలో ఉన్న కార్మికుల గుర్తించి వాళ్ళని బడిలో చేర్పించేందుకు అందరు కృషి చేశారని పేర్కొన్నారు. బాల కార్మిక వ్యవస్థ ప్రోత్సహిస్తున్న వారిపై కేసు నమోదు చట్టపరంగా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.మళ్ళీ ఎవరైన యజమానులు పిల్లలను పనిలో పెట్టుకుంటే డయల్ 100 లేదా 1098 నంబరుకు ఫోన్ చేసి సమాచారం అందించాలని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆపరేషన్ స్మైల్ కి నోడల్ ఆఫీసర్ గా నిర్మల్ జిల్లా అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, డిసిపిఓ మురళి, ఎస్ఐ లు నరేష్, దయాళ్ సింగ్, హనుమాండ్లు,హెడ్ కానిస్టేబుళ్లు పాండు నాయక్, రమేష్, కానిస్టేబుళ్లు రాకేష్, గగన్, చంద్ర శేఖర్, రజిత, లక్ష్మీ, హెల్త్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వారు, లేబర్ డిపార్ట్మెంట్, ఎన్ జీ వో సభ్యులు, రెండు డివిజన్ లకు చెందిన ఆపరేషన్ స్మైల్ టీంలు పాల్గొన్నారు.

# విలేఖరిపై మొహమాటలు! నిజాలు రాసినందుకే బెదిరింపులా?


- పత్రికా ప్రశ్నలకే ఒత్తిళ్లు
- వార్తలు ఆపేందుకు ప్రయత్నమా?
- విలేకరిని బెదిరించారన్న ఆరోపణలతో మండిపడుతున్న ప్రజలు
- బెదిరింపులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్
- విలేకరి గొంతు నొక్కే యత్నం! నిజం రాస్తే బెదిరింపులా?

**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి) :** ఉన్నది ఉన్నట్లు రాస్తే రాసి రంపలేసినట్టు ఉంది యవ్వారం.. ఎప్పుడు సరదాగా మాట్లాడే వ్యక్తి ఉన్నది రాశాకా రంపేలతో ఏదో చేసేస్తానని చెప్పకనే చెబుతూ మోహమాటున అంటే తెలియకుండా పోవడానికి మైనర్లు కాదే! అందరూ మెజార్లే మరేం ఈ బెదిరింపులకు పోయిలో కట్టెలున్నా..నిప్పు లేనిదే పప్పులు ఉడుకు తాయా మంటలేనిదే పొగలు వస్తాయా ఎందుకీ నాటకం ఎవరికి ఆ అన్నమాటలు వెలుగులోకి వచ్చేలా, వెలుగోచ్చేలోపు నన్నేమైనా చేసేనే తెలియని పన్నాగమే ప్రమాదాన్ని పసిగట్టేనా నిజం రాసిన విలేఖరికి కీడు తప్పేనా ఏదేమైనా తేలిన యవ్వారానికి స్పందన సదరమవుతుంది. ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం నరండి గ్రామంలో ప్రభుత్వ కంట్రోల్ బియ్యాన్ని పట్టేందుకు ప్రజలు నెలసరి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోయిన నెల కంట్రోల్ బియ్యం పట్టే వ్యవహారం చుట్టూ ఉద్రిక్తత నెలకొంది. ప్రతినెలా ఇదే తంతుగా ప్రజలు అవస్థలు పడేవారు. కొందరు యువకులు పత్రిక దృష్టికి తీసుకువచ్చారు. దీంతో జనవరి 04న పత్రికలో కంట్రోల్ బియ్యం పట్టేందుకు పడిగాపులతో తలనొప్పి అనే కథనం ప్రచురితమైన విషయం విదితమే దీంతో సదరు ఆ డీలర్ వార్త రాసిన విలేఖరి ఉండగానే మోహమాటున మరో వ్యక్తితో మాటలతో బెదిరించే వ్యవహార శైలిలో ప్రయత్న చేశారు. త్వరలో ఇక్కడి నుంచి బదిలీ అవుతా అంటూ, ఇక్కడ మనుషులు సరిగ్గా లేరంటూ, త్వరలోనే నేను ఎవరిని ఏం చేయాలో అది చేస్తానంటూ.. విలేఖరిని అనకుండానే అనేసారు.. గుప్పించారు. మనసులో తెలియని రహస్య పన్నాగం ఏదో చేయాలని తపనా కోపకృతా సదరు అధికారి వ్యవహార శైలిలో తేలడంతో విలేఖరి ఇతనితో ఏదో ఒకరోజు అపాయం ఉన్నట్టు. దీంతో సదరు విలేఖరి భావించారు. అక్రమాలపై ప్రశ్నించిన విలేకరిని మోహమాటున బెదిరించినట్లు ఆరోపణలు రావడం తీవ్ర కలకలం రేపుతోంది. ప్రజా సమస్యలపై నిజాలు వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేస్తే బెదిరింపులకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడుస్తోందని స్థానికులు మండిపడుతున్నారు. వార్తలు రాయకుండా అడ్డుకునే ప్రయత్నాలు, ఒత్తిళ్లు తెచ్చే చర్యలు ఆందోళన కలిగిస్తున్నాయని మేధావులు వ్యాఖ్యానిస్తున్నారు. విలేకరిపై ఒత్తిడి తేవడం ద్వారా ప్రజల స్వరం, అన్యాయాన్ని, ప్రజలు పడుతున్న ఇబ్బందులు వారికి జరుగుతున్న అక్రమాలను దాచిపెట్టే యత్నం జరుగుతోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్వేచ్ఛా పత్రికా వ్యవస్థను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి, బెదిరింపులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా లేకపోలేదని అంటున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్‌లు వెల్లువెత్తుతున్నాయి.

# వాంకిడి మండలంలో అంధకారమే ధిక్కుచీ..టార్చ్ లయిట్

- వీధి దీపాలు పనిచేయక ప్రజల భద్రత ప్రశ్నార్థకం - లక్ష్మీ నగర్--4వ వార్డులో చీకటి ముప్పు
- మహిళలు, పిల్లలు బయటకు రావాలంటే భయమే - గ్రామపంచాయతీ దారి చీకట్లో మునిగింది
- విధి దీపాల్లేని స్థంభాలు నిదర్శనం - మహాశివరాత్రి ముందు మండల కేంద్రంలో అంధకారం
- దీపాలు లేవు! వాంకిడి 4వ వార్డులో ప్రజల ఆవేదన - మండల కేంద్రం 4వ వార్డులో అంధకారంలో ప్రధాన రహదారి
- ప్రజలకు తప్పని ఇబ్బందులు





**ఆసిఫాబాద్, ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి) :** వాంకిడి మండలంలోని పలు కాలనీల్లో వీధి దీపాలు పనిచేయకపోవడంతో రాత్రి వేళల్లో తీవ్ర అంధకారం నెలకొంటోంది. దీంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోతున్నారు. ముఖ్యంగా లక్ష్మీ నగర్ కాలనీలో ఇప్పటివరకు సరైన వీధి దీపాల ఏర్పాటు జరగకపోవడంతో చీకటి ముప్పుగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో మహిళలు, వృద్ధులు, పిల్లలు బయటకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొందని, అంధకారం కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారు చెబుతున్నారు. అలాగే అసాంఘిక కార్యకలాపాలకు ఇది దోహదపడే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి లక్ష్మీ నగర్ కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు చేసి, మండలంలోని ఇతర కాలనీల్లో పనిచేయని దీపాలను మరమ్మతులు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారి 4వ వార్డులో పూర్తిగా అంధకారంలో ఉండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజూ గ్రామపంచాయతీ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు, రాత్రి సమయంలో ఈ దారిలో నడవాలంటే భయంతో అడుగులు వేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటీవల ప్రజల సౌకర్యార్థం కొత్తగా విద్యుత్ స్థంభాలు ఏర్పాటు చేసినప్పటికీ, ఇప్పటివరకు వాటికి విధి దీపాలు అమర్చకపోవడం గమనార్హం. దీని వల్ల ఆ స్థంభాలు కేవలం ఉత్సవ విగ్రహాల్లా మారిపోయాయని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. అంధకారం కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశమూ ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో రానున్న పది రోజులలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సమీపంలోని శివాలయాలకు పెద్ద సంఖ్యలో భక్తజనులు రాకపోకలు సాగించనున్నారు. మండల కేంద్రం కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా భక్తులు ఈ దారిని ఉపయోగించే అవకాశముంది. అలాంటి సమయంలో విధి దీపాలు లేకపోవడం వల్ల భక్తులకు తీవ్ర అసౌకర్యం కలిగే ప్రమాదం ఉందని స్థానికులు అంటున్నారు. అంధకారం కారణంగా మహిళలు, వృద్ధులు, పిల్లలు రాత్రి వేళ ఈ దారిలో ప్రయాణించేందుకు వెనుకాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది తక్షణమే పరిష్కరించాల్సిన సమస్యగా భావిస్తున్నామని 4వ వార్డు వాసులు చెబుతున్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన విద్యుత్ స్థంభాలకు విధి దీపాలు అమర్చితే సమస్య పూర్తిగా పరిష్కారమవుతుందని వారు అభిప్రాయపడు తున్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని వెంటనే స్పందించి 4వ వార్డులో విధి దీపాలు ఏర్పాటు చేయాలని, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సర్పంచ్ ని, 4వ వార్డు మెంబర్ ని 4వ వార్డు నివాసులు విజ్ఞప్తి,పేర్కొంటున్నారు.

## రైతులు ప్రతి పంటను వ్యవసాయ మార్కెట్‌లోనే అమ్ముకోవాలి

ఏఈఓ ఆర్. సాయి కీర్తన



**నేరడిగొండ ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి) :** నేరడిగొండ మండలం లోని కుమారి గ్రామ పంచాయతీ లో గల కుప్టి, కుమారి, గాజిలీ, గాంధారి, ముల్కలపాడు, రాయపూర్ శివారులో గల రైతులు తమ పంట పొలాలలో వేసినటువంటి పంటను ఆన్లైన్ చేసుకోవాలని ఏ ఈ ఓ, సాయి కీర్తన తెలిపారు. అనంతరం ఏ ఈ ఓ రైతులతో మాట్లాడుతూ, ప్రతి రైతు కూడా తాము పండించిన పంటలను వ్యవసాయ మార్కెట్ లోనే అమ్ముకోవాలి అని ప్రైవేట్ మార్కెట్లో పంటలను దళారులకు అమ్మి రైతులు నష్టపోవద్దని, రైతులు తమ యొక్క ప్రతి పంటను కూడా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఇందులో గ్రామ ఉప సర్పంచ్ ఆడెపు రవి, రైతులు పి. సునీల్, బద్దం. రమణారెడ్డి, విఎన్. రాజేశ్వర్, పి. నితిన్, వి ఎన్ రాజు. బి. ప్రణయ్, బి. విలాస్. వి. శ్రీనివాస్ ఉన్నారు.

## అంగన్‌వాడీ పిల్లలకు స్కూల్ డ్రెస్ పంపిణీ





**మామడ ఫిబ్రవరి 5 (ప్రజాజ్యోతి) :** మామడ మండలంలోని పొన్కల్ గ్రామంలో బుధవారం అంగన్‌వాడీ పిల్లలకు సర్పంచ్ మరియు పాలకవర్గం ఆధ్వర్యంలో స్కూల్ డ్రెస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ శ్యామల మరియు అంగన్వాడి టీచర్లు రాధా,రామ, సలోమీ, ఇందిరా, రేణుకాతో పాటు గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మి రాజారెడ్డి, ఉప సర్పంచ్ పారిపెల్లి రాజారెడ్డి, కూర్మ రవి,కొండ్ర రాజు,గన్ను మహేందర్ తో పాటు గ్రామ ప్రజలు ఉన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**లక్ష్మణ చాంద, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి) :** లక్ష్మణ చాంద మండలంలోని చామనపల్లి గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబానికి వారి కూతురు పెళ్లి కోసం బుధవారం రోజున గ్రామ సర్పంచ్ లక్ష్మీ సుదర్శన్ కుటుంబానికి ఆర్థిక సహాయంగా ఒక క్వింటాల్ బియ్యం, 5000 రూపాయల నగదును అందజేశారు.ఆ కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఉన్నారు.

## బాసర గోదారిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం




**బాసర ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి) :** బాసర గోదావరి నదిలో బుధవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు గోదావరి నదిలో తెలియాడుతూ కనిపించిన ఓ వ్యక్తి మృత దేహం ఉన్నట్లు స్థానికులు తెలపడంతో మృతి దేహాన్ని వెలికి తీసినట్లు పోలీసులు తెలిపారు అతడు పై నలుపు రంగు టీ షర్ట్ బ్లూ కలర్ ప్యాంట్ ఉన్నట్లు తెలిపారు ఎవరైనా గుర్తించినట్లయితే సమాచారం అందించాలని బాసర ఎస్సై కోరారు.

## లెక్కింపు కేంద్రంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి ప్రతినిధి): మున్సిపల్ ఎన్నికల బ్యాలెట్ పేపర్స్ లెక్కింపు కేంద్రంలో ఎలాంటి తప్పిదాలకు చోటు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అధికారులను ఆదేశించారు.గద్వాల మున్సిపాలిటీలో జరిగే ఎన్నికలకు సంబంధించి పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రం, రిసెప్షన్,స్ట్రాంగ్ రూమ్,లెక్కింపు కేంద్రంగా గోనుపాడు గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఎంపిక చేసిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్





బుధవారం కళాశాలను సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కు ఆయా వార్డుల వారీగా అవసరమైనన్ని కౌంటర్లను ఏర్పాటు చేయాలన్నారు.పోలింగ్ అధికారులు,సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు.పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్ లను భద్రపరిచేందుకు ఏర్పాటు చేస్తున్న స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించి ఎన్నికల అధికారులకు తగు సూచనలు చేశారు.కౌంటింగ్ హాల్స్ పరిశీలించి ఆయా వార్డుల వారీగా రిటర్నింగ్ అధికారుల ఆధ్వర్యంలో లెక్కింపు ప్రక్రియ చేపట్టాలన్నారు.కౌంటింగ్ హాల్స్ లో టేబుల్స్ ఏర్పాటు,సూపర్వైజర్స్,ఇతర సిబ్బంది నియామకంలో పొరపాట్లకు తావు లేకుండా చూడాలన్నారు.ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు,పోలింగ్,కౌంటింగ్ ఏజెంట్లకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గుర్తింపు కార్డులు అందజేయాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా ఎన్నికల ప్రక్రియ మొత్తం సజావుగా నిర్వహించి విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం,ఇరిగేషన్ ఎస్ఈ రహీముద్దీన్, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్,ఏఈ గోపాల్,ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం!

- కాంగ్రెస్ టికెట్లలో సామాజిక సమతౌల్యం
- రాని వారికి కూడా గౌరవప్రద స్థానం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల టికెట్ల కేటాయింపులో అన్ని కులాలు, వర్గాలకు సమాన అవకాశాలు కల్పించామని డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొత్తం 60 డివిజన్లలో 52 సీట్లను ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు కేటాయించామని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. సామాజిక న్యాయం, సమాన ప్రాతినిధ్యం లక్ష్యంగా ఈ కేటాయింపులు జరిగాయని పేర్కొన్నారు.
పార్టీలో ఎన్నేళ్లుగా సేవలందిస్తున్న సీనియర్లకు కూడా అవకాశాలు కల్పించామని, అయితే పరిమిత స్థానాల కారణంగా కొంతమందికి టికెట్లు ఇవ్వలేకపోయామని తెలిపారు. గతంలో ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో పార్టీలో చేరిన నాయకులకు ఇచ్చిన హామీల మేరకు వారికి ప్రాధాన్యత ఇచ్చామని చెప్పారు. టికెట్లు రాని నాయకులకు రాబోయే



రోజుల్లో తగిన గౌరవప్రద స్థానాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. టికెట్ ఆశించి దక్కకపోవడంతో రెబల్స్‌గా పోటీ చేస్తున్న వారు పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం సహకరించాలని కోరారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో 50కిపైగా డివిజన్లలో కాంగ్రెస్ విజయఢంకా మోగించాలని, ప్రజలు పార్టీకి మద్దతుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, నాయకులు చంద్రకుమార్ గౌడ్, అంజయ్య చారి, బాలకిషన్, గట్టు వెంకటరెడ్డి, గౌస్ పాష, చెన్న కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింహం గుర్తుకి ఓటు వేసి గెలిపించండి

-వడ్డేపల్లి మున్సిపాలిటీ ప్రజల సంక్షేమమే వడ్డేపల్లి శ్రీనివాసులు లక్ష్యం

అలంపూర్,వడ్డేపల్లి, (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 04: తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వడ్డేపల్లి మండలం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మాజీ జెడ్పిటిసి వడ్డేపల్లి శ్రీనివాసులు వర్గానికి సంబంధించిన వ్యక్తి సింహం గుర్తుకు ఓటు వేసి గెలిపించుకుందాం. వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని 5వ వార్డులో మాజీ జడ్పిటిసి శ్రీనివాసులు,లక్ష్మారెడ్డి తనయుడు 5వ వార్డు అభ్యర్థి యుగంధర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.వడ్డేపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ..మన ప్రాంత అభివృద్ధికి ఓటు వేయండి మార్పు తీసుకురావాలని తెలిపారు రోడ్లు,నీటి సరఫరా,ఆరోగ్య సేవలు, విద్యా సదుపాయాలతో వడ్డేపల్లి మున్సిపాలిటీని అభివృద్ధి ప్రదంగా మలుస్తాము అని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి శ్రీనివాసులు అభిమానులు, యువకులు మరియు 5వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## ముందస్తు పరీక్షలే ప్రాణరక్షణ : ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగా అజ్మీర

- క్యాన్సర్‌పై అవగాహన - విద్యార్థుల మహా మారథాన్
-400 మంది వైద్య విద్యార్థులతో నగరంలో ర్యాలీ

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి బ్యూరో ) : ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మహబూబ్‌నగర్, ప్రభుత్వ వైద్య కళాశాల 2022, 2023, 2024, 2025 బ్యాచ్‌లకు చెందిన సుమారు 400 మంది వైద్య విద్యార్థులు మరియు మహబూబ్‌నగర్ క్యాన్సర్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 8 గంటలకు పిస్తా హౌస్ నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు దాదాపు ఐదు కిలోమీటర్ల మారథాన్ నిర్వహించి ప్రజల్లో క్యాన్సర్‌పై చైతన్యం కల్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగా అజ్మీర్ మాట్లాడుతూ, "క్యాన్సర్ శాపం కాదు... ఆలస్యం మాత్రమే ప్రమాదం. వ్యాధి ఉందని భయపడక, సమయానికి పరీక్షలు చేయించుకోవడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చు" అన్నారు. శరీరంలోని కణాలు నియంత్రణ లేకుండా పెరిగితే దాన్నే క్యాన్సర్ అంటారని, ప్రస్తుతం అన్ని రకాల చికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కారణం లేకుండా బరువు తగ్గడం లేదా పెరగడం, నిరంతర అలసట, గడ్డలు, మానని గాయాలు, దీర్ఘకాల దగ్గు, గొంతు మారడం, ఆహారం మింగేటప్పుడు నొప్పి,



చర్మంపై మచ్చలు, దీర్ఘకాల జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.
పొగతాగడం, మద్యం సేవనం, పొగాకు పదార్థాలు, గుట్కా, జంక్ ఫుడ్, అధిక రేడియేషన్, రసాయనాల ప్రభావం, కుటుంబ వారసత్వం వంటి అంశాలు క్యాన్సర్‌కు ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు. మామోగ్రఫీ ద్వారా బ్రెస్ట్ క్యాన్సర్, పాప్ స్మియర్ ద్వారా సర్వైకల్ క్యాన్సర్, నోటి పరీక్ష ద్వారా మౌత్ క్యాన్సర్, పీఎస్‌ఏ టెస్ట్ ద్వారా ప్రోస్టేట్ క్యాన్సర్, కొలనోస్కోపీ ద్వారా కొలన్ క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించవచ్చని వివరించారు. కీమోథెరపీ, శస్త్రచికిత్స, రేడియోథెరపీ, ఇమ్యూనోథెరపీ వంటి ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ప్రతి వ్యక్తి




పొగతాగడం, మద్యం మానేయడం, రోజువారీ వ్యాయామం చేయడం, తాజా ఆహారం తీసుకోవడం, అధిక బరువు తగ్గించడం, పరిశుభ్రత పాటించడం, హెచ్.పీ.వీ, హెచ్.బీ వంటి టీకాలు వేయించుకోవడం, క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్‌ను నివారించవచ్చని వైద్యులు సూచించారు. క్యాన్సర్‌పై పోరాటంలో అవగాహన, ముందస్తు నిర్ధారణే ఆయుధమని వైద్యులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నింగ్ బాడీ డాక్టర్ జితేష్, కళా కుటీర్ క్లబ్ అధ్యక్షుడు సుహాస్, స్కెబ్ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ సృజన, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ఆకాష్, డిజిటల్ మీడియా అధ్యక్షుడు హరీష్, స్టార్స్ క్లబ్ అధ్యక్షురాలు సహాయ్లా తదితరులు పాల్గొన్నారు. కళా కుటీర్ క్లబ్ సభ్యులు నాటిక ప్రదర్శన ద్వారా రోగులు, సిబ్బందికి క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ రామ్మోహన్, ఆర్ఎంఓ డాక్టర్ గణేష్, డాక్టర్ ఉమలత, డాక్టర్ ప్రసన్న కుమార్, వైద్య విద్యార్థులు మరియు పలువురు సిబ్బంది హాజరయ్యారు.

## ఎనిమిదో వార్డులో... చైర్మన్ అభ్యర్థి ఎడ్మ రాధిక సత్యం ప్రచారం

- మమ్మల్ని ఒక్క మారు ఆశీర్వదించండి
- ఎనిమిదో వార్డు అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తాం
- చైర్మన్ కౌన్సిలర్ అభ్యర్థి.. కలిగిరి భాగ్యలక్ష్మి బాలయ్య

నాగర్ కర్నూల్ జనవరి 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)
నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపల్



పరిధిలోని ఎనిమిదో వార్డులో బి ఆర్ ఎస్ చైర్మన్ అభ్యర్థి ఎడ్మ రాధిక సత్యం మంగళవారం కౌన్సిలర్ అభ్యర్థి కలిగిరి భాగ్యలక్ష్మి బాలయ్యతో కలిసి ఎనిమిదవ వార్డులో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. భాగ్యలక్ష్మి బాలయ్య స్పష్టం చేశారు. ప్రజల అకాంక్ష మేరకే రాజకీయాల్లోకి రావడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.



ఈ సందర్భంగా చైర్మన్ అభ్యర్థి,కౌన్సిలర్ అభ్యర్థి మాట్లాడుతూ కాలనీవాసులు తమకు ఒక అవకాశం కల్పిస్తే, 8వ వార్డు కాలనీ రూపురేఖలను మారుస్తామని ఎన్నికల ప్రచారం నేపథ్యంలో హామీ ఇచ్చారు. కాలనీ ప్రజలు అన్నీ వర్గాల వారు తమకు మద్దతు ఇవ్వడం ఎంతో ఉత్సాహాన్ని నింపిందని కౌన్సిలర్ అభ్యర్థి కలిగిరి మీరు ఆశీర్వదించి కౌన్సిలర్ గా గెలిపిస్తే, నిస్వార్థంగా పాలన కొనసాగిస్తానని తద్వారా తమ అమూల్యమైన ఓటు కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని కౌన్సిలర్ అభ్యర్థి భాగ్యలక్ష్మి కోరారు. ప్రచార కార్యక్రమంలో కాలనీ యువకులు , మైనార్టీ నాయకులు జహీర్ మహిళలు తదితరులు ఉన్నారు

## బీఆర్ఎస్ గెలుపే మహబూబ్‌నగర్ అభివృద్ధికి మార్గం : విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్

- పలు డివిజన్లలో విస్తృత ప్రచారం
- కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని పిలుపు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి బ్యూరో ) : మహబూబ్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ బుధవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీ కోసం కట్టుబడి పనిచేసిన వారికే టికెట్లు కేటాయించామని తెలిపారు. గత ఎన్నికల్లో తమపై తప్పుడు ప్రచారం చేసి ప్రత్యర్థులు గెలిచారని, కబ్జాలు చేశామని ఆరోపణలు చేసినా అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటి వరకు ఒక్కటి కూడా నిరూపించలేకపోయారని విమర్శించారు. వార్డుల అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో ప్రస్తుత పాలకులు విఫలమయ్యారని, చాలా డివిజన్లలో అభివృద్ధి కనిపించడంలేదని అన్నారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అప్పనపల్లి రైల్వే గేట్ వద్ద ప్రమాదాలు నివారించేందుకు రెండు వంతెనలు నిర్మించామని, వాటివల్ల వందలాది ప్రాణాలు కాపాడబడ్డాయని గుర్తుచేశారు. రాబోయే



రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వమే మళ్లీ అధికారంలోకి వస్తుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో డివిజన్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో మహబూబ్‌నగర్ వెనుకబాటుకు గురైందని ఆరోపించారు. మేయర్ స్థానాన్ని బీఆర్ఎస్‌కు ఇస్తే నగరాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళతామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందేందుకు కార్యకర్తలు కష్టపడి పని చేయాలని కోరారు.
ప్రచార కార్యక్రమంలో పుర ఎన్నికల పరిశీలకులు అలీ మస్కతి, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కంకణ బద్ధుడై పని చేయాలి

-4 వ వార్డులో రాష్ట్ర నాయకులు బి.కొండయ్య ఇంటింటి ప్రచారం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి): వార్డులో ఉన్న సమస్యలు పరిష్కారం కావాలన్నా, వార్డు అభివృద్ధి చెందాలంటే భారతీయ జనతా పార్టీ బలపరిచిన 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పీ.కే నరసింహను కమలం



పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కొండయ్య ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీలోని 4వ వార్డు మారుతి నగర్ కాలనీలో బిజెపి బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి పీ.కే నరసింహ కు మద్దతుగా యువకులు, మహిళలు, కాలనీ పెద్దలు బిజెపి కార్యకర్తలు, నాయకులతో కలిసి రాష్ట్ర నాయకులు బి.కొండయ్య ఇంటింటికి గడపగడపకు వెళ్లి కమలం పువ్వు గుర్తు గల బ్యాలెట్ పేపర్ ను చూపిస్తూ 11న జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో పీ.కే నరసింహను గెలిపించాలని ప్రజలను కోరుతూ జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పీ.కే నరసింహ గెలుపే లక్ష్యంగా యువకులు,మహిళలు, కాలనీ పెద్దలు, బిజెపి నాయకులు,కార్యకర్తలు ఇంటింటి ప్రచారంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు బి.కొండయ్య మాట్లాడుతూ మఖ్తల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా తనకు రాజకీయ జన్మనిచ్చిన మారుతి నగర్, యాదవ నగర్ 4వ వార్డు నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించడం సంతోషంగా



ఉందని,1995లోనే తాను ఆజాద్ నగర్ లో ఉన్నప్పటికీ కూడా ఈ ప్రాంతం నుంచి 4వ ఎంపిటిసిగా పోటీ చేస్తే ఆదరించి అభిమానించి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఆరోజే కమలంను గెలిపించిన ఘనత మారుతి నగర్, యాదవ నగర్ కాలనీలకు ఉందన్నారు. భారతీయ జనతా పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి పీకే నరసింహ కు మద్దతుగా ఈరోజు ఇంటింటి ప్రచారంలో పాల్గొనడం జరిగిందన్నారు. ప్రజలను విశేషమైన స్పందన ఉంది ఈ యొక్క వార్డ్ కంటిన్యూగా గెలవడం జరిగింది. మారుతి నగర్,యాదవ్ నగర్ లో అనేక పర్యాయలు గెలిచినప్పటికీ ఈసారి కూడా గెలవాల్సిన అవసరం ఉంది గతంలో మొదటిసారి మున్సిపాలిటీపై కమలం జెండా ఎగురవేశామని, ఈసారి రెండోసారి కూడా భారతీయ జనతా పార్టీ సొంత మెజార్టీతోనే మున్సిపాలిటీ కైవసం చేసుకోవాలన్న దృఢ సంకల్పంతో నిర్ణయించుకోవడం



జరిగిందని, మఖ్తల్ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా ఎంపీ అరుణ మద్దతు అనేక నిధులు తీసుకొని అభివృద్ధి చేస్తామని,ఇప్పటికే మఖ్తల్ పట్టణంలో మంచినీటి ఎద్దడిని నివారించడం కోసం దాదాపు 15 కోట్ల రూపాయలతో నీటి ట్యాంకులు, లైఫ్ లైన్లు నిర్మాణం కొనసాగుతుందని, అంతేకాకుండా ఈ ప్రాంతంలో ఉన్న సిసి రోడ్లు డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక నిధులు తీసుకొచ్చి సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలు చేపడతామని అందుకు భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి పీ.కే నరసింహను భారీ మెజార్టీతో గెలిపించాలని మారుతి నగర్ కాలనీ ప్రజలను కోరారు. ఇట్టి ఇంటింటి ప్రచారంలో కల్లూరి నాగప్ప, కురువ హనుమంతు,ఈసారి నాగప్ప,మాజీ వార్డు మెంబర్ తిరుపతి వెంకటేష్,బాలప్ప,కుమార్, మహిళలు, బిజెపి నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మరో 8 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వమే..

- నాడు సంక్షోభం.. నేడు సంక్షేమం
- కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం
- మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి): రానున్న మరో ఎనిమిది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని నిరుపేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఉదయం వనపర్తి పట్టణంలోని 33, 24 వార్డులలో మార్నింగ్ వాక్ చేపట్టి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించి 33 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీలో ఉన్న మాధవి ఎస్ ఎల్ ఎన్ రమేష్ ని, అదేవిధంగా 24వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉన్న జయమ్మ శ్రీనివాసులు





గార్లకు మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల లోనే నిరుపేదలకు ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితప్రయాణం, ఇలాంటి అనేక సంక్షేమ పథకాలు చేపడుతూనే ఇప్పటికీ వనపర్తి పట్టణంలో 50 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం, 23 కోట్ల రూపాయలతో పాలిటెక్నిక్ విద్యార్థులకు వసతి గృహాల నిర్మాణం, రాజభవణ పునరుద్ధరణ, గల్లీలలో ఐమాస్ట్ లైట్లు ఏర్పాటు, పది సంవత్సరాల పాలనలో మురికి కూపాలుగా మారిన కాలనీలలో డ్రైనేజీల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణం చేపట్టి కాలనీలను సుందరంగా మార్చిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకి దక్కిందని ఆయన అన్నారు. మరో 8 సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీని అధికారంలో ఉంటుందని వనపర్తిని అన్ని రంగాలలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు తాను ఎల్లవేళలా కృషి చేస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దలు యువకులు, మహిళలు మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో చట్ట ఉల్లంఘనలు జరిగితే కఠిన చర్యలు తప్పవు:జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు

గద్వాల ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల్ జిల్లాలో మునిసిపల్ ఎన్నికల ప్రచారం ప్రారంభమైన నేపథ్యంలో,ఎన్నికల ప్రక్రియను పూర్తిగా శాంతియుతంగా,ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నిర్వహించాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలో అమలులో ఉన్న మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను ఉల్లంఘించిన వారిపై ఎలాంటి మినహాయింపులు లేకుండా కఠిన చట్టపర



మైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు,రోడ్ షోలు,ఫ్లెక్సీలు,బ్యానర్లు ఏర్పాటు చేయడం,లౌడ్‌స్పీకర్లను నిబంధనలకు విరుద్ధంగా వినియోగించడం నేరమని తెలిపారు.ప్రజలను రెచ్చగొట్టే ప్రసంగాలు,కుల, మత,వర్గ విభేదాలు సృష్టించే వ్యాఖ్యలు,తప్పుడు సమాచారం ప్రచారం చేసే వారిపై కేసులు నమోదు చేసి,అరెస్టులు కూడా చేయబడతాయని ఎస్పీ తేల్చిచెప్పారు.సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.జిల్లా వ్యాప్తంగా పోలీస్ బందోబస్తును భారీగా పెంచామని,సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించామని తెలిపారు.శాంతిభద్రతలకు భంగం కలిగించే ఎలాంటి ప్రయత్నాలను సహించబోమని, పరిస్థితిని పూర్తిగా నియంత్రణలో ఉంచుతామని హెచ్చరించారు.ఎన్నికల సమయంలో చట్టాన్ని ఉల్లంఘించే కల సమయంలో చట్టాన్ని ఉల్లంఘించే వ్యక్తులు,రాజకీయ పార్టీలు లేదా వారి అనుచరులపై ఎటువంటి మినహాయింపులు లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తేల్చిచెప్పారు.ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని జిల్లా ప్రజలను ఎస్పీ కోరారు.

## వరంగల్ శ్రీ భద్రకాళీ దేవస్థానంలో కుడా చైర్మన్ దంపతుల ప్రత్యేక పూజలు





**హనుమకొండ ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి) :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని బుధవారం ఉదయం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి దంపతులు తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. ఆలయానికి విచ్చేసిన కుడా చైర్మన్ దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆది శంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించుకున్న అనంతరం ఆలయంలోకి ప్రవేశించి శ్రీ భద్రకాళీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజానంతరం ఆలయ మహా మండపంలో శ్రీ భద్రకాళీ శేషు అయ్యగారి ఆధ్వర్యంలో అర్చకులు, వేదపండితులు మహాదాశీర్వచనం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి/సహాయ కమిషనర్ రామల సునీత పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థిని కొనుగోలు చేయడం సిగ్గుచేటు

**డా. కాళీ ప్రసాద్ రావు**



**పరకాల, ఫిబ్రవరి 04,(ప్రజా జ్యోతి) :** బీఆర్ఎస్ పార్టీ పతనం మొదలైందని పరకాల బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ కాళీ ప్రసాద్ రావు విమర్శించారు. బుధవారం పరకాల పట్టణంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి, మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ డాక్టర్ సంతోష్ కుమార్ పాల్గొన్నారు. డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు సంపాదించిన డబ్బులతో ఇతర పార్టీల అభ్యర్థులను కొనుగోలు చేయడం సిగ్గుచేటని అన్నారు. బీజేపీ అభ్యర్థులు అభివృద్ధి కోసమే రాజకీయాల్లోకి వస్తారని స్పష్టం చేశారు. జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి బీజేపీ అభ్యర్థిని బెదిరించి కొనుగోలు చేయడానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్యంపై దాడి అని పేర్కొన్నారు. డాక్టర్ కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ దిగజారుడు రాజకీయాలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని, ప్రజాస్వామ్యం గెలవాలంటే బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 3వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం


**- గత పాలకులు వార్డును అభివృద్ధి చేయలేదు**

**- మాజీ ఎంపిటిసి గుజ్జ వీరరాఘవరావు**



**వర్ధన్నపేట ఫిబ్రవరి 4, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మూడవ వార్డు నుంచి టి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీ ఎంపిటిసి గుజ్జ వీర రాఘవరావు మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ రాజకీయాలు అధికంగా పెరిగిపోవడంతోనే ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపు మేరకు బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు వ్యక్తిగతంగా మంచి నాయకుడేనని, అయితే ఆయన చుట్టూ ఉన్న కొంతమంది నేతలు గ్రూప్ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీలో చేరడం సరైన నిర్ణయంగా భావించానని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 3వ వార్డు నుంచి పోటీ చేస్తున్నానని, ప్రజలు ప్రజలు అవకాశం ఇస్తే, వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందడుగు వేస్తున్నానని గుజ్జ వీరన్న తెలిపారు. గతంలో పాలించిన నాయకులు వార్డును అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. నన్ను గెలిపిస్తే వార్డు సమస్యలను పరిష్కరించి ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలు, చెక్‌పోస్టుల తనిఖీ చేసిన డీసీపీ రాజమహేంద్ర నాయక్



**వర్ధన్నపేట, ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ పట్టణంలోని పోలింగ్ కేంద్రాలు, చెక్‌పోస్టులను శుక్రవారం సందర్శించారు. ఎన్నికల ప్రక్రియను శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు అవసరమైన భద్రతా ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అదనపు పోలీస్ బలగాలను మోహరించాలని అధికారులకు సూచించిన డీసీపీ, చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా నగదు, మద్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఓటర్లు ఎలాంటి భయం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసుల పాత్ర అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# క్యాన్సర్‌పై అవగాహనతోనే నివారణ సాధ్యం

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అప్పయ్య**




**దామెర, ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి):** క్యాన్సర్‌పై అవగాహనతోనే నివారణ సాధ్యమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి అప్పయ్య తెలిపారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ప్రతిమ ఫౌండేషన్ మరియు ప్రతిమ కాన్సర్ ఇన్స్టిట్యూట్ సంయుక్త ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం మరియు దామెర మండల ప్రజలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హనంకొండ డీఎంహెచ్ఓ అప్పయ్య పాల్గొని, ప్రజలు కాన్సర్ అంటే భయంతో కాకుండా అవగాహనా కలిగి ఉండాలని సూచించారు. క్యాన్సర్ను ఎదుర్కోవడంలో వ్యక్తి కుటుంబం, సమాజం మరియు ప్రభుత్వాల సమిష్టి బాధ్యత ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు, ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ అవినాష్ తిప్పని మాట్లాడుతూ.. క్యాన్సర్ వ్యాధుల్లో చాలావరకు సరైన జీవన అలవాట్లు, సమతుల ఆహారం, పొగతాగడం మరియు మద్యం సేవనానికి దూరంగా ఉండడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా నివారించవచ్చని తెలిపారు. ముఖ్యంగా వక్షోజ, గర్భాశయ, నోటి మరియు ఊపిరితిత్తుల క్యాన్సర్లను ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. ఈ ఏడాది ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా "నివారణే ప్రధాన మార్గం" అనే సందేశంతో ప్రజలందరూ తమ ఆరోగ్యాన్ని తమ చేతుల్లోకి తీసుకోవాలని, క్యాన్సర్ పై భయంతో కాకుండా అవగాహనతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వరంగల్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ఇఫ్తేకర్ అహ్మద్ పాల్గొని క్యాన్సర్ ప్రారంభ దశలోనే పరీక్షల ద్వారా గుర్తించడటం ద్వారా వారి జీవితకాలాన్ని పొడిగించుకోవచ్చు అని తెలియచేసారు. సరైన సమాచారం, సమయానుకూల పరీక్షలు మరియు ఆరోగ్యకర జీవన విధానంతో క్యాన్సర్ భారాన్ని తగ్గించవచ్చని ఈ సందర్భంగా మరోసారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ రాహుల్ నారాయణ్, డాక్టర్ సుమిత్ర తిప్పని, వైద్యులు, ఇతర సిబ్బందితో పాటు, వరంగల్ పిఓఎంసిహెచ్ డాక్టర్ ప్రసన్న లక్ష్మి, దామెర మండల పరిధిలోని పిహెచ్సి వైద్యులు, సర్పంచులు, ఉప సర్పంచులు, రిలీఫ్ నర్సింగ్ విద్యార్థులు, సహస్ర కాలేజ్ అఫ్ ఫార్మసీ విద్యార్థులు, మిలీనియం స్కూల్ విద్యార్థులు ఎంతో ఉత్సహం తో పాల్గొని, క్యాన్సర్ నివారణ చర్యలపై పూర్తి అవగాహన పొందారు. ప్రతిమ కాన్సర్ ఇన్స్టిట్యూట్ వారు అందిస్తున్న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ సౌకర్యాన్ని దామెర మండల పరిధిలోని ప్రజలందరూ ఉపయోగించుకుని, కాన్సర్ రహిత సమాజాన్ని నిర్మించాలని ఇన్స్టిట్యూట్ యాజమాన్యం సూచించారు.

# చిన్నతనం నుంచే పోటీతత్వం అలవర్చుకోవాలి

**డాక్టర్ పల్లెపాడు దామోదర్**





**దామెర, ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి) :** చిన్నతనం నుంచే విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకొని ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని కష్టపడి చదవాలని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. బుధవారం ఉదయం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో దామెర మండలంలోని ఊరుగొండ మరియు దామెర జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలల్లో మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ దామోదర్ ప్రసంగించారు. విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. బలహీనతలను జయించిన వారే నిజమైన బలవంతులవుతారని పేర్కొన్నారు. చదువులతోపాటు ఆటలు, వ్యక్తిత్వ వికాసంపై కూడా దృష్టి పెట్టాలని తెలిపారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుమారు 500 మంది విద్యార్థుల సృజనాత్మకతను వెలికితీయడానికి ఉపన్యాసం, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి స్టడీ మెటీరియల్ అందజేస్తామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. అలాగే బాలల హక్కులు, రక్షణ చట్టాలు, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన 18 మంది విద్యార్థులకు బ్యాగులు, నోట్‌బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో దామెర ఎంఈఓ రాజ్‌కుమార్, ఊరుగొండ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు రెహానా, డా. గణపతి, సర్వోదయ ఫీల్డ్ ఆఫీసర్ రవీందర్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# బడ్జెట్ కేటాయింపులో తెలంగాణకు తీరని అన్యాయం

**కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటమట రఘు**



**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 04 ప్రజా జ్యోతి :** కేంద్ర ప్రభుత్వం మొన్న జరిగిన బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణకు తీరని అన్యాయం చేశారు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటమట రఘు ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్‌పై కేంద్ర మంత్రులు కూడా స్పందించిన వైనం. రాష్ట్ర రాజకీయ ప్రతిపక్ష పార్టీలు కూడా స్పందించకపోవడం చర్చనీయమైన అంశం. రాష్ట్ర అభివృద్ధికి పాటుపడకుండా రాజకీయ కలహాలకు పోటీ పడుతున్న ప్రతిపక్ష రాజకీయ పార్టీల నాయకులు. అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటమట రఘు మాట్లాడుతూ దేశ రెండో రాజధానిగా పిలవబడే హైదరాబాద్ నుండి వివిధ రకాల, టాక్సీల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూరుస్తు న్నాము కానీ తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ను కేటాయించకపోవడం చాలా బాధాకరమైన విషయము. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రాన్ని చిన్నచూపు చూశారని అన్నారు కొత్తగా ఏర్పడిన రాష్ట్రాలలో సమస్యలు చాలా ఉంటాయని వాటిని పరిష్కరిం చుకోవడానికి అనువైన బడ్జెట్ను విడుదల చేస్తే బాగుండునానీ అన్నారు. దేశ కేంద్ర మంత్రులైన కిషన్ రెడ్డి బండి సంజయ్ అదేవిధంగా రఘునందన్ రావు బండారి దత్తాత్రేయ తెలంగాణ రాష్ట్ర కేంద్ర నాయకులు వాడు కూడా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ గురించి అడగకపోవడం చాలా బాధాకరమైన విషయము అని అన్నారు.

## నైతిక విలువలు లేని తప్పుడు ప్రచారాలు చేస్తే

# సమ్మక్క దేవుడికి నైవేద్యం అవుతారు జాగ్రత్త

**పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు**



**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 04 ప్రజా జ్యోతి :** సమ్మక్క సారలమ్మ జాతర 2026 మేడారంనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుమారు 251 కోట్లు కేటాయించి గద్దల పునర్ నిర్మాణం. ప్రణాళిక ప్రకారం ఇతర నిర్మాణం అభి వృద్ధి పనులు. 90 రోజుల్లో పూర్తి చేయడం కత్తి మీద సాములాంటిదే. అలాంటి అభివృద్ధి పనులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని జాతర నాటికి 90 శాతం పనులు పూర్తి చేయడం హర్షించదగ్గ విషయమే అన్నారు. సుమారు రెండు కోట్ల మంది భక్తులు మేడారం జాతరకు వచ్చి తల్లులను దర్శించుకోవడం. ఏ ప్రభుత్వము భక్తులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడం కత్తి మీద స్వాము లాంటిది. చిన్నచిన్న తప్పులు జరగడం సహజమే. స్థానిక రాష్ట్ర మంత్రి సీతక్క అధికారులు. అన్ని సమస్యలు పరిష్కారం చేయడం జరిగింది. కానీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు చిన్న చిన్న తప్పులను భూతద్దంలో పెట్టి తప్పుడు కథనాలు ప్రచురించడం సరి అయినది కాదని పూజాల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు హెచ్చరించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పరిపాలన హయాంలో ఎన్నో సమస్యలు ఎదురైన పూజారులం సర్దుకుపోవడం జరిగింది అన్నారు. కాని. దేవతల పై రాజకీయశీ చేయలేదు అన్నారు. పార్టీ ల పరంగా ఏమైనా ఉంటే బయట రాజకీయశీ చేసుకోండి.

సమ్మక్క సారలమ్మ జాతర దేవతల పై రాజకీయశీ చేస్తే మా దేవతల కు నైవేద్యం అవుతారని హెచ్చరించారు. అయ్యా .బిఆర్ఎస్ మీడియా ప్రతినిధి శంకర్ సమూహంగా 5 గురు వ్యక్తులు మైనర్ బాలిక పై అత్యాచారం చేశారు అంటూ కథనం ప్రచారం చేస్తున్నవు. స్వయంగా బాలిక తండ్రి. అన్నయ్య లు దొంగతనం జరిగింది. అందుకే కొట్టడం జరిగింది. తప్ప అయింది క్షమించండి అంటూ చేతులు పట్టుకొని అభ్యర్థిస్తే దాన్ని ఏకంగా అత్యాచారం చేశారు అంటూ ప్రచారం చేయడం పద్ధతి కాదని హెచ్చరిస్తున్నారు. చాతనైతే జాతరకు జాతర భక్తులకు మంచి చేయడానికి ప్రయత్నించు. కానీ మా దేవుళ్లను ఆ దేవతలను అడ్డుపెట్టుకొని రాజకీయం చేయాలని చూస్తే. ఆ దేవుళ్ళకు నీవే నైవేద్యం కావాల్సి వస్తుందినీ హెచ్చరించారు. చట్ట ప్రకారం తప్పుడు కథనాలు ప్రచారం చేసిన ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని పూజారులు కోరారు. ఈ కార్యక్రమంలో పూజారూల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు. విద్యార్థుల సంఘం కార్యదర్శి చందా గోపాల్ రావు. చందా రఘుపతి. చరుకుల ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మేలైన విత్తనాలతో మిరప సాగు చేస్తే అధిక దిగుబడులు

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి) :** మేలైన విత్తనాలతో మిరప సాగు చేస్తే అధిక దిగుబడులు సాధ్యమవుతాయని కలష్ సీడ్స్ కంపెనీ ఏరియా మేనేజర్ రత్నాకర్ రెడ్డి అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం బ్రాహ్మణపల్లికి చెందిన రైతు కొరుపెల్లి సుగ్రీవ రావు కలష్ సీడ్స్ కంపెనీ బిఎస్ఎస్-919 టమోటో వరంగల్ చాపట మిర్చి రకము విత్తనాలు సాగు చేసిన మిరప తోటలో రైతు పంట ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలష్ సీడ్స్ సాగు చేసిన రైతులు అధిక దిగుబడులు సాధిస్తున్నారని అంతేకాక ఈ రకం విత్తనాలు అన్ని రకాల తెగుళ్లను వాతావరణ పరిస్థితులను తట్టుకోగలుగుతాయని దీనితో రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని వివరించారు. అంతేకాకుండా మార్కెట్లో ఈ రకం మిర్చికి అధిక ధర పలుకుతుందని మేలైన విత్తనాలను ఎంచుకొని రైతులు సాగు చేస్తే అధిక దిగుబడులతో లాభాల బాట పట్టవచ్చని తెలిపారు. అనంతరం రైతుల సమక్షంలో అధిక దిగుబడి సాధించిన రైతు సుగ్రీవరావును కంపెనీ ప్రతినిధులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో విత్తన డ్రిస్టిబూటర్ రాజమౌళి, శంకర్, విత్తన డీలర్లతోపాటు సుమారు 250మంది రైతులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌లో చేరిన బీజేపీ అభ్యర్థి



**పరకాల, ఫిబ్రవరి 04, (ప్రజాజ్యోతి):** పరకాల మున్సిపాలిటీ 14వ వార్డు బీజేపీ అభ్యర్థి బొల్లెద్ల సుష్మ కృపేందర్ బీజేపీ పార్టీకి రాజీనామా చేసి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ సమక్షంలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) లో చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతలు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో పరకాల పట్టణ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందించిన పారదర్శక పాలనకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు సుష్మ కృపాకర్ పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ, పరకాలలో బిఆర్ఎస్ బలం రోజురోజుకు పెరుగుతుందని, ఇతర పార్టీల నాయకులు స్వచ్ఛందంగా బిఆర్ఎస్‌లో చేరడం ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 15వ వార్డులో బిఆర్ఎస్ విస్తృత ప్రచారం



**పరకాల, ఫిబ్రవరి 04, (ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 15వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి కందుకూరి వేణుగోపాల మూర్తి బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీస్సులతో జరిగిన ఈ ప్రచారంలో వార్డు ఇంచార్జులు బోల్లోజు కుమార స్వామి, జయపాల్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు చందుపట్ల సాయి తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. పరకాల అభివృద్ధి ధర్మారెడ్డి హయాంలోనే జరిగిందని, మళ్లీ అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ గెలవాలని ఓటర్లను కోరారు. ప్రజల మద్దతు బిఆర్ఎస్‌కే ఉందని వార్డు ప్రజలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వంగల కోటేశ్వర్, పరమానందం, రమేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 7వ వార్డులో దూసుకుపోతున్న కాంగ్రెస్



**పరకాల, ఫిబ్రవరి 04, (ప్రజాజ్యోతి):** పరకాల పట్టణంలోని 7వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పావుశెట్టి సునీల్ కుమార్ బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. సీతారాంపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం చేపట్టిన ఆయన, కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సునీల్ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై కాంగ్రెస్ 'జై సునీల్ అన్న నినాదాలతో ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ, ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని పేర్కొన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆశీస్సులతో ప్రజాసేవే లక్ష్యంగా మీ ముందుకు వచ్చానని, నిస్వార్థంగా సేవ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఆయన ప్రచారానికి వార్డు ప్రజలు సంపూర్ణ మద్దతు పలికారు.


## బొలెరో వాహనం ప్రమాదంలో గాయపడ్డ వారిని పరామర్శించిన మంత్రి సీతక్క



**ఏటూర్ నాగారం ఫిబ్రవరి 04 ప్రజా జ్యోతి :** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమీపంలో చర్ల లోని గన్నవరం కాలనీకి చెందిన భక్తులు వస్తున్న బొలోరో వాహనం మేడారం సమీపంలోని మూలమలుపు వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఈ వాహనంలో ప్రయాణిస్తున్న సుమారు 25 మందికి గాయాలు కాగా 19 మంది ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుండగా వారిని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పరామర్శించారు. తీవ్ర గాయాల పాలై న వారిని అత్యవసర చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం కు తరలించారు. ప్రస్తుతం ములుగులో చికిత్స పొందుతున్న వారిని వారి కుటుంబాలను మంత్రి సీతక్క పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చారు. గాయాల పాడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు సూచించారు.

## కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి కొండమడుగు ఎల్లస్వామి గెలుపుకై తిరుమలలో పూజలు

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి):



భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ 2వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి కొండమడుగు ఎల్లస్వామి భారీ మెజార్టీతో గెలుపొందాలని ఆకాంక్షిస్తూ 2వ వార్డు యువత, కొండమడుగు భాను మిత్రులతో కలిసి ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానానికి (తిరుపతి) వెళ్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తున్న కొండమడుగు ఎల్లస్వామికి ప్రజల ఆశీస్సులు, దైవ కృప లభించాలని యువత ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## వృత్తి ధర్మం చాటిన కానిస్టేబుల్

### పోగొట్టుకున్న పరుసును మహిళకు అదజేసిన కానిస్టేబుల్ వినోద్
### పర్సులో రూ.20,000 నగదు, ఎటిఎం కార్డులు, గుర్తింపు కార్డులు ఉన్నాయి


కోదాడ టౌన్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణంలో పోలీస్ స్టేషన్ ప్రక్కన పోలీసు అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ వెల్ఫేర్ పెట్రోల్ బంక్ నందు ఈరోజు పెట్రోల్



పోయిచుకోవడానికి వచ్చిన పట్టణానికి చెందిన మహిళా బంక్ నందు పర్సును పోగొట్టుకున్న సంఘటన జరిగినది. పెట్రోల్ బంక్ నిర్వహణ విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ వినోద్ కు ఈ పర్సు దొరకగా అందులో ఉన్న గుర్తింపు కార్డుల ఆధారంగా మహిళను గుర్తించారు. ఈ పర్సు పెట్రోల్ బంక్ ఇంచార్జ్ అధికారి ఆర్ఏఐ సాయిరాం ఆదేశాల మేరకు బాధితురాలికి అందజేయడం జరిగినది. పర్సులో 20 వేల రూపాయల నగదు ఏటీఎమ్ కార్డులు, గుర్తింపు కార్డులు ఉన్నాయి. వీటిని మహిళకు అందజేయడం జరిగినది. విధుల నిర్వహణలో వృత్తి ధర్మం, మానవతా దృక్పథం చాటిన కానిస్టేబుల్ వినోద్ ను స్థానిక పౌరులు, పోలీసు అధికారులు అభినందించారు.

## సిఈఎల్ టి శిక్షణకు ఉపాధ్యాయురాలు ఎంపిక

తుంగతుర్తి, ఫిబ్రవరి 4,(ప్రజా జ్యోతి):
విద్యార్థులకు ఆంగ్లభాష నైపుణ్యాన్ని పెంపొందించడానికి స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో నిర్వహించే కోర్స్ ఆఫ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ శిక్షణకు మండల పరిధిలోని వెంపటి పరిషత్



ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు నిమ్మన బోయిన నవీన ఎంపికయ్యారు. ఈ మేరకు మాట్లాడుతూ... బెంగుళూరు లోని ఆర్ ఐఈ(రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్) లో దాదాపు 30 రోజులపాటు నిర్వహించబోయే కోర్స్ ఆఫ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ శిక్షణకు జిల్లా నుండి ఈనెల 5 వ తేదీ నుంచి మార్చి 6 వ తేదీ వరకు శిక్షణ కు ఎంపికైనట్లు తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన సంస్కృతి సంప్రదాయాలపై ఒకరోజు ప్రదర్శన నిర్వహించాల్సి ఉంటుందన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రా మనర్సమ్మ మాట్లాడుతూ...సిఈఎల్టీ వంటి ప్రతిష్ఠాత్మకమైన ఇంగ్లీష్ లాంగ్వేజ్ శిక్షణకు మా పాఠశాల నుండి ఉపాధ్యాయురాలు ఎంపిక కావడం ఎంతో గర్వకారణమనీ అన్నారు. ఈ శిక్షణ ద్వారా ఆమె పొందే జ్ఞానం, అనుభవం పాఠశాల విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, మరింత ఉత్తమమైన బోధన అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ శిక్షణలో విజయవంతంగా పాల్గొని తిరిగి రావాలని ఆకాంక్షించారు.

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

### 12వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గుండు మధు

భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 04, (ప్రజా జ్యోతి):
కారు గుర్తుపై ఓటు వేసి ఒకసారి ఆశీర్వదిస్తే 12వార్డు అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గుండు మధు అన్నారు.



బుధవారం రోజున నాలుగవ వార్డులో ప్రచారం నిర్వహించి ఈ విధంగా మాట్లాడుతూ వార్డులో ప్రతి సమస్యను తన సమస్యగా భావించి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గత పది ఏళ్లలో కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. వార్డు అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బూటకపు హామీలతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది : షేక్ నయీమ్

### హామీల పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను మరిచారు : షేక్ నయీమ్

కోదాడ టౌన్ , ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):
గత ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలకు వందలాది హామీలు ఇచ్చి



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీ కూడా అమలు చేయలేకపోయిందని టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ తీవ్రంగా విమర్శించారు. బుధవారం కోదాడ పట్టణంలోని 27వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి ఖాజా షరీఫ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు.
కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అమలులో ఉన్న షాదీ ముబారక్, కళ్యాణ్ లక్ష్మి పథకాల కింద రూ.4,000 ఆర్థిక సహాయం అందిస్తామని కాంగ్రెస్ ప్రకటించిందని గుర్తు చేశారు. అలాగే చదువుకున్న విద్యార్థినులకు స్కూటీలు, వికలాంగుల పెన్షన్‌ను రూ.3,000 నుంచి రూ.6,000కు పెంచుతామని హామీలు ఇచ్చిందని తెలిపారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలన్నీ మాటలకే పరిమితమయ్యాయని ఆరోపించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నయీమ్ అన్నారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. 27వ వార్డులో మున్సిపల్ ఆస్తుల పరిరక్షణ, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారం కోసం కౌన్సిలర్ అభ్యర్థి ఖాజా షరీఫ్ నిరంతరం కృషి చేస్తారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కార్ గుర్తుపై ఓటు వేసి కౌన్సిలర్ అభ్యర్థి ఖాజా షరీఫ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# 15వ వార్డులో కొనతం జోరు

నేరేడుచర్ల, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):
నేరేడుచర్ల మున్సిపల్ పీఠం జనరల్ స్థానం కేటాయించడంతో నేరేడుచర్లలోని 15 వార్డులలో కేవలం మూడు



స్థానాలు మాత్రమే జనరల్ కావడంతో గట్టి పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో అధికార పార్టీ చైర్మన్ రేసులో ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుణకం చిన్న వెంకటరెడ్డి ఎన్నికల బరిలో నిలుస్తుండగా ఇప్పటికే ఇంటింటి ప్రచారంతోపాటు, వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరిని కలిసి ఓటును అభ్యర్థిస్తూ ప్రచార పర్వంలో ముందున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హుజూర్నగర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ ఇప్పటికే పలు కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి ప్రదాతగా పేరు పొందిన ఉత్తం సారథ్యంలో చైర్మన్ పీఠం నేరేడుచర్లలో కైవసం చేసుకునేందుకు చేస్తున్న ప్రయత్నంలో భాగంగా 15వ వార్డు కౌన్సిలర్ గా కొనతం చిన్న వెంకటరెడ్డిని 15వ వార్డులోని అన్ని వర్గాల ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుంది. 15వ వార్డు ప్రజలకు కొనతం చిన వెంకట్ రెడ్డి వ్యక్తిగతంగా, పార్టీపరంగా మంచి సంబంధాలు కలిగి ఉన్న నేపథ్యంలో గెలిచేందుకు మంచి అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చైర్మన్ గా అవకాశం కల్పిస్తే 15వ వార్డు సమస్యలు పరిపూర్ణంగా పరిష్కారం అవుతాయి అన్న ఆలోచనల్లో ఓటర్లు ఉన్నారు.

## పశువులని ఇంటి వద్దనే ఉంచి సురక్షితంగా కాపాడుకోవాలి

### ఆలేరు పశువైద్యాధికారి చైతన్య

ఆలేరు ఫిబ్రవరి 3 ( ప్రజాజ్యోతి):
ఆలేరు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని షారాజిపేట గ్రామంలో దూడల శ్రీధర్ కు చెందిన అడవి క్రూడ



మృగం దాడిలో చనిపోయిన పాడి ఆవును గ్రామ సర్పంచ్ కంతి మధు, జిల్లా పశు వైద్యాధికారి జానయ్య, మండల పశువైద్యాధికారి చైతన్య సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు రాత్రి వేళలో తమ పశువులను ఇంటి వద్దనే ఉంచుకొని సంరక్షించుకోవాలని జాగ్రత్త పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ మున్సిపల్ ఎన్నికల జోరు

### 1వ వార్డులో పల్లెర్ల వెంకన్న ప్రచార హోరు

మోత్కూర్ ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో 1వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి పల్లెర్ల వెంకన్న ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇంటింటా ప్రచారం చేస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ముందుకెళ్తున్న ఆయనకు వార్డు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. పల్లెర్ల వెంకన్న విజయం ఖాయమని స్థానికులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పల్లెర్ల వెంకన్న మాట్లాడుతూ.. తుంగతుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మందుల సామెల్ సారథ్యంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేయడానికి కృషి చేస్తానన్నారు. మోత్కూర్ పట్టణ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని, ముఖ్యంగా మౌలిక సదుపాయాలు, తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.
వార్డు ప్రజల ఆశీర్వాదంతో గెలిచి, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే కౌన్సిలర్‌గా పనిచేస్తానని పల్లెర్ల వెంకన్న హామీ ఇచ్చారు. ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### తీగల గిరిధర్ రెడ్డి

నూతనకల్.ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):
ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట ఖమ్మం జిల్లాల ఇండియన్ సేల్స్ ఆఫీసర్ జి ప్రవీణ్ కుమార్ ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు బుధవారం మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ లో లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులు మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ



ఇండియన్ గ్యాస్ లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు దరఖాస్తులకు కావలసినవి క్యాస్ట్. ఇన్కమ్. బ్యాంక్ ఎకౌంట్ బుక్. తెల్ల రేషన్ కార్డ్. ది చక్రం వాహనం మినహా వారి పేరు మీద ఏ వెహికల్ ఉండకూడదు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు మరియు నాలుగు ఎకరాల్లోపు పట్టా బుక్కు తీసుకురావాలని తెలిపారు ఈ అవకాశాన్ని లబ్ధిదారుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపేందర్ మహేష్ ఉపేందర్ అశోక్ యాదవ్ ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో మండల అధ్యక్షుడుగా సర్వర్ నాయక్

ఆలేరు ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి ):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పంచాయతీ



కార్యదర్శుల అధ్యక్షుడిగా సర్వర్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జెయింట్ సెక్రెటరీ భాస్కర్ రెడ్డి మహేష్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాహుల్ రెడ్డి వారికి నియామక పత్రం అందజేశారు.బుధవారం ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కనకరాజు ఉపాధ్యక్షులు స్వప్న ట్రెజర్ సోమేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## సామేలు మృతి బాధాకరం : బూత్కూరి వెంకటరెడ్డి

నడిగూడెం, ఫిబ్రవరి 4,ప్రజా జ్యోతి:
మండలంలోని వేణుగోపాలపురం గ్రామానికి చెందిన కందుల సామెల్ 74 మృతి చెందటం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామాపురం సర్పంచ్ బూత్కూరి



వెంకటరెడ్డి,నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. బుధవారం మృతుని నివాసం వద్ద పార్థివ దేహం పై పార్టీ జెండా కప్పి,పూలమాలలేసే నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తను మరణించేంత వరకు సిన్సియర్ కార్యకర్తగా పని చేశాడని, గ్రామం ఒక మంచి కార్యకర్తను కోల్పోయిందన్నారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో గ్రామ సర్పంచ్ వేల్పుల సోమయ్య,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్ కుమార్, పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి,గుండు విజయ రామారావు,షేక్ మౌలానా, దాసరి రవి, సంపతి శ్రీరాములు,గుండోజు శ్రీను,ఆవుల వెంకన్న,అల్లి వెంకన్న,పలువురు గ్రామస్తులు ఉన్నారు.

## మన గ్రామం పరిశుభ్రత మనందరి బాధ్యత

### గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపడతాం సర్పంచ్ దున్న శ్రీనివాస్

నడిగూడెం ,ఫిబ్రవరి 4 ,ప్రజా జ్యోతి:
గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపడతామని సర్పంచ్ దున్న శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలోని చెలక బజార్



బిసి కాలనీలో తాగునీటి సమస్య ఉందని మహిళలు తెలపడంతో వెంటనే స్పందించిన సర్పంచ్, పాలకవర్గ సభ్యులు బుధవారం పబ్లిక్ ట్యాప్ ను ఏర్పాటు చేసి అక్కడున్న ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చేశారు. మంచి నీటిని వృధాగా పోనివ్వకుండా హౌస్ నిండిన వెంటనే మూతలు పెట్టాలని ప్రజలను కోరారు. పాలకవర్గ సభ్యులు గ్రామస్తుల సహకారంతో ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వెల్లడించారు.ఇంటి ముందు ఉన్న మురికి కాలువలోకి,బహిరంగ ప్రదేశాలలో రోడ్ల పైన చెత్తాచెదారం, ప్లాస్టిక్ సంచులు, ఇతర వ్యర్థాలు, వెయ్యరాదని కోరారు.మన గ్రామం మన పరిశుభ్రత మన అభివృద్ధి మనందరి బాధ్యత అనే నినాదంతో గ్రామంలో పారిశుద్ధం, అభివృద్ధి పనులకు గ్రామ ప్రజలు సహకరించాలని తెలిపారు.గ్రామ అభివృద్ధిలో దాతల సహకారం కావాలని గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగురి నాగరాజు వార్డ్ సభ్యులు దున్న శ్రీకాంత్ కాసాని మాదవి గోపినాథ్ గ్రామస్తులు కాసాని వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సమైక్య భవనానికి భూమి పూజ:హాజరైన సర్పంచి

చింతపల్లి ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి)
తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మహిళ సమైక్య నూతన భవనాల నిర్మాణానికి శ్రీకారం



చుట్టింది.ఇందులోనే భాగంగా మోదుగులమల్లెపల్లి గ్రామపంచాయతీలో మహిళ సమైక్య నూతన భవనానికి భూమిపూజ చేశారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుండి 10 లక్షల నిధులతో నిర్మించనున్న మహిళ సంఘాల భవన నిర్మాణ పనులకు గ్రామ సర్పంచి ముద్దం మల్లేష్ గౌడ్ బుధవారం భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలునాయక్ సహకారంతో ఈ భవన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.ఇలానే మునుముందు గ్రామాల్లోని ఎలాంటి సమస్యలు ఉన్న,పరిస్కారం చేస్తూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతానని హామి ఇచ్చారు.గ్రామ అభివృద్ధి కోసం గ్రామస్తుల సహకారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఆర్ ఏఈ వినయ్ కుమార్,పంచాయతీ కార్యదర్శి రాజు,వార్డు సభ్యులు మద్దెల మహేష్,గడిగా రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపులలోనే రేషన్ బియ్యం కొనుగోలు

– ప్రభుత్వ నిబంధనలకు తూట్లు






**కమ్మర్ పల్లి ఫిబ్రవరి 4, ప్రజా జ్యోతి.** కమ్మర్‌పల్లి మండలం కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో రేషన్ డీలర్ నిబంధనలను అతిక్రమిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నాడనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రేషన్ కార్డుదారులకు పంపిణీ చేయాల్సిన బియ్యాన్ని అదే రేషన్ షాపులలోనే తిరిగి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం.ప్రభుత్వం ద ప్రజలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని డీలర్ తిరిగి తక్కువ ధరకు కొనుగోలు చేసి అక్రమంగా లాభాలు పొందుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.కొందరు డీలర్ లు బియ్యం తీసుకోని పైసల కు బదులు కిరాణాసరకులు ఇసుతున్నట్లు తెలుస్తోంది. మరి కొందరు రేషన్ బియ్యన్ని కిరాణా షాప్ లో అముతున్నారు.ఇప్పటికే ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.అధికారులు తక్షణమే స్పందించి విచారణ జరిపి, అక్రమాలకు పాల్పడుతున్న డీలర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై అధికారుల స్పందన కోసం ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# బోధన్ ఎసిపి కార్యాలయాన్ని పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్



**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 4 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్. బుధవారం బోధన్ ఎ.సి.పి కార్యాలయాన్ని పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని, పాత నేరస్తులను గుర్తించి బైండోవర్ చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో విధులు నిర్వహించే సిబ్బందికి కనీస వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎ.సి.పి కార్యాలయంలోని రికార్డులు, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను సవివరంగా పరిశీలించి, ప్రతి కేసుకు ప్రత్యేకంగా ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించి నాణ్యమైన దర్యాప్తు జరపాలని ఆదేశించారు.సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఫిర్యాదుదారునికి ఒక కాపీ అందించి సంతకం తీసుకోవాలని, అలాగే సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా, సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో సైబర్ క్రైమ్‌పై పాఠశాలలు, కళాశాలల్లో సోషల్ మీడియా ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్లు ప్రజలతో మమేకమై గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, సరిహద్దు ప్రాంతాల్లో పరస్పర సమన్వయాన్ని బలోపేతం చేయాలని అన్నారు.ట్రాఫిక్ నియంత్రణను ప్రధాన కూడళ్లలో నిరంతరంగా నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, యువతలో ఆన్‌లైన్ బెట్టింగ్ మరియు గేమింగ్‌పై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సిబ్బంది ఎల్లప్పుడూ హెడ్ క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ద్విచక్ర వాహనం నడిపే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎ.సి.పి శ్రీ పి. శ్రీనివాస్, బోధన్ ఎస్.హెచ్.ఓ శ్రీ వెంకట్ నారాయణ, బోధన్ రూరల్ సి.ఐ శ్రీ డి. విజయ్ బాబు, రుద్రూర్ సి.ఐ శ్రీ ఆర్. కృష్ణతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పదోతరగతి పరీక్షల్లో భయం వద్దు.. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

– శ్రీ కావ్య సమాఖ్య వ్యవస్థాపకులు మధుసూదనరావు





**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 4 (ప్రజా జ్యోతి)** పదో తరగతి పరీక్షలను భయంతో కాకుండా ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొని క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే మంచి ఫలితాలు సాధించడం సులభమని శ్రీ కావ్య విద్యా విషయక సమాఖ్య వ్యవస్థాపకులు బి. మధుసూదనరావు అన్నారు. సంకల్పమే సకల విజయాలకు మూలం అని ఆయన పేర్కొన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాలలో శ్రీ కావ్య విద్యా విషయక సమాఖ్య ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమైన ప్రశ్నలతో కూడిన స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు ఉచితంగా అందజేశారు.పాఠశాల ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మధుసూదనరావు మాట్లాడుతూ.. పరీక్షల పట్ల ఉన్న భయాన్ని విడిచిపెట్టి మిగిలిన కాలాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రతి సబ్జెక్టును క్షుణ్ణంగా చదివి పునశ్చరణ చేయాలని సూచించారు. ప్రతి అంశాన్ని అవగాహనతో చదివే విధానం, ముఖ్యమైన ప్రశ్నలను గుర్తించి సిద్ధమయ్యే మెలకువలను విద్యార్థులకు వివరించారు. సానుకూల దృక్పథంతో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణ, పట్టుదలతో నిరంతరంగా శ్రమిస్తే విజయం తప్పక వరిస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైన ప్రేరణ కార్యక్రమం నిర్వహించిన శ్రీ కావ్య సమాఖ్య సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, మధుసూదనరావును జ్ఞాపికలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సమాఖ్య సభ్యులు ఎన్. లింగం, జి. భూపతి రెడ్డి, శ్రీనివాస్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫుట్ బాల్ గుర్తుకు ఓటయ్యండి

– ఇండిపెండెంట్ అభ్యర్థి వనం శేఖర్



**ఆర్మూర్,పిబ్రవరి 04(ప్రజాజ్యోతి)** ఆర్మూర్, కాంగ్రెస్ పార్టీ సీటు ఇవ్వకుండా తనకు అన్యాయం చేసిన ఇండిపెండెంట్ అభ్యర్థిగా రెండో వార్డ్ లో గెలిచి తన సత్తా ఏంటో నిరూపించుకుంటానని మాజీ కౌన్సిలర్ వనం శేఖర్ అన్నారు.ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రజలు మోసపోవద్దని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించవద్దని కోరారు.ఇండిపెండెంట్ అభ్యర్థిగా రెండో వార్డ్ నుండి తాను బరిలో ఉన్నానని,ఫుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. యువకులు సైతం కాంగ్రెస్ పార్టీని నమ్మవద్దని, తనకు జరిగిన అన్యాయమే పార్టీలో అందరికీ జరుగుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో యూత్ నాయకులు,కాలనీ వాసులు, తదితరులు ఉన్నారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**ఆర్మూర్,పిబ్రవరి 04(ప్రజాజ్యోతి)** ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికల్లో 9 వార్డ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా మామిడిపల్లి సేయింట్ పాల్ స్కూల్ యజమాని ఎనోక్ పాల్ (బబ్లు)పోటీచేస్తున్నారు. ప్రజలకు సేవా చేయడానికి రాజకీయ ల్లోకి వచ్చాను నేను ఒక విద్య వంతుడను ఆలాగే న్యాయవాదిని అయినప్పటికి ప్రజాసేవచేసేఅవకాశవచ్చింది కనుక ప్రజలా రైతుల కష్టాలు తెలుసు కనుక వారికీ అండ గా ఉండడానికి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నా 9 వార్డ్ ప్రజలు నన్నూ ఒక్కసారి అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరుతున్నాను

**ఏ 9 వార్డ్ అభివృద్ధి చేస్తా లేదా రాజీనామా చేస్తా ఏ**

వార్డులో నెలకొన్న సమస్యలు ఎవున్న సరే పరిష్కారం చేస్తానని గతంలో ఈ వార్డులో కౌన్సిలర్ గా ఉన్న నాయకులు ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. నేను గెలవగానే శానిటేషన్ మురికికలువల నిర్మాణం రోడ్లు బాగుచేయడం వంటి పనులే కాకుండా స్కూల్ అంగన్వాడీ పిల్లల కు చదువుకోడానికి మంచి ప్రణాళిక మెాట్నమేషి చేయడం ప్రభుత్వ వైద్యం ప్రజలకు అందిచడం లో ముందుంటానని అన్నారు. వార్డ్ ప్రజలకు సేవచేయడానకే నేను కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న అని మీరు వార్డ్ ప్రజలు ఒక్కసారి అలోచించి ఎవరు ఎలాంటి వ్యక్తిత్వం గలవారో మిరే ఆలోచించాలని కోరారు. మిలో ఒకడిగా ఎల్లప్పుడూ మీతోనే ఉండే వ్యక్తి గా నన్నూ ఆదరించండి కారు గుర్తుకు ఓటు వేసి గేల్పించండి.

- అభివృద్ధి చేయకుంటే రాజీనామా చేస్తా
- 9 వార్డ్ ఓటర్ మహాషయులకు ప్రజలకు విజ్ఞప్తి
- బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్టీ ఎనోక్ పాల్ సెయింట్ పాల్ (బబ్లు)
- ప్రజలకు సేవా చేయడానికే రాజకీయాల్లోకి కారు గుర్తుకు ఓటు వేసి గేల్పించండి




# రూరల్ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకుడు






**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 4 (ప్రజా జ్యోతి)** నిజామాబాద్ నగరంలోని గుపాన్‌పల్లి బైపాస్ రోడ్డులో ఉన్న రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నిజామాబాద్ మండలం పాల్దా గ్రామ సర్పంచ్ మున్నూరు ప్రభాకర్, ఉప సర్పంచ్ మల్లారం రమేష్‌లు రూరల్ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. అదేవిధంగా ఖానాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు మోహన్ కూడా కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే డా. భూపతిరెడ్డి మాట్లాడుతూ, పాల్దా గ్రామం వ్యవసాయం, రాజకీయ చైతన్యానికి చిరునామాగా నిలిచిందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో పాల్దా గ్రామం, ఖానాపూర్ డివిజన్‌లు అభివృద్ధికి దూరమయ్యాయని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజాపాలనకు ఆకర్షితులై పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు.మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా వడ్డీ లేని రుణాలు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మహిళల పేర్లపైనే మంజూరు చేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ నెల 11న జరగనున్న సాధారణ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని, తద్వారా అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని ప్రజలను కోరారు. పాల్దా గ్రామంతో పాటు ఖానాపూర్--కాలూర్ డివిజన్ పరిధిలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని, ప్రజల మంచి--చెడుల్లో తోడుగా నిలుస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు రాజలింగం, భాగారెడ్డి, నిజామాబాద్ రూరల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, తీర్మాన్‌పల్లి సర్పంచ్ కౌలాస్ మోహన్, కొండూర్ సర్పంచ్ సంతోష్, కాలూర్--ఖానాపూర్ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి అగ్గు భోజన్న, కాంగ్రెస్ నాయకులు జనార్దన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా ప్రజా పాలన

– రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 4 (ప్రజా జ్యోతి)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి ఒకవైపు, సంక్షేమం మరోవైపు అనే విధానంతో ప్రజా పాలనను ముందుకు తీసుకెళ్తోందని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం నిజామాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేళ్ల పాటు కొనసాగిన టీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడ్డదని, నియంతృత్వ గడీల పాలన కొనసాగిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని తెలిపారు.దానికి నిదర్శనంగానే ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 60 శాతం ఓట్లు సాధించి అత్యధిక స్థానాలను గెలుచుకుందని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లోనూ నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు బోధన్, ఆర్మూర్ మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు.నిజామాబాద్ నగరాన్ని స్మార్ట్ సిటీగా, ఉన్నత స్థాయి పట్టణంగా అభివృద్ధి చేయడానికి తమ వద్ద ప్రత్యేక కార్యాచరణ ఉందని చెప్పారు. కాంగ్రెస్ ప్రజా పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లి కార్పొరేషన్‌లో 35కి పైగా సీట్లు గెలుచుకుని మేయర్ పదవిని కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.బీజేపీ, ఎంఐఎం పార్టీలు మతాల పేరుతో ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ లాభాలు పొందడం తప్ప, నగర అభివృద్ధి గానీ ప్రజల సంక్షేమం గానీ పట్టించుకోలేదని విమర్శించారు. పట్టణ ప్రజలు కాంగ్రెస్ ప్రజా పాలనను ఆదరించి ఆశీర్వదించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, డిచ్‌పల్లి, మోపాల్, ఇందలవాయి, ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, సాయిరెడ్డి, నవీన్ గౌడ్, బాలరాజ్, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మునిపల్లి చిన్న సాయిరెడ్డి, ధర్మారం సర్పంచ్ వాసుబాబు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వరి పంటలను పరిశీలించిన అధికారులు



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 4** బీబీపేట మండలం లోని ఇస్సానగర్ గ్రామ శివారులో బుధవారం వరి పొలాలు చెనులను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఈ ఓ రాఘవేంద్ర రైతులతో మాట్లాడుతూ వరిలో ముఖ్యంగా మోగి పురుగు ఉధృతి ప్రామాణికంగా ఉంది. దాని నివారణకు కాట్రాపై డ్రోక్లోరైడ్ 50% ఎస్ పి అనే మందును 400 గ్రాములు ఎకరానికి చొప్పున పిచికారి చేయాలి. మరియు జింకు లోపానికి జింక్ 12% 400 గ్రాములు పిచికారి చేయాలి. అలాగే వరిలో జాజు రోగం మరియు కాండం కుళ్లు అక్కడక్కడా కనిపించింది. దాని నివారణకు హెక్సాకోనజోల్ మరియు వ్యాలీడమైసిన్ అనే మందును 500ఎశ్రీ ఎకరానికి చొప్పున పిచికారి చేయాలి అని రైతులకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో ఏ ఈ ఓ రాఘవేంద్ర మరియు ఇస్సానగర్ రైతులు పాల్గొన్నారు.

# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం

– జీవనశైలి మార్పుతో క్యాన్సర్ ముప్పు – అన్ని ఉప కేంద్రాల్లో అవగాహన సదస్సులు


**కామారెడ్డి (ఆర్ సి)బిక్కనూరు, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి)** బిక్కనూరు పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి దివ్య ఆదేశాలతో, ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రస్తుత జీవనశైలి మార్పుల వల్ల క్యాన్సర్ ముప్పు పెను ప్రమాదంగా మారిందని, ముఖ్యంగా ఆహారాన్ని ప్లాస్టిక్ పేపర్లలో తినరాదని, ప్లాస్టిక్ కవర్లలో ప్యాకింగ్ చేసిన వాటికి దూరంగా ఉండాలని మద్యపానం,ధూమపానం, ఖైని, గుట్కా వంటి వాడకం వల్ల గొంతు క్యాన్సర్లు వ్యాపిస్తున్నాయని సూచించారు. ఇందులో భాగంగా మండలంలోని ఏడు ఉపకేంద్రాలలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమానిన్తన్ని వైద్య విస్తరణాధికారి వెంకటరమణారెడ్డి పర్యవేక్షించాడు. కార్యక్రమంలో అన్ని గ్రామాల ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి..సంక్షేమం..మా తొలి ప్రాధాన్యత..

- పటాన్ చెరు డివిజన్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ఒక కోటి ఇరవై ఒక్క లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** అభివృద్ధి.. సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తూ.. ప్రతి ఒక్కరిని అభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు, బుధవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జేపీ కాలనీ, ఎంజీ రోడ్డు, నందన్ రతన్ ప్రైడ్ కాలనీలలో ఒక కోటి 21 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు. వరద నీటి తరలింపు డ్రైన్ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా విస్తరిస్తున్న పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనతో పాటు అర్హులైన ప్రతి ఒకరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. సీసీ రోడ్లు, యుజిడీలు, పార్కులతోపాటు కమ్యూనిటీ హాళ్లు, మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మిస్తూ ప్రజలకు మెరుగైన పరిపాలన అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పృథ్వీరాజ్, వెంకటేష్, పట్టణ పుర ప్రముఖులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం పన్ను వసూలు చేయాలి



**సిద్ధిపేట, ఫిబ్రవరి 04, (ప్రజాజ్యోతి):** మున్సిపల్ పరిధిలో మార్చి నెలాఖరు వరకు వంద శాతం పన్ను వసూలు చేయాలని కమిషనర్ అశ్రిత్ కుమార్ సూచించారు. ఉదయాన్నే పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించారు. నలభైవ వార్డులోని గాంధీ పార్క్ నిర్వహణను పరిశీలించి ఎండుటాకులను సేంద్రియ ఎరువు కేంద్రాలకు తరలించాలని, వాటర్ ఫౌంటెన్ మరమ్మతులు చేయించాలని, మొక్కలకు ప్రతిరోజూ నీరు అందేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం 43వ వార్డులో మహిళా పాఠశాల వద్ద సీసీ రోడ్, మహిళా కళాశాల గ్రౌండ్‌లోకి వాహనాలు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నెహ్రూ పార్క్ నిర్వహణను పరిశీలించి మొక్కలకు మందులు పిచికారీ చేయాలని ఆదేశించారు. 20వ వార్డులో సీసీ రోడ్లు, ప్యాచ్ వర్కులు, 18వ వార్డులో నీటి సమస్యను పరిశీలించి వెంటనే పనులు పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ పర్యటనలో కౌన్సిలర్ రియాజుద్దీన్, పయ్యావుల ఎల్లం, మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వరిలో సస్యరక్షణ చర్యలు తప్పక పాటించాలి

- వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించాలి
- అర్బన్ మండల వ్యవసాయ అధికారి శ్రీనాథ్



**సిద్ధిపేటఅర్బన్, జనవరి4 (ప్రజాజ్యోతి):-** వాతావరణానికి అనుగుణంగా వరి పైరు లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సిద్దిపేట అర్బన్ మండలం వ్యవసాయ అధికారి శ్రీనాథ్ సూచించారు. బుధవారం సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని రంగదాంపల్లి లో వరి పొలాలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలి ప్రభావం అధికంగా ఉ ఒడడం వలన లోతట్టు ప్రాంత వరి పైరుల్లో నీరు ఎక్కువగా ఆగి ఉండడం వలన ఎదుగుదల కుంటుపడిందని నాచు అధికంగా ఉందని నీరు తొలగించి వరి పైరు ఆరబెట్టాలన్నారు. వరి పైరులో కలుపు తీయడం వలన వేరు వ్యవస్థకు పోషకాలను స్వీకరించే సామర్థ్యం పెరిగి పైరు త్వరగా వృద్ధి చెందుతుందన్నారు. సమయానుగుణంగా వ్యవసాధికారులను సంప్రదించి వరి పైరులో మందులు పిచికారి చేయాలని సూచించారు. ప్రతి రైతు తప్పనిసరిగా వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు పాటించి వారిపైరు రోగాల బారిన పడకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పవన్, మాజీ రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు వంగ నాగిరెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

- సర్పంచ్ పోతార బోయిన ఓజాల్ యాదవ్









**నంగునూర్ జనవరి4 (ప్రజా జ్యోతి):-** విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సర్పంచ్ పోతార బోయిన ఓజాల్ యాదవ్ అన్నారు బుధవారం నాడు ండల పరిధిలోని పాలమాకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించి కున్నారు ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు గా వ్యవహరించి తమ తోటి విద్యార్థులకు విద్యను బోధించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా గుండెలి రిషిత డీఈఓ యుగేందర్ డిప్యూటీ డిఈఓ గా సాహితి ఎంఈఓ గా అక్షయ లతోపాటు విద్యార్థులు ఉపాధ్యాయులుగా పీఈటీగా వ్యవహరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ పోతర బోయిన ఓజాల్ ఉప సర్పంచ్ చంద్రం లతోపాటు వార్డు సభ్యులు పాల్గొని 26 జనవరి సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని నేల్లుట్ల సత్యం పోర్ల రాజులు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే తల్లిదండ్రులకు చదువు నేర్పిన ఉ పాధ్యాయులకు మంచి పేరు వస్తుందన్నారు అలాగే 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు అనంతరం పాఠశాల సిబ్బంది సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ప్రభాకర్ రావు ఉపాధ్యాయులు మహబూబ్ అలీ రమణారెడ్డి పార్థసారథి నాగరాజు హరికృష్ణ మురళీధర్ రెడ్డి యాదయ్య యాదమ్మ రాజు లతోపాటు తదితరులు పాల్గొన్నారు

# దొంగ హామీల కాంగ్రెస్‌కు గట్టి సమాధానం చెప్పాలి

- మాజీ మంత్రి హరీష్ రావు
- బీఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించేలా పనిచేయాలి
- గడ్డ పోతారం మున్సిపాలిటీలో బిఆర్ఎస్ జండా ఎగరాలి
- మాదారం, మంత్రి కుంట, దువ్వగుంట, గ్రామంలో ఉన్న నాలుగు వార్డులు బిఆర్ఎస్ పార్టీ అస్తగతం
- మాధారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు
- 10,11,12,13 వార్డుల బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం






**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** ప్రజలను మభ్య పెట్టి దొంగ హామీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కి ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టాలని, మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు, బుధవారం రోజు గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాధారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల కు మద్దతు గా గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు,ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, పైగా ప్రజలపై దౌర్జన్యాలకు పాల్పడుతోందని విమర్శించారు. మహిళలకు మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం ఉందని రైతులకు యూరియ అందించడం లో కూడా అదే పరిస్థితి అన్నారు రేవంత్ రెడ్డి గద్దెనెక్కి రెండు సంవత్సరాలు పూర్తయిన ఈ ఒక్క పథకాన్ని అమలు చేయలేదని అన్నారు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలంటే బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓట్లు వేసి భారీ మెజార్టీలో గెలిపిస్తే, కాంగ్రెస్ పార్టీకి అర్థమవుతుంది అని అప్పుడు అన్ని పథకాలు అమలు చేస్తారని అన్నారు. ఈ ఎన్నికలు మీ గ్రామ భవిష్యత్తు ను నిర్ణయించే ఎన్నికల ని,ప్రతి కార్యకర్త సైనికునిగా పని చెయ్యాలని అన్నారు, మాధారం గ్రామంలో ఉన్న 10వ వార్డు లక్ష్మగొని మహేందర్ గౌడ్, 11వ వార్డు జలగరి మల్లేష్, 12వ వార్డు ఠాకూర్ స్వాతి గణేష్, 13వ వార్డు కుత్తడి నవీన్‌ల ను బారి మెజారిటీ తో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సురేందర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో కుటుంబాలు ఆగమాగం


- పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్ట్ షాపులు
- సమయపాలన పాటించని వైన్స్ యజమానులు
- గొలుసు కట్టుకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్న ప్రజలు
- సిండికేట్‌గా మారిన వైన్స్ యజమానులు
- పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు



**రాయికోడ్ ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి)** మండలంలో మద్యం ఏరులై పారుతుంది. నెలలుగా పొద్దున 6:30 కు బెల్టు షాపులకు పంపిణీ మరియు రాత్రి పది తర్వాత కూడా ఓపెన్ ఉండడం కనిపిస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారుల అలసత్వంతో మద్యం మాఫియా రెచ్చిపోతుంది. మండలంలో 32 గ్రామాలు ఉ న్నాయి. గల్లి గల్లికి రోజుకొకటి బెల్ట్ షాపులు వెలుస్తున్నాయి. కావలసినంత కిరాణా షాపుల్లో మద్యం దొరుకుతున్నాయి. వినియోదారులకు ఒక్క క్వాటర్ కు 20 రూపాయల నుండి 40 రూపాయలకు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అక్రమంగా మద్యం అమ్మకాలను సాగించేలా వైన్ షాప్ నిర్వాహకులు ప్రోత్సహిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కిరాణా షాపుల్లో మద్యం దొరకడంతో నిత్యం గొడవలు, ప్రమాదాలు జరుగుతున్నాయని మహిళలు ఆరోపిస్తున్నారు.

**ఆబ్కార్ శాఖ అధికారుల పర్యవేక్షణ శూన్యం**

మండలంలో రెండు వైన్స్ లు ఉన్నాయి. నెలలుగా వైన్స్ యజమానులు సిండికేట్ గా మారి ఉదయం 6:30 కే ఓపెన్ చేసి వాహనాలలో మద్యం కాటన్ లు నింపుకొని పల్లె పల్లెకు వెళ్లి వైన్స్ నిర్వాహకులే కిరాణా షాపుల, హోటళ్లలో సప్లయ్ చేస్తున్నారని ప్రజలు అంటున్నారు. ఈ విధంగా మద్యం విచ్చలవిడిగా దొరకడం వలన అప్పులు చేసి మరి కుటుంబాలలో గొడవలు పెడుతున్నాయని ప్రజలు ఆగ్రహిస్తున్నారు. వీరిపై పలుమార్లు ప్రజలు సంబంధించిన అధికారులకు విన్నవించిన పట్టించుకోకపోవడం గమనార్యం. ఒకవైపు బెల్టు షాపులపై ప్రభుత్వం ఖండిస్తున్న అధికారుల కనుసైగలలో మూడు పూవులు ఆరు కాయలుగా వ్యాపారం చేస్తున్నారని అంటున్నారు. ఇప్పటికైనా కిరాణా షాపులు మరియు





హోటల్ లో అక్రమ మద్యం నిలువలు చేస్తున్న వారిపై పోలీసులు, ఆబ్కార్ శాఖ అధికారులు పర్యవేక్షణ చేసి చర్యలు చేపట్టి వారిపై కేసులు చేయాలని కోరుతున్నారు.

# కేసీఆర్ ప్రజల సొమ్ము కుటుంబానికి దార దత్తం

- కోట్ల రూపాయల రుణబకాయిలు ప్రభుత్వానికి గండం
- 9000 కోట్ల రూపాయల బిఆర్ఎస్ పార్టీ ఫండ్
- అభివృద్ధి పథంలో మెదక్ నియోజకవర్గం
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్కు ఓటు భవిష్యత్తుకు బాట
- యంగ్ ఎమ్మెల్యే రోహిత్ బాటలో అందరికీ సౌకర్యాలు
- కెసిఆర్ ఫోన్ టాపింగ్ కేసులో ప్రభుత్వం సరైన నిర్ణయం
- బిజెపి బిఆర్ఎస్‌లు దొందు తోడుదొంగలు
- రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి

**రామాయంపేట ప్రజా జ్యోతి ఫిబ్రవరి 4** గత పది సంవత్సరాల క్రితం నుండి రాష్ట్రాన్ని పరిపాలించిన కేసీఆర్ ప్రభుత్వం ఎక్కడ ప్రజలకు సేవలు సహకారాలు లేకుండా ప్రజల సొమ్మును ప్రభుత్వం సొమ్మును తన కుటుంబానికి ధారధక్తం చేశాడని అందుకే తెలంగాణ రాష్ట్రం వెనుకబడి ఉన్నదని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు అన్నారు. ఆయన రామాయంపేట మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులకు సూచనలకు ఇవ్వడానికి వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసి కోట్ల రూపాయల అప్పును మిగిల్చిపోయిందని అన్నారు. ఉద్యమ పార్టీగా వచ్చి ఉద్యమకారుల డబ్బులతో ఉద్యమాలు జరిపి తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత ప్రజల సొమ్మును ప్రభుత్వం సొమ్మును కొడుకు కూతురు అల్లుళ్లకు వందల ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టించారన్నారు లక్షల కోట్ల రూపాయలను అపహరించాలని ఆయన ఆరోపించారు. దేశంలో ఏ పార్టీకి లేనంత పార్టీ తొమ్మిది వేల కోట్ల రూపాయలు బి ఆర్ ఎస్ కు ఉన్నాయన్నారు. ప్రతి రంగంలోనూ కోట్ల కోట్లు అప్పులు చేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి నెల 5000 కోట్ల రూపాయల మిక్కిలి చెల్లించవలసి వస్తుందన్నారు అయినా కానీ రేవంత్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ఆరు గ్యారెంటీలను కొనసాగిస్తుందన్నారు .మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు రైతుబంధు కొత్త రేషన్ కార్డులను అందించిన ఘనత ప్రభుత్వాన్ని అన్నారు గత సర్పంచ్ ఎన్నికలు 80% మెదక్ జిల్లా నుండి సర్పంచులు గెలుచుకోవడం గొప్ప విషయం అన్నారు అలాగే మున్సిపల్ ఎన్నికల్లో కూడా పూర్తి మెజార్టీ సాధించడం జరుగుతుందన్నారు .ఎన్నికల్లో నిలబడ్డ అభ్యర్థులు ప్రభుత్వం చేపట్టిన ఉచిత బస్సు రేషన్ కార్డు ఇంటికేటెడ్




పాఠశాల ఓటర్లకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వము ఉ ంటేనే గెలిచినవారు నిధులు తేవడం జరుగుతుందని హోటల్ తక్కువ తెలియజేయాలని అభ్యర్థులు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు మామిడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాపు యాదగిరి రామాయంపేట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మహిపాల్ రెడ్డి పోటీ చేస్తున్న కౌన్సిలర్లు గజవాడ నాగరాజు దేమే. యాదగిరిపట్టణ అధ్యక్షుడు చింతల స్వామి చింతల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ట్రెస్మా ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్




**సిద్ధిపేట రూరల్, ఫిబ్రవరి 04, (ప్రజాజ్యోతి):** సిద్దిపేట జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీ సాయంత్రం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో జిల్లా నలుమూలల నుండి సుమారు 120 పాఠశాలల కరెస్పాండెంట్లు పాల్గొననున్నారు. క్రీడల ద్వారా పరస్పర స్నేహభావం పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టోర్నమెంట్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లలో భాగంగా ఈరోజు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ వెంకట్ నర్సయ్యని ట్రెస్మా ప్రతినిధులు కలిసి, 13వ తేదీన క్రికెట్ స్టేడియాన్ని కేటాయించాలంటూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెస్మా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మోతుకు నరేష్ కుమార్, కార్యదర్శి విద్యాసాగర్, ట్రెజరర్ నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కమలం గుర్తుకే ఓటేసి గెలిపించండి

**చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**

**బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం ఎంపీ మాజీ ఎమ్మెల్యే ప్రచారం**



**చేవెళ్ల, ఫిబ్రవరి 4(ప్రజా జ్యోతి) :** మున్సిపాలిటీల అభివృద్ధి బిజెపి పార్టీతోనే సాధ్యమని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కమలం గుర్తుకు ఓటేసి బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. బుధవారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో 5వ వార్డు అభ్యర్థి కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, 6వ వార్డు అభ్యర్థి శేరి విజయలక్ష్మి బాల్‌రెడ్డి, 7వ వార్డు అభ్యర్థి వడ్డే అమృత రామచంద్రయ్య గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నంతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధి కోసం పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వాటిని తమవిగా చెప్పుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు. అభివృద్ధి కోరుకునే ప్రజలు బిజెపి పార్టీకి మద్దతు ఇవ్వాలని సూచించారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా అనేక పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ప్రతి కార్యకర్త అభ్యర్థుల గెలుపుకోసం కృషి చేయాలని, చేవెళ్ల మున్సిపాలిటీలో బిజెపి అధిక స్థానాలు గెలిచి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. ప్రచార కార్యక్రమంలో డాక్టర్ వైభవ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణ గౌడ్, వెంకటేష్, శ్రీకాంత్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## బడ్జెట్ పాఠశాలలను కార్పొరేట్ ఫీజులతో చూడొద్దు

**ట్రస్మా అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి**




**కూకట్ పల్లి, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి) :** బడ్జెట్ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలతో పోల్చి చూడవద్దని తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ట్రస్మా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యవర్గ సమావేశం ఓల్డ్ బోయిన్పల్లి లోని గ్రీన్ వుడ్ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఫీజు రెగ్యులేషన్ కమిటీని తీసుకురావడంలో తప్పు లేదని కానీ కార్పొరేట్ ఫీజులను పరిగణలోకి తీసుకోవడమే బాధాకరమన్నారు. సామాన్యుల పిల్లలంతా బడ్జెట్ పాఠశాలల్లోనే చదువుతున్నారన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఇక్కడి పాఠశాలల్లో ఫీజులు అత్యధికంగా ఉండవని గుర్తు చేశారు. ప్రొఫెషనల్ టాక్స్, ట్రేడ్ టాక్స్ పేరుట ఇబ్బందులకు గురి చేయొద్దని విజ్ఞప్తి చేశారు. సమాచార హక్కు చట్టం పేరుతో, విద్యార్థి సంఘాల పేరుతో, ఇతర సంఘాల పేర్లతో పాఠశాలల నిర్వాహకులను ఇబ్బందులకు గురి చేస్తున్న వారి నుంచి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని విజ్ఞప్తి చేశారు. తమ సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం దృష్టి సారించకపోతే ఆందోళనకు కూడా సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్ ను, విద్యా సంస్థలకు సంబంధించిన పూర్తిస్థాయి జీవోలతో రూపొందించిన డైరీ ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బిర్రు ఆంజనేయులు, కోశాధికారి గిరిబాబు, బాలానగర్ మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి, జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా బాధ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్‌లో మట్టి వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ పనులకు శ్రీకారం

**కార్పొరేటర్ ముద్దం**



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 04.(ప్రజా జ్యోతి) :** ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ పరిధిలోని అస్మత్‌పేట్ మట్టి ఒడ్డెర బస్తీలో ఉన్న శ్రీ లక్ష్మీ నారాయణ మట్టి వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు అపూర్ణంగా ఉన్నాయని స్థానికులు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ జిహెచ్ఎంసి ద్వారా రూ. 4.50 లక్షలు నిధులు విడుదల చేసి, కమ్యూనిటీ హాల్‌కు అవసరమైన అన్ని సౌకర్యాలు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం బీసీ సెల్ అధ్యక్షులు మట్టి శ్రీనివాస్ మరియు మట్టి వడ్డెర కుల సంఘం పెద్దల ఆధ్వర్యంలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ కొబ్బరికాయ కొట్టి పనులకు శుభారంభం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న బస్తి మహిళలు తమ కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కార్పొరేటర్‌ను కోరగా, వెంటనే స్పందించిన ఆయన త్వరలోనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సూపర్వైజర్ శ్రీకాంత్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం నర్సింగరావు, మల్లేష్ యాదవ్, బుర్రి యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, మట్టి వడ్డెర సంఘం కుల నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వివక్ష లేని సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**






**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి):** వివక్ష లేని సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేటులోని సమావేశ మందిరంలో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ సామాజికపరంగా, వివక్షతో కూడిన సమాజంలో మార్పు రావాలన్న సదుద్దేశంతో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4వ తేదీన తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ సమానత్వం, న్యాయం, గౌరవం కోసం నిలబడాలని, ఏ రూపంలోనైనా అన్యాయని ఎప్పుడూ సమర్థించవద్దని కలెక్టర్ సూచించారు. భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్నో విలువలతో కూడిన రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని, రాజ్యాంగ సూత్రాలను సమర్థిస్తూ న్యాయమైన, సామరస్య పూర్వకమైన, సాధికారత కలిగిన తెలంగాణ మరియు భారతదేశ కోసం కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకులు రమేష్, జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి, డిఆర్ఓ మంగీలాల్, ఆర్డీఓ వాసు చంద్ర, డిబిసిడిఓ మాధవ రెడ్డి లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేలా సహకరించాలి

**జిల్లా ఎన్నికల పరిశీలకులు జి.రవి**





**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):** ఎన్నికల నిబంధనల మేరకు ప్రజాస్వామ్యబద్ధంగా, సామరస్యంగా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేలా సహకరించాలని జిల్లా ఎన్నికల పరిశీలములు జి. రవి అన్నారు. బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ బరిలో పాల్గొంటున్న అభ్యర్థులకు ఎన్నికల నియమావళి, ప్రచార సరళి, వివిధ అనుమతులు, ఎన్నికల్లో అభ్యర్థులు ఖర్చు చేస్తున్న వివరాల సమర్పణ తదితర అంశాలపై చేపడుతున్న అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎన్నికల పరిశీలకులు జి.రవి పాల్గొని పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఎన్నికల బరిలోకి దిగారని, ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా ఎన్నికల నిర్వహించుకునేలా అందరి సహకారం అవసరం అన్నారు. అభ్యర్థులు సమావేశాలు, ర్యాలీలు నిర్వహించుకునేందుకు అదేవిధంగా మైకుల వినియోగానికి కూడా ముందస్తుగానే అనుమతులు పొందాలని ఆయన అభ్యర్థులకు సూచించారు. ప్రార్థన స్థలాల్లో ప్రచారం చేయకూడదని, వ్యక్తిత్వాన్ని అవమానపరిచే విధంగా ప్రచారాలు నిర్వహించకూడదని ఆయన అభ్యర్థులకు సూచించారు. రాజకీయ పార్టీలతోపాటు స్వతంత్రంగా పోటీచేసే అభ్యర్థులకు కూడా అన్ని నిబంధనలను వర్తిస్తాయని ఆయన స్పష్టం చేశారు. ప్రతి వార్డులో ఓటర్లందరికి బూతు స్థాయి అధికారుల ద్వారా ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు వెళ్లే క్రమంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన 17 గుర్తింపు కార్డుల్లో ఏదేని ఒక కార్డును పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చేలా అభ్యర్థులు ప్రచార కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు తెలియజేయాలని ఆయన తెలిపారు. పోలింగ్‌కు 48 గంటల ముందుగానే ప్రచారాలు పూర్తి చేసుకోవాలని ఆయన అభ్యర్థులకు సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికలు పూర్తి అయిన 45 రోజుల లోపు ఎన్నికల్లో ఖర్చు చేసిన పూర్తి వివరాలను సమర్పించాలని లేనిపక్షంలో గెలిచిన అభ్యర్థుల ఎన్నికను రద్దు చేయడం జరుగుతుందనే విషయాన్ని అభ్యర్థులు గుర్తించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, ఎన్నికల వ్యయ పరిశీలకులు రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## అనంతగిరిలో శ్రీ అనంతపద్మనాభ స్వామికి ప్రత్యేక పూజలు చేసిన శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి





**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 04(ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లా అనంతగిరిలోని ప్రసిద్ధ శ్రీ అనంతపద్మనాభ స్వామి వారిని శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం రాష్ట్ర ప్రజల సంక్షేమం, శాంతి సౌభాగ్యాల కోసం స్వామివారిని ప్రార్థించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, వికారాబాద్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, సీనియర్ నాయకులు మేక చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## న్యూ సిటీ కాలనీలో శ్రీ వేంకటేశ్వర స్వామి 24వ బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగింపు

**మహా పూర్ణహూతి, చక్రాస్నానం, పుష్ప యాగంతో చివరి రోజు వేడుకలు**



**బోయినపల్లి, ఫిబ్రవరి 04. (ప్రజా జ్యోతి) :** గత నెల 30వ తేదీ నుండి న్యూ బోయినపల్లి న్యూ సిటీ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన 24వ బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా ముగిశాయి. చివరి రోజు మహా పూర్ణహూతి, శతఘటాభిషేకం, చక్రాస్నానం, పుష్ప యాగం వంటి శాస్త్రోక్త కార్యక్రమాలు భక్తుల మధ్య వైభవంగా నిర్వహించారు. అనంతరం రుత్విక్ సన్మాన కార్యక్రమం నిర్వహించగా, బ్రహ్మోత్సవాలు మరియు రథయాత్ర విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన సుమంత్ రెడ్డి దంపతులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అలాగే కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, బేగంపేట్ ఏసీపీ గోపాల కృష్ణమూర్తి, సీఐ తిరుపతి రాజు, ఎస్ఐ శివ శంకర్, నందిత, తాడ్‌బండ్ హనుమాన్ టెంపుల్ ఈవో నరేందర్‌లను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు తిరుమల పవన్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు ఆర్. నారాయణ, ఉపాధ్యక్షులు రామ్మోహన్ రావు, కార్యదర్శి యాదయ్య, ఉప కార్యదర్శి అత్మానంద రెడ్డి, కోశాధికారి లక్ష్మణ్‌తో పాటు కార్యవర్గ సభ్యులు మోహన్ రావు, జగన్నాథం, నర్సింహా రావు, సాంబ శివ రావు, పెంటా రెడ్డి, ధర్మవీర్ పాల్గొన్నారు. భారీ సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి దర్శనంతో పులకించిపోయారు.

## మహిళా సాధికారతకు మరో ముందడుగు

**అన్న నగర్‌లో రక్షణ వెల్ఫేర్ సొసైటీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రారంభం**



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి) :** రక్షణ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అన్న నగర్‌లో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌ను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం ఘనంగా ప్రారంభించారు. రసూల్ పుర, అన్న నగర్ ప్రాంతాల్లో గత 20 సంవత్సరాలుగా మహిళా సాధికారత లక్ష్యంగా పని చేస్తూ, మహిళలకు ఆరోగ్యం, విద్యపై అవగాహన కల్పించడమే కాకుండా వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతున్న రక్షణ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో మహిళలకు కంప్యూటర్ శిక్షణతో పాటు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించను న్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీగణేష్ సెంటర్‌ను ప్రారంభించి, అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న రక్షణ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులను అభినందించారు. ఎన్నో సంవత్సరాలుగా మహిళలకు వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణ అందిస్తున్న సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. నియోజక వర్గంలో మహిళల అభ్యున్నతి కోసం రక్షణ వెల్ఫేర్ సొసైటీ చేపట్టే కార్యక్రమాలకు ప్రభుత్వం ద్వారా అయినా, వ్యక్తిగతంగా అయినా తనవంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు బాగుపడతాయని, కుటుంబాలు బాగుపడితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు.

సమాజంలో ప్రతి ఒక్కరూ ఇతరుల కోసం ఎంతో కొంత చేయాలనే భావన ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, రక్షణ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**సీరియల్ నంబర్ 1 కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి**

**సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆరో వార్డు గంటి సురేష్ కుమార్**




**కొడంగల్ ఫిబ్రవరి 04 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డు సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థి గంటి సురేష్ కుమార్ ఆరో వార్డు కౌన్సిలర్‌గా బరిలో దిగిన తనను ఆరవ వార్డులోని ఓటర్లందరూ అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని ఆరవ వార్డు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆరో వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా సిపిఐ పార్టీ తరపున బరిలో నిలిచానని సీరియల్ నంబర్ 1 కంకి కొడవలి గుర్తు ఓట్లు వేసి గెలిపించాలని, ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండని ఆరవ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని అభివృద్ధి కోసం ప్రభుత్వంతో కొట్లాడి నిధులను తీసుకువస్తానని కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోనే ఆరవ వార్డును అన్ని అంగులతో సకల సౌకర్యాలతో అభివృద్ధి పరచి చూపిస్తానని ఆరవ వార్డు ఓటర్లందరూ అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపించాలని కోరారు.

## ఒకసారి అవకాశం ఇవ్వండి ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఇర్షద్**



**తాండూరు ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి :** తనకు ఒక్కసారి అవకాశం కల్పించండి వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని బిఆర్ఎస్ పార్టీ 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఇర్షద్ ప్రజలను కోరారు. గత ఎన్నికలలో స్వల్ప మెజారిటీతో ఓటమి చెందినప్పటికీ గత 5 ఏండ్ల పాటు మీతోనే ఉన్నానని గుర్తు చేశారు. ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మీ ఆశయాలను వమ్ము చేయకుండా అభివృద్ధి కోసం ముందుండి పని చేస్తానని చెప్పారు. మీ సోదరుడిగా ఆదరించి తనను గెలిపిస్తారని నమ్మకం ఇవ్వాలని ఆకాంక్షించారు. అదేవిధంగా తాండూర్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆశీస్సులు తనపై ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు కార్యకర్తలు, మహిళాలు ఉన్నారు.

## అనూష బాయ్ గెలుపు కోసం కదిలిన అభిమానులు

**వార్డు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను**

**తన భర్త మీ అందరికీ ఆప్తుడు గా ఉన్నాడు**

**అదే నాకు నమ్మకాన్ని కలిగించింది**

**బిఆర్ఎస్ పార్టీ 4వ వార్డు అభ్యర్థి రాథోడ్ అనూష బాయ్**





**తాండూరు ఫిబ్రవరి 4 ప్రజా జ్యోతి :** బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అనూష బాయ్ గెలుపు కోసం 4వ వార్డుకు చెందిన ప్రజలు, పార్టీ కార్యకర్తలు భారీగా తరలించారు. బుధవారం రోజు వార్డు పరిధిలోని పలు ప్రాంతాలలో ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇదివరకు తన భర్త వార్డు కౌన్సిలర్ గా ప్రాతినిధ్యం వహించి అందరి ఆశయాలను నెరవేర్చాలని గుర్తు చేశారు. తను ప్రజల కోసమే ఉంటూ ప్రజల మధ్యనే ఉండి అభివృద్ధి కోసం పాటుపడతానని చెప్పారు. తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఆశీస్సులు తనపైన మెండుగా ఉన్నాయని దీమా వ్యక్తం చేశారు. ఈనెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికలలో నాలుగవ వార్డు ప్రజలందరూ కూడా కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బీమ్ సింగ్, పలుకు కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వం తోనే అభివృద్ధి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి) సామాజిక సమానత్వం ద్వారానే అన్ని వర్గాలు, తద్వారా దేశం అభివృద్ధి చెందుతాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. భగత్ నగర్ లోని ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో 'తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. దివ్యాంగులు, నిరుపేదలందరికీ సమాన అవకాశాలు కల్పించాలని, వృద్ధులకు న్యాయం, సేవ అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. అందరూ



ఐక్యంగా ఉంటూ ఒకరికి ఒకరు సహకరించుకుంటూ సమాజాన్ని గొప్పగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. విద్యార్థులు గొప్ప ఆశయంతో ముందుకు వెళ్లాలని, ముఖ్యంగా బాలికలు ఉన్నత విద్య అభ్యసించి ఉపాధి అవకాశాలతో ఆర్థిక సాధికారత సాధించాలని తెలిపారు.జిల్లా రెవిన్యూ అధికారి బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్ని వర్గాలు అభివృద్ధి చెందినప్పుడే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. సామాజిక న్యాయ దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వసతి గృహాన్ని సందర్శించారు. హాస్టల్లో విద్యార్థుల కోసం అమర్చిన గీజర్, పలు సౌకర్యాలు పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, వసతి గృహ సంక్షేమ అధికారి శ్రీదేవి పాల్గొన్నారు.

# పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

## - బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ గౌడ్

కథలాపూర్, ఫిబ్రవరి 4(ప్రజాజ్యోతి): క్రమశిక్షణతో చదివి పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ గౌడ్ అన్నారు. మండలంలోని అంబారిపేట జడ్పీ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు బుధవారం



ప్యాడ్స్, పెన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న ప్రోత్సాహమే విద్యార్థుల్లో పెద్ద ఉత్సాహాన్ని నింపుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ రావు, గ్రామ సర్పంచ్ లక్ష్మీ గంగరాజం, ఉప సర్పంచ్ సత్యం, జవాజి ఆది రెడ్డి తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అక్షరాస్యత అవగాహనా సాధస్సు

గొల్లపెల్లి ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి) జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల్ నందిపల్లి గ్రామంలో బుధవారం తెలంగాణా గ్రామీణ బ్యాంకు లక్షి పూర్ శాఖ వారి ఆధ్వర్యంలో సాయంత్రం గ్రామ పంచాయతీ ఆవరణలో ఆర్థిక అక్షరశ్యత



ఆవగాహన సదస్సు కార్యక్రమం బ్యాంకు మేనేజర్ నిర్వహించారు గ్రామస్థులకు బ్యాంక్ ఉత్పత్తులు సేవలు నాణ్యమైన ఆర్థిక లేవాదేవి లాగురించి అలవాట్లు మరియు ఆన్లైన్ ప్రపంచంలో పెరిగిన సైబర్ నేరాలపై సమగ్రంగా కల జాతర బృందం తో వివరించారు ఈకార్యక్రమం లో బ్యాంకు మేనేజర్ హరికృష్ణ గ్రామ సర్పంచ్ ఈర్నాల విజయ రాజేశ్వర్ రాజు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఎల్లారెడ్డిపేటలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ .....

ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సాధు వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్షి చెక్కులు పంపిణీ చేశారు. తిమ్మాపూర్ కు చెందిన 20 మంది లబ్ధిదారులను చెక్కు అందజేశారు ఈ కార్యక్రమంలో



వివిధ గ్రామాల సర్పంచులు ,ఉప సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ కార్యకర్తలు మండల తాసిల్దార్ వివిధ గ్రామాల పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు

# ఇక సమరమే... ఉమ్మడి కరీంనగర్‌లో బీజేపీ దూకుడు

## బండి సంజయ్ ప్రచారంతో అభ్యర్థుల్లో పెరిగిన ఉత్సాహం

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 4( ప్రజాజ్యోతి) ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల సమరం తారాస్థాయికి చేరింది. అన్ని పార్టీలు ప్రచారాన్ని ఉద్ధృతం చేసినప్పటికీ, ప్రస్తుతం



రాజకీయ వాతావరణాన్ని పూర్తిగా మార్చేసింది మాత్రం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ దూకుడు వ్యూహమేనని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ముఖ్యంగా కరీంనగర్ కేంద్రంగా బీజేపీ ప్రచార జోరు రోజురోజుకూ పెరుగుతోంది.

ఈ ఎన్నికల్లో బండి సంజయ్ స్పష్టమైన టార్గెట్‌తో ముందుకెళ్తున్నారు.కరీంనగర్, సిరిసిల్ల వేములవాడ జమ్మికుంట పై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇటు రాష్ట్ర ప్రభుత్వం పై మాటల యుద్ధం చేస్తూనే కేంద్ర ప్రభుత్వ పథకాల పై ప్రజలకు, వివరిస్తున్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి ని వివరిస్తున్నారు. మున్సిపాలిటీలను బీజేపీ ఖాతాలో వేసుకోవడమే లక్ష్యంగా వివిధ ప్రాంతాల్లో తన ప్రచార శైలిని మార్చుతున్నారు. ప్రతి పట్టణంలో స్థానిక సమస్యలు, ప్రజల అసంతృప్తిని ఆధారంగా చేసుకుని ప్రసంగాలు, స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్, కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తున్నారు.ప్రతి




వార్డులో బీజేపీ బలం, ప్రత్యర్థి పార్టీల స్థితి, ప్రజాభిప్రాయం వంటి అంశాలపై ఫీడ్‌బ్యాక్ తెప్పించుకుంటూ వ్యూహం మార్చుకుంటున్నారు. ఎక్కడ బలం ఉందో అక్కడ దూకుడు పెంచడం, ఎక్కడ లోపం ఉందో అక్కడ స్థానిక నాయకత్వాన్ని రంగంలోకి దింపడం బండి స్టైల్‌గా మారింది.బండి సంజయ్ ప్రచారంలో ప్రధాన ఆయుధం కేంద్రం నిధులు ఇస్తోంది... రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటోంది" అనే వాదన ప్రజలకు స్పష్టంగా వివరిస్తున్నారు.గతంలో కరీంనగర్ కార్పొరేషన్ లో 13 సీట్లు గెలుచుకున్న బి జె పి ఈ సారి మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవాలని బండి సంజయ్ వ్యూహాన్ని రచిస్తున్నారు. రోజు స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లు పెడుతున్నారు. కె టి ఆర్ నియోజకవర్గ మైన సిరిసిల్ల కె టి ఆర్ పై విమర్శల వర్షం కురిపించారు. కేంద్ర పథకాలు, ఆర్థిక సంఘాల నిధులు, అమృత్, స్వనిధి వంటి స్కీమ్ ల ను ప్రజలకు గుర్తు చేస్తూ, కాంగ్రెస్–బీఆర్ఎస్ పాలనలో మున్సిపాలిటీలకు జరిగిన అన్యాయాన్ని ఎత్తిచూపుతున్నారు. ఇది ముఖ్యంగా పట్టణ ఓటర్లలో ప్రభావం చూపుతోందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. బండి సంజయ్ స్వయంగా రంగంలోకి దిగడంతో బీజేపీ అభ్యర్థులు, కార్యకర్తల్లో ఉత్సాహం రెట్టింపు అయింది. ఏది ఏమైనా కేంద్ర మంత్రి బండి సంజయ్ పోరాటం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మున్సిపల్ చైర్మన్ పీఠాలను, కరీంనగర్ మేయర్ పీఠా న్ని బి జె పి కైవసం చేసుకుంటుందో వేచి చూడాల్సిందే.

# డిజిటల్ మాయలో బాల్యం

- తల్లిదండ్రుల నిర్లక్ష్యమే శాపమా?

- డబ్బుపై మమకారం.... పిల్లలపై నిర్లక్ష్యం?

మల్యాల,ఫిబ్రవరి 6,ప్రజా జ్యోతి: డిజిటల్ మాయలో బాల్యం....తల్లిదండ్రుల నిర్లక్ష్యమే శాపంగా మారిందా? యాంత్రిక జీవనంలో తల్లిదండ్రులు కూడా యంత్రాలల పిల్లల ముందు మెదులుతున్నారా? నేటి తరం పిల్లల చేతిలో బొమ్మలకు బదులు స్మార్ట్‌ఫోన్లు కనిపిస్తున్నాయి. అన్నం తినాలన్నా, ఏడవకుండా ఉండాలన్నా తల్లిదండ్రులు పిల్లలకు 'డిజిటల్ డోస్' అలవాటు చేస్తున్నారు. అది కాస్తా ఇప్పుడు 'స్క్రీన్ అడిక్షన్'గా మారి పసిప్రాయంలోనే వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తోంది. పసిప్రా



యంలోనే అరచేతిలో ఫోన్ పట్టిన పిల్లలు ఆర్టిజం అనే మందు లేని వ్యాధి బారిన పడి మందబుద్ధి,మాటలు రాని పిల్లలుగా,పెద్దలు చెబితే వినని వ్యాధిగ్రస్తులుగా మారుతున్నారు.సోషల్ కనెక్టివిటీ, సామాజిక స్పృహ, వ్యక్తిత్వ వికాసం పిల్లలకు లభించేలా చేయడమే దీనికి పరిష్కారం మార్గమని వైద్యులు సూచిస్తున్నారు.

– డబ్బుపై మమకారం.. పిల్లలపై నిర్లక్ష్యం?

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో తల్లిదండ్రులు ఆర్థికంగా స్థిరపడాలనే తాపత్రయంలో పిల్లలకు నాణ్యమైన సమయాన్ని ( పిల్లలతో గడిపే సమయం) కేటాయించలేకపోతున్నారు. పిల్లల భవిష్యత్తు కోసం ఆస్తిపాస్తులు కూడబెట్టాలనే ఆరాటంలో, అసలైన భవిష్యత్తు అయిన పిల్లల మానసిక వికాసాన్ని గాలికొదిలేస్తున్నారు. ఖరీదైన గ్యాడ్జెట్లు కొనిస్తే తమ బాధ్యత తీరిపోయిందని భావించడం పెద్ద తప్పిదమని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

– దూరమవుతున్న ఆటలు.. పెరుగుతున్న రోగాలు



ఒకప్పుడు వీధుల్లో ఆడుకునే ఆటలు, నలుగురితో కలిసే సామాజిక స్పృహ పిల్లల్లో ఉండేవి. కానీ ఇప్పుడు శారీరక మానసిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. వ్యాయామం లేకపోవడంతో చిన్న వయసులోనే ఊబకాయం , కంటి సమస్యలు, వెన్నునొప్పి వంటివి వస్తున్నాయి. మానసిక పరిణామాలు ఒంటరితనం, చిరాకు, ఏకాగ్రత లోపించడం మరియు హింసాత్మక ప్రవృత్తి పెరుగుతోంది. ఈ యాంత్రిక యుగంలో మనిషి రోబో గా పనిచేస్తూ బంధాలు బంధుత్వాలు కనుమరుగయ్యే స్థితికి తీసుకువస్తున్నారు. ఖర్చులు పెరిగిపోవడంతో ఉమ్మడి కుటుంబంతో సంబంధాలు తెంచుకుంటూ ఏకాకులుగా మిగిలి యాంత్రిక జీవితాన్ని కొనసాగిస్తున్నారు. దీనివల్ల తల్లిదండ్రులతో కబుర్లు చెప్పడం, తాతయ్య–నానమ్మల కథలు వినడం వంటివి తగ్గిపోవడంతో పిల్లలు ఎమోషనల్ బాండింగ్‌కు దూరమవుతున్నారు.

– పరిష్కారం ఏమిటి? నిపుణుల సూచనలు

పిల్లలను ఈ డిజిటల్ వ్యసనం నుండి బయటపడేయడానికి మార్గం ఒక్కటే.. అది తల్లిదండ్రుల సమయం పిల్లల కోసం కేటాయించడమే. శుభకార్యాలకు పిల్లల్ని తీసుకువెళ్లి బంధాలను బంధుత్వాలపై ఆసక్తి కలిగేలా ప్రయత్నించాలి. దేవాలయాలు వివిధ స్థలాల యాత్రలను చేస్తూ మానవ వైవిధ్య జీవితాన్ని వారికి కళ్ళకు కట్టినట్టు చూపించాలి. ఆధ్యాత్మిక చింతన వైపు నడిపించాలి.డిజిటల్ ఫ్రీ జోన్ ఇంట్లో భోజనం చేసేటప్పుడు, పడుకునే ముందు ఫోన్లకు దూరంగా ఉండాలి.

ఆటలకు ప్రాధాన్యత ఇస్తూ పిల్లలను బయటి ఆటల వైపు ప్రోత్సహించాలి. వారితో కలిసి తల్లిదండ్రులు కూడా ఆటలాడాలి. పిల్లలు చదువుతున్న పాఠశాలలో వారి యొక్క మానసిక పరిస్థితి ఎలా ఉందని తోటి విద్యార్థులతో తమ పిల్లలు ఎలా నడుచుకుంటున్నారో ? పిల్లల ఉపాధ్యాయులతో తల్లిదండ్రులు చర్చించాలి. పాఠశాలలో చదువే కాకుండా క్రీడలపై వారికి ఆసక్తి ఉన్న అంశంపై ఉత్తీర్ణత పొందేందుకు ఉపాధ్యాయులు సహకరించేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలి. తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయులదే పిల్లల జీవితంలో కీ రోల్ అవుతుంది. పాఠశాలకు పంపించామని చేతులు దులుపు కోకుండా పాఠశాలలో జరిగిన ఆక్టివిటీస్ గురించి సాయంత్రం సమయంలో పిల్లలతో తల్లిదండ్రులు చర్చించాలి. చాలా మట్టుకు పిల్లలు తల్లిదండ్రులను అనుకరిస్తారు. కాబట్టి పిల్లలకు రోల్ మోడల్ ఉంటూ ముందుగా తల్లిదండ్రులు ఫోన్ వాడకాన్ని తగ్గించి పిల్లలకు ఆదర్శంగా నిలవాలి. పిల్లలకు మనం ఇచ్చే అతిపెద్ద ఆస్తి 'సమయం'. డిజిటల్ స్క్రీన్ల కంటే అమ్మ ఒడి, నాన్న తోడు మిన్న అని పిల్లలు గుర్తించేలా చేయాల్సిన బాధ్యత పెద్దలదే. లేదంటే రేపటి తరం కేవలం యంత్రాల మధ్య పెరిగే యంత్రాలుగానే మిగిలిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ఆదరించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

## కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి

## కాంగ్రెస్ 6 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి భాకం సాయికిరణ్

సుల్తానాబాద్ ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి) మున్సిపల్ ఎన్నికల్లో ఆరవ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ ఆరవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి భాకం సాయికిరణ్ స్పష్టం చేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆశీస్సులతో సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని కోరుతూ బుధవారం ఆరవ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాకం సాయికిరణ్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారంతో పాటు కాలనీని సమగ్రంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల ఆదరణతో గెలుపొందితే ఆరవ వార్డును ఉత్తమ వార్డుగా తీర్చిదిద్దుతానన్నారు. ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దుగ్యాల సంతోష్ రావు మాట్లాడుతూ.. యువకుడిగా, విద్యావంతుడిగా



ప్రజాసేవ చేయాలన్న సంకల్పంతో ముందుకు వస్తున్న భాకం సాయికిరణ్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు. చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఇంటింటా ప్రచారంలో మహిళలు, వృద్ధులు, యువతను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో న్యాతరి దేవేందర్, ఆరేపల్లి కిరణ్, ఆరేపల్లి హేమన్ రాజు, ఆరేపల్లి సోహన్ రాజు, కోట సమ్మయ్య, కోట శ్రీనివాస్, న్యాతరి దుర్గయ్య, ఓగుల రాజేందర్, గాదే సంపత్ రెడ్డి, కప్పల ప్రవీణ్, న్యాతరి శంకర్, కల్వల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రుక్మాపూర్ లో టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేయాలి

చొప్పదండి ,ఫిబ్రవరి 4 ( ప్రజా జ్యోతి): చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలో టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేయాలని జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి వల్లాల కృష్ణ హరి బుధవారం చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కు ఇచ్చిన వినతి పత్రం లో కోరారు. జిల్లాలోని కొన్ని వేల పద్మశాలి కుటుంబాలు చేనేత, పవర్లూమ్ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని పేర్కొన్నారు. 50 సంవత్సరాలు దాటిన చేనేత కార్మికులకు పింఛన్ ఇప్పించాలని, ఇందిరమ్మ చీరలు తయారు చేయడానికి ఆర్డర్లు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. రుక్మాపూర్ లో టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేస్తే చొప్పదండి, గర్శకుర్తి, చామనపల్లి తదితర గ్రామాలకు చెందిన పద్మశాలి కుటుంబాలు జీవనోపాధి పొందుతాయని తెలిపారు.



# జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో 3డీ ప్రింటింగ్ వర్క్‌షాప్

కొడిమ్యాల,ఫిబ్రవరి 04,(ప్రజాజ్యోతి): మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో 3డీ ప్రింటింగ్,అడిటివ్ మాన్యుఫ్యాక్చరింగ్‌పై ఒక రోజు హ్యాండ్స్–ఆన్ వర్క్‌షాప్ నిర్వహించారు.జేఎన్టీయూహెచ్ టిబిఐ ఆధ్వర్యంలో







జరిగిన ఈ కార్యక్రమంలో సీఈఓ మిస్టర్ రాకేష్ 3డీ ప్రింటింగ్ ప్రాముఖ్యత,పరిశ్రమల్లో దాని వినియోగం,భవిష్యత్ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బీటెక్ ఎంఈ,ఈఈఈ విద్యార్థులు పాల్గొని ప్రాక్టికల్స్‌లో 3డీ మోడళ్లను తయారు చేశారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. నర్సింహ,వైస్ ప్రిన్సిపాల్ డా. శ్రీనివాస్,విభాగాధిపతులు,అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.

# 15వ వార్డులో కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

## చేతి గుర్తుకు ఓటేసి గెలిపించండి: గాదాస్ మంజుల రవీందర్

సుల్తానాబాద్ ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి) రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 15వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గాదాస్ మంజుల–రవీందర్ బుధవారం వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చేతి గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు.



అవకాశం ఇస్తే అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేస్తూ వార్డును సమగ్రంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆశీర్వాదం, సహకారంతో 15వ వార్డులో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తానని తెలిపారు. గతంలో రెండు సార్లు ఓడిపోయినప్పటికీ ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని ఆమె తెలిపారు. ఈసారి ప్రజల మద్దతుతో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి పనులు నిరంతరంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బొప్పాపూర్ విద్యార్థుల చేత నమూనా పార్లమెంట్.....

ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 4( ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ ప్రభుత్వ పీఎం శ్రీ పాఠశాలలో బుధవారం రోజున పదవ తరగతి విద్యార్థుల చేత





నమూనా పార్లమెంట్ను నిర్వహించి ఆసక్తికర చర్చ కొనసాగించారు. పార్లమెంట్లో జరిగే విధంగా కళ్ళ కట్టే విధంగా బడ్జెట్ చర్చ, ప్రశ్నోత్తరాల సమయం ,0 వార్ పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చే విధంగా ఉపాధ్యాయుల పర్యవేక్షణలో నిర్వహించారు ఆసక్తికరంగా తిలకించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు మాలతి ,సోషల్ ఉపాధ్యాయులచే మంజుల ,పద్మ పర్యవేక్షణ నిర్వహించారు.

# నాగారం అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రసన్న

కోనరావుపేట: ఫిబ్రవరి.04(ప్రజా జ్యోతి) కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రసన్న కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు చిన్నారులు అన్నం తినే ఈ పవిత్ర సందర్భాన్ని తల్లితండ్రులు ఆనందంగా జరుపుకున్నారు అలాగే సర్పంచ్ అప్పల నాగభూషణం,ఆధ్వర్యంలో చిన్నారులకు బాలామృతం కోడిగుడ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ తీగల అంజలి,ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వార్డు సభ్యులు రమేష్,ప్రశాంత్, లక్ష్మణ్, రామచంద్రం, అంగన్వాడి ఆయా తల్లులు పాల్గొన్నారు



# అత్యున్నత న్యాయస్థానాల తీర్పుల్లో భద్రాద్రి వాసి పరిశోధనకు గౌరవం

– హర్షం వ్యక్తం చేసిన బార్ ప్రెసిడెంట్ కోట దేవదానం



భద్రాచలం ,ఫిబ్రవరి 4,ప్రజాజ్యోతి :మెట్‌పల్లి సీనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహిస్తున్న నాగేశ్వరరావు చేసిన న్యాయ పరిశోధనకు అత్యున్నత న్యాయస్థానాల నుంచి గుర్తింపు లభించడం భద్రాద్రి వాసిగా అరుదైన గౌరవమని భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోట దేవదానం అన్నారు. ఇటీవల సుప్రీంకోర్టు ,అలహాబాద్ హైకోర్టు వెలువరించిన కీలక తీర్పుల్లో ఆయన న్యాయ పరిశోధనను ఉదాహరణగా ప్రస్తావించడం భద్రాచలం ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు. పోలీసుల తదుపరి విచారణలో పాటించాల్సిన చట్టపరమైన విధానాలపై నాగేశ్వరరావు చేసిన లోతైన న్యాయ అధ్యయనాన్ని గుర్తించి, అత్యున్నత న్యాయస్థానాలు తమ తీర్పుల్లో ప్రస్తావించడం న్యాయవ్యవస్థలో విశేషమైన విషయమని తెలిపారు. ఇది న్యాయ పరిశోధనకు ఉన్న ప్రాముఖ్యతను మరింత స్పష్టం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కోట దేవదానం మాట్లాడుతూ, నాగేశ్వరరావు మంథని ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా పనిచేసిన సమయంలో పోలీసుల విచారణలో చట్టపరమైన మార్గదర్శకాలపై రూపొందించిన న్యాయ పరిశోధన అంశాలను సుప్రీంకోర్టు, అలహాబాద్ హైకోర్టులు తమ తీర్పుల్లో ఉదహరించడం న్యాయవ్యవస్థకు గర్వకారణమని అన్నారు. ఇది యువ న్యాయమూర్తులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. అలాగే భద్రాచలం వాసి అయిన నాగేశ్వరరావు న్యాయ పరిశోధనకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం జిల్లాకు ప్రతిష్టను మరింత పెంచిందని భద్రాచలం న్యాయవాదులు పేర్కొన్నారు . భవిష్యత్తులో కూడా మరిన్ని న్యాయ పరిశోధనలతో న్యాయవ్యవస్థకు సేవలందించాలని ఆకాంక్షించారు.

# సేవలో ఉన్న ఉపాధ్యాయులకు అర్హత పరీక్ష విధింపు అన్యాయం

– ఢిల్లీ ముట్టడికి పిలుపు



భద్రాచలం ,ఫిబ్రవరి 4,ప్రజాజ్యోతి :సేవలో ఉన్న ఉపాధ్యాయులకు అర్హత పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, భారతదేశ వ్యాప్తంగా ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 5, 2026న నిర్వహించనున్న ఢిల్లీ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను నరసాపురంలోని ఎస్.ఎన్.ఏ.ఎం. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ పోస్టర్‌ను ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర సహాయ అధ్యక్షులు కారంపూడి దశమ్ బాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల ప్రధాన కార్యదర్శి బి. మల్లికార్జున రావు, ఎన్. మధుసూదన్ రావు, జీవివి. స్వామి, రాంజీ, వెంకటరావు, సాయి కుమారి, పాఠశాల బాధ్యత వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు కృష్ణ, అనిల్ కుమార్, బొర్రయ్య, చుక్కా శ్రీనివాస రావు, పి. విజయబాబు, రమేష్ చంద్ర తిరుపతి రావు, చిలకమర్రి శ్రీనివాస రావు, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, సేవలో ఉన్న ఉపాధ్యాయులకు మళ్లీ అర్హత పరీక్ష విధించడం ఉపాధ్యాయ వృత్తికి అవమానమని పేర్కొంటూ, ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. తమ న్యాయమైన డిమాండ్ సాధన కోసం దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు ఐక్యంగా పోరాటానికి సిద్ధంగా ఉన్నారని వారు స్పష్టం చేశారు

# మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా మాత్రమే రెపరెపలాడాలి: ఎమ్మెల్యే రాగమయి

– బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి 50 కుటుంబాలు





సత్తుపల్లి ఫిబ్రవరి03(ప్రజా జ్యోతి) మున్సిపాలిటీ పై అన్ని వార్డులు అత్యధిక మెజారిటీతో గెలిచి కాంగ్రెస్ జెండా మాత్రమే రెపరెపలాడాలని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం 14వ వార్డులోని పింగళి సామేలు నామినేషన్ దాఖలు చేయటంతో,అవార్డు నుండి 50 కుటుంబాలు బి.ఆర్.ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి ఆమె సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ జెండా వేసి ఆమె పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తక్కువ కాలంలోనే ప్రతి ఒక్కరికి లబ్ది అందిందని, వార్డు జనరల్ అయినా గాని మీలో ఒక్కడు,మీ అందరి మనిషి,మీరు కోరుకున్న వ్యక్తికి కాంగ్రెస్ టికెట్ ఇచ్చామని,గెలిపించే బాధ్యత మీదనే వారికి తెలియజేశారు. మన మనిషి అంటూ ఉంటే అభివృద్ధికి డోకా ఉండదని, ఆయనను హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. మమ్మల్ని నమ్మి మీరు ఎమ్మెల్యేగా గెలిపించినందుకు,మీకు 37 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని, సోలార్ లైట్లు,బీటీ రోడ్లు, సిసి రోడ్లు నిర్మించామని, గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మున్సిపాలిటీ ఏర్పడినప్పుడు పారిశుద్ధ్య కార్మికులు ఉద్యోగులుగా మీరే ఉన్నారని, ఇప్పటికి మిమ్మల్ని ఉంచుతు న్నామని,ఒక కమిట్మెంట్తో మేము ఉంటామని మా వలన ఎవరైనా లబ్ది పొందాలే కానీ నష్టం జరగకూడదని వివరించారు. గాంధీనగర్ డాక్టర్ మట్టా ఆరోగ్యం గారితో ఎన్నో సంబంధాలు ఉన్నాయని,మా హాస్పిటల్ లో మీరందరూ వైద్యం చేపించుకున్నారని బంధాలను గుర్తు చేశారు. నిరుపేదలకు ఇంటి స్థలాలు కావాలని తెలియజేయగా పక్కన ఉన్న 16 ఎకరాలను మనమే కొనుగోలు చేసి, ఫారెస్ట్ అధికారులకు వేరే స్థలాన్ని చూపిద్దామని, అంతే కాకుండా పాత ఎన్టీఆర్ కెనాల్ పూడ్చివేసి నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇల్లు నిర్మించే బాధ్యత మనదేనని అన్నారు. మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 200 రేషన్ కార్డులు,సన్న బియ్యం అందించామని, త్వరలో మీ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని వివరించారు. ప్రతి ఓటరు ఆలోచించి కచ్చితంగా అభివృద్ధి చెందే పార్టీకి ఓటు వేయాలని, కాంగ్రెస్ ప్యానెల్ మాత్రమే గెలవాలని,ఎందుకంటే అభివృద్ధికి ఆటంకం ఉండదని,ఇప్పటికే అభివృద్ధి చేశామని ముందు ముందు ఇంకా సత్తుపల్లి రూపు రేఖలను మార్చే విధంగా అభివృద్ధి చేసి చూపిస్తామని, మన మనుషులు కాబట్టి మన ఇష్టాను రీతిగా అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. అదేవిధంగా హనుమాన్ నగర్ లో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో పూజల నిర్వహించి హనుమాన్ నగర్లో ప్రచారం ప్రారంభించారు. బి.ఆర్.ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వచ్చిన వారిలో ఐ కృష్ణ, వీర్ల కళ్యాణ్,ఐ శ్రీను,జొన్నలగడ్డ రమేష్,జీవన్ కుమార్, రహమతుల్లా, బాలకృష్ణ, మడికే ప్రసాద్,చిల్లపల్లి బాలకృష్ణ, కంచపూడి రమేష్,మహిళలు కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలకు బీరువా వితరణ చేసిన మధుబాబు



సత్తుపల్లి ఫిబ్రవరి04(ప్రజా జ్యోతి) మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల పాత హరిజనవాడ ప్రాథమిక పాఠశాల బీరువా అవసరం ఉండటంతో, గమనించిన మాజీ వైస్ ఎంపీపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) బుధవారం బీరువాను వితరణగా యూత్ సభ్యులు పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా మధు బాబు మాట్లాడుతూ పాఠశాలకు అండగా ఉంటానని, గతంలో కూడా చిన్నారులకు నోట్ బుక్స్ పంపిణీ చేశానని, తల్లిదండ్రులు తమ పిల్లలను విధిగా చదివించి, ఉన్నత శిఖరాలకు చేరుకునే విధంగా తోడ్పాటు ఇవ్వాలని అన్నారు. గంగారం గ్రామానికి అండగా మేమున్నామని,ఎవరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా అందరికీ తోడుగా ఉంటామని తెలియజేశారు.

# అతివేగానికి అదుపు..ఆ నలుగురు..

– వారుండగా ట్రా"ఫికర్ " అడుగడుగునా అంకితభావం..

**మితిమీరిన వేగానికి కళ్లెం వేసి, అలుపెరగని విధులతో ప్రమాదాల నివారణకై పరితపిస్తూ అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న ఆ నలుగురు రక్షక భటులు అందరి మన్ననలు పొందుతూ భద్రాద్రి ట్రాఫిక్‌కు దిశానిర్దేశంగా మారారు. ఉన్నతాధికారుల మార్గదర్శకాలను నలుమూలలా అమలు చేస్తూ వారు నిర్వహిస్తున్న విధులు వాహనదారుల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయి. భద్రాచలం ట్రాఫిక్‌లో విధులు నిర్వహిస్తున్న ఆ నలుగురు రక్షక భటుల అంకితభావంపై ప్రజాజ్యోతి అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది.**










భద్రాచలం, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి): దినదినాభివృద్ధి చెందుతున్న పట్టణం భద్రాచలం. శ్రీరాముడి ఆశీస్సులతో పెరుగుతున్న భక్తుల రద్దీ భద్రాచలాన్ని నిండు కుండలా మారుస్తున్నప్పటికీ, అదే స్థాయిలో ట్రాఫిక్ సమస్య కూడా పెరుగుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో భద్రాచలం ట్రాఫిక్ పోలీసులు చేపడుతున్న అంకితభావ విధులు రోడ్డు ప్రమాదాల నివారణలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.గతంలో ట్రాఫిక్ నియంత్రణలో పనిచేసిన యస్ఐలు అబ్బయ్య, సురేష్‌ల పనితీరుకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రస్తుత బాధ్యతల్లో ఉన్న యస్ఐ తిరుపతి రావు పర్యవేక్షణలో పనిచేస్తున్న ఆ నలుగురు రక్షక భటులు భద్రాద్రి ట్రాఫిక్ అదుపుకు కేంద్రబిందువుగా మారారు. ఏజెన్సీ మండలాల నుంచి ప్రతిరోజూ వచ్చే వాహనాల రాకపోకలపై ప్రత్యేక దృష్టి సారించి ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు వారు చేస్తున్న ప్రయత్నాలు విశేషంగా నిలుస్తున్నాయి.భద్రాచలంలోని ప్రధాన కూడళ్లైన అంబేద్కర్ సెంటర్, యూబీ రోడ్, మార్కెట్ సెంటర్, ఫారెస్ట్ చెక్‌పోస్ట్, బస్టాండ్ సెంటర్‌లలో విధులు నిర్వహిస్తున్న చవ్వాకుల రాంబాబు, ముత్యాల రమేష్‌లతో పాటు ఏఎస్ఐ మోతుకూరి శంకర్, హెడ్ కానిస్టేబుల్ షేక్ అబ్దుల్ షమీన్‌లు పారదర్శక విధులతో ప్రమాదాల నివారణకు చిరునామాగా మారారు.గతంతో పోలిస్తే కఠినమైన ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లేని ఎందరో మన్యం వాసులు ప్రతిరోజూ పట్టణానికి వచ్చి వెళ్తుంటారు. ఈ క్రమంలో శిరస్త్రాణం ధరించని వాహనదారులను, అతివేగంగా వాహనాలు నడిపే యువతను గుర్తించి ముందస్తుగా అవగాహన కల్పిస్తూ, అవసరమైతే జరిమానాలు విధిస్తూ ట్రాఫిక్ నియంత్రణలో ముందు వరుసలో నిలుస్తున్నారు.ప్రధానంగా రామాలయానికి వచ్చే భక్తుల్లో వృద్ధులు, వికలాంగులు అధికంగా ఉండటంతో వారు రహదారులు దాటే సమయంలో ప్రమాదాలు జరగకుండా ప్రధాన కూడళ్లలో వీరు నిర్వహిస్తున్న విధులు అందరి ప్రశంసలను పొందుతున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు మండు ఎండ అయినా, గాలి--వాన అయినా, పెను తుఫాన్ అయినా పట్టించుకోకుండా నిలబడి విధులు నిర్వహిస్తున్న ఆ రక్షక భటుల కృషితో ప్రమాదాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి.

**కష్టాన్ని మరిచి... అవగాహన పెంచుతూ..**

పోలీస్ స్టేషన్‌లో విధుల నిర్వహణ కంటే ట్రాఫిక్ విధులు మరింత కష్టతరంగా మారాయని ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిలబడి, వాతావరణ కాలుష్యాన్ని సైతం తట్టుకుంటూ వారు చేస్తున్న విధుల్లో ఆత్మసంతృప్తి కనిపిస్తుందని తెలిపారు. ప్రారంభ దశలో వాహనదారుల అవగాహన లోపంతో ప్రమాదాలు ఎక్కువగా జరిగేవని, ప్రస్తుతం ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు.చవ్వాకుల రాంబాబు 1995 బ్యాచ్‌కు చెందినవారు. ప్రథమ పోస్టింగ్ భద్రాచలమే. అప్పటి నుంచి వివిధ పోలీస్ స్టేషన్లలో పనిచేసి ప్రస్తుతం ట్రాఫిక్ విభాగంలో అలుపెరగని విధులు నిర్వహిస్తున్నారు. ముత్యాల రమేష్ 2010 బ్యాచ్‌కు చెందినవారు. మోతుగూడెంలో తొలి పోస్టింగ్ పొందిన ఆయన వివిధ స్టేషన్లలో పనిచేసి ప్రస్తుతం భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ట్రాఫిక్ నియంత్రణకు తనదైన ముద్ర వేస్తున్నారు.ఏఎస్ఐ మోతుకూరి శంకర్ 1989 బ్యాచ్‌కు చెందినవారు. ప్రథమ పోస్టింగ్ నుంచి వివిధ పోలీస్ స్టేషన్లలో అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం భద్రాద్రి ట్రాఫిక్‌లో చిరునవ్వే చిరునామాగా కొనసాగుతున్నారు. హెడ్ కానిస్టేబుల్ షేక్ అబ్దుల్ షమీన్ ఖమ్మంలో తొలి పోస్టింగ్‌తో విధులు ప్రారంభించి, వివిధ స్టేషన్లలో పనిచేసి ప్రస్తుతం భద్రాచలం ట్రాఫిక్ ప్రమాదాల నివారణకు తన వంతు కృషి చేస్తున్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ, కుటుంబ సభ్యులకు దూరంగా ఉండాల్సి వచ్చినా, వారు చేస్తున్న అంకితభావ విధులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయి. యస్ఐ తిరుపతి రావు ఆదేశాలతో ప్రతిరోజూ విధులు నిర్వహిస్తున్న ఈ రక్షక భటులు భద్రాద్రి వాహనదారుల రక్షణ కోసం ఆ నలుగురుగా నిలువెత్తు రక్షకులుగా నిలుస్తున్నారు.

# మూడో రోజుకు చేరిన లా కళాశాల రిలే దీక్షలు



భద్రాచలం, ఫిబ్రవరి 4,ప్రజాజ్యోతి : భద్రాచలం ఐటీడీఏ ధర్నా చౌక్‌లో లా కళాశాల ఏర్పాటు సహా పలు డిమాండ్లతో చేపట్టిన రిలే దీక్షలు మూడో రోజుకు చేరాయి. ఈ దీక్షా శిబిరాన్ని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు ఉపాయం సత్యనారాయణ సందర్శించి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భద్రాచలం కేంద్రంగా మధ్యభారత ప్రాంతానికి న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని, అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు మరియు గిరిజనులకు సంబంధించి ట్రైబల్ ఇండియా--1874 షెడ్యూల్డ్ జిల్లా చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమర్థంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే, వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంతాల్లోని కళాశాలల్లో ఎంబీబీఎస్‌తో పాటు బీయూఎంఎస్ (యునాని) విద్యను కూడా ప్రాథమిక వైద్య విద్యగా ప్రారంభించేలా ప్రభుత్వం ఐటీడీఏలకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతం షెడ్యూల్డ్ డిస్ట్రిక్ట్ యాక్ట్--1874 పరిధిలోకి వస్తుందని గుర్తు చేస్తూ, ఆదిమ జాతుల ప్రాంతాల్లో అటవీ సంపద, సహజ వనరుల పరిరక్షణ కోసం మద్రాస్ ప్రెసిడెన్సీ ఆయుర్వేదిక్ సొసైటీ తరహాలో ఒక ప్రత్యేక సొసైటీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఆ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ స్థలాల్లో వనమూలికల సాగు కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ప్రస్తుత కాలంలో ఆదిమ జాతులు వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో, అటవీ సంపదను వారి ఆరోగ్యానికి ఉపయోగపడేలా ప్రయోగాత్మకంగా వినియోగించే అంశంపై అధ్యయనం చేయాలని, ఇందుకోసం భద్రాచలం కేంద్రంగా ఆయుర్వేదిక్ సొసైటీ పనిచేయడానికి ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. అదేవిధంగా ఎంబీబీఎస్, బీయూఎంఎస్, యునాని, న్యాయ విద్యా కోర్సులపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.మూడో రోజు రిలే దీక్షలకు లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ పూర్తి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కన్వీనర్ సొండే వీరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ వరప్రసాద్, సున్నం సుబ్బయ్య, పాయం సన్యాసి, కల్తీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో ఆదర్శంగా నిలుస్తున్న బాల్యమిత్ర బృందం

– సేవా కార్యక్రమాలకు హృదయపూర్వక అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



భద్రాచలం,ఫిబ్రవరి 4,ప్రజాజ్యోతి : సామాజిక బాధ్యతతో నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతున్న బాల్యమిత్ర బృందం సభ్యులకు భద్రాచలం శాసనసభ్యుడు డా. తెల్లం వెంకట్రావు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక శాఖ గ్రంథాలయానికి బాల్యమిత్ర బృందం పూర్వ విద్యార్థులు రీడింగ్ టేబుల్స్, ఫ్యాన్స్‌ను ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఎమ్మెల్యే డా. వెంకట్రావు, నన్నపనేని (కొర్రాజుల గుట్ట) పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు కలిసి బాల్యమిత్ర బృందంగా ఏర్పడి, తాము చదువుకున్న పాఠశాల గ్రంథాలయానికి అవసరమైన పుస్తకాలు, ఫర్నిచర్ అందించడం, సహ విద్యార్థుల్లో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం చేయడం వంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని ప్రశంసించారు.గత ఐదు సంవత్సరాలుగా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరుకళ్యాణానికి విచ్చేసే భక్తుల దాహార్తి తీర్చేందుకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేయడం వంటి సేవలు చేపడుతూనే, ఈరోజు శాఖ గ్రంథాలయానికి చదువుకోడానికి అనువైన బల్లలు, ఫ్యాన్స్ అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. చదువే మనిషి అభ్యున్నతికి ప్రధాన ఆధారమని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఊరికి తమవంతు సహాయం చేయడం అలవాటుగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనెం కృష్ణదొర, టౌన్ ఎస్ఐ రామకృష్ణ, రమాకాంత్, భీమవరపు వెంకటరెడ్డి, లకావత్ వెంకటేశ్వర్లు, రామకృష్ణ, పడిసిరి శ్రీనివాస్, గ్రీన్ భద్రాద్రి ట్రస్ట్ మాజీ అధ్యక్షుడు లయన్ డా. గోళ్ళ భూపతిరావు, లయన్ నాగ సూర్యనారాయణ, లైబ్రేరియన్ జానీ, పూర్వ విద్యార్థులు కామిశెట్టి కృష్ణార్జునరావు, మల్లాడ శ్రీధర్, కప్పెర శ్రీను, ఖాదర్ బాషా, అడ్డాల నారాయణస్వామి, చేకూరి రామ్మోహన్ రావు, ఆనంద్ పాల్, పూసం బాపనయ్య, మాధవరావు, దారా మహేశ్వరరావు, అలాగే గ్రంథాలయంలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో త్వరలో గిరి మార్ట్ ప్రారంభం

– గిరిజనులు, ఎస్‌హెచ్‌జీ మహిళల ఉత్పత్తులు నేరుగా సేకరించాలి – ఐటీడీఏ ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్



భద్రాచలం,ఫిబ్రవరి 4,ప్రజాజ్యోతి : ఆదివాసీ గిరిజనులు మరియు ప్రజల సౌకర్యార్థం, ఐటీడీఏ పీఓ బి. రాహుల్ ప్రత్యేక శ్రద్ధతో భద్రాచలం పట్టణంలోని గిరి బజార్‌లో గిరి మార్ట్‌ను త్వరలో ప్రారంభించనున్నట్లు ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ తెలిపారు. ఇందుకోసం సంబంధిత అధికారులు, జీసీసీ సేల్స్‌మెన్ సహకారంతో గిరిజనులు మరియు ఎస్‌హెచ్‌జీ గ్రూప్ మహిళలు తయారు చేస్తున్న వివిధ రకాల గృహ అవసర వస్తువులను సేకరించాలని ఆయన సూచించారు. బుధవారం తన ఛాంబర్ నుంచి టెలికాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత ఐటీడీఏ స్పెషల్ ఆఫీసర్లు, జీసీసీ మేనేజర్లు, ఏపీఎంలు, డీపీఎంలు, సేల్స్‌మెన్‌లతో మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గృహ అవసరాలకు ఉపయోగపడే సేంద్రీయ విధానాలతో తయారైన ఆహార పదార్థాలను మండలాల వారీగా సేకరించాలని సూచించారు. గిరిజన రైతుల వద్ద లభించే బియ్యం, మక్కజొన్నలు, జొన్నలు, రాగులు, సజ్జలు, తదితర ధాన్యాలు, అలాగే మహిళలు తయారు చేసే పచ్చళ్లు, ఇప్పపువ్వు లడ్డూలు, కరక్కాయ పౌడర్, కరక్కాయలు, తేనె, కారం, పసుపు, తృణధాన్యాలు తదితర ఉత్పత్తులు మధ్య దళారుల చేతుల్లోకి వెళ్లకుండా నేరుగా గిరి మార్ట్‌కు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సంబంధిత స్పెషల్ ఆఫీసర్లు, ఐకెపి ఏపీఎంలు, జీసీసీ మేనేజర్లు, సేల్స్‌మెన్‌లు తమ పరిధిలోని గ్రామస్తులు తయారు చేసే ఆహార పదార్థాలను పరిశీలించి, వాటికి సంబంధించిన వివరమైన నివేదికలను సకాలంలో సమర్పించాలని ఆయన ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో స్పెషల్ ఆఫీసర్లు, జీసీసీ మేనేజర్లు, డీపీఎంలు, ఏపీఎంలు, సేల్స్‌మెన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన రద్దు

మొదటిపేజీ తరువాయి..

చేశారు. దీంతో ఆ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సుగమమైంది. రాజ్యాంగంలోని 356వ అధికరణలోని క్లాజ్ (2) ద్వారా తనకు సంక్రమించిన అధికారాలతో 2025 ఫిబ్రవరి 13న మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ జారీ చేసిన ఆదేశాలను రద్దు చేస్తున్నట్టు రాష్ట్రపతి ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2026 ఫిబ్రవరి 4వ తేదీ నుంచి తక్షణమే ఈ ఆదేశాలు అమల్లోకి వచ్చినట్టు తెలిపారు. మణిపూర్ ముఖ్యమంత్రిగా యుమునాం ఖేమ్‌చంద్ సింగ్ ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం నాడు రాజధాని ఇంఫాల్‌లోని రాజ్‌భవన్‌లో ముఖ్యమంత్రిగా ఖేమ్‌చంద్ సింగ్ చేత.. ఆ రాష్ట్ర గవర్నర్ అజయ్ కుమార్ భల్లా ప్రమాణ స్వీకారం చేయించారు. బీజేపీ ఎమ్మెల్యే నెమ్చా కిప్‌జెన్, నాగా పీపుల్స్ ఫ్రంట్ ఎమ్మెల్యే ఎల్.డిఖో డిప్యూటీ సీఎంలుగా ప్రమాణ స్వీకారం చేశారు. గతేడాది మణిపూర్‌లో విధించిన రాష్ట్రపతి పాలనను ఇవాళ(ఫిబ్రవరి 04న) ఎత్తివేస్తూ రాష్ట్రపతి ఆదేశాలు జారీ చేశారు. ఆ వెంటనే ముఖ్యమంత్రిగా యుమునాం ప్రమాణ స్వీకారం చేశారు. కాగా, బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఖేమ్‌చంద్ సింగ్‌ను ఎమ్మెల్యేలు మంగళవారం నాడు ఎన్నుకున్నారు. 2023లో మే మాసంలో



జాతుల మధ్య ఘర్షణల కారణంగా మణిపూర్ రాష్ట్రం అట్టుడికింది. దాంతో 250 మందికి పైగా ప్రజలు మరణించారు. వేలాది మంది రాష్ట్రం విడిచి దేశంలోని వివిధ ప్రాంతాలకు తరలిపోయారు. ఆ తర్వాత అంటే.. ఈ ఘర్షణలు చోటుచేసుకున్న దాదాపు తొమ్మిది నెలల అనంతరం బీరెన్ సింగ్.. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. దాంతో మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇంకోవైపు ప్రస్తుత సీఎం ఖేమ్‌చంద్ సింగ్.. 2017 నుంచి 2022 వరకు మణిపూర్ అసెంబ్లీ స్పీకర్‌గా వ్యవహరించారు. ఆ తర్వాత బీరెన్ సింగ్ ప్రభుత్వంలో మంత్రిగా కీలక బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రంలోని మైతేయిలు, కుకీలు, నాగాలతో ఖేమ్‌చంద్‌కు సన్నిహిత సంబంధాలున్నాయి. దీంతో ఆయనను ముఖ్యమంత్రిగా ఎంపిక చేయాలని బీజేపీ అగ్రనాయకత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. జాతుల మధ్య ఘర్షణలతో మణిపూర్ అట్టుడకడంతో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ గతేడాది రాజీనామా చేశారు. దీంతో తొలుత 6 నెలలపాటు అక్కడ రాష్ట్రపతి పాలన విధించి మరోసారి దానిని పొడిగించారు. ఈ క్రమంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కేంద్రం చేపట్టిన సన్నాహకాల్లో భాగంగా బీజేపీ రాష్ట్ర శాసనసభా పక్ష నేతగా యుమునాం ఖేమ్‌చంద్ సింగ్‌ను ఆ పార్టీ ఎమ్మెల్యేలు మంగళవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో 62 ఏళ్ల ఖేమ్‌చంద్ మణిపూర్ కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. మణిపూర్ రాజకీయాల్లో బీజేపీ కీలక నేతగా ఖేమ్‌చంద్ పేరు తెచ్చుకున్నారు. 2017, 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఇంఫాల్ వెస్ట్‌లోని సింజమీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2017 మార్చి నుంచి 2022 మార్చి వరకూ మణిపూర్ అసెంబ్లీ స్పీకర్‌గా పనిచేశారు. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ సాధించడంతో బీరేన్ సింగ్ ప్రభుత్వంలో రెండోసారి క్యాబినెట్ మంత్రిగా సింగ్ నియమితులయ్యారు. మున్సిపల్ పాలనా వ్యవహారాలు, హౌసింగ్ డెవలప్‌మెంట్, గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్, విద్యా శాఖలను నిర్వహించారు. 2025 ఫిబ్రవరిలో మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధించేంత వరకూ ఆ పదవులను ఆయన సమర్థవంతంగా నిర్వహించారు.

### జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు

# క్లీన్ చిట్

మొదటిపేజీ తరువాయి..

సంజయ్ సహా ఎనిమిది మంది ఎమ్మెల్యేలపై దాఖలైన పిటిషన్లను కొట్టివేసిన స్పీకర్.. కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై దాఖలైన పిటిషన్ల విచారణను ఫిబ్రవరి 19కి వాయిదా వేశారు. తాజాగా జగిత్యాల ఎమ్మెల్యేకు కూడా క్లీన్ చిట్ ఇచ్చేశారు స్పీకర్. స్పీకర్ ఇచ్చిన తీర్పుపై జగిత్యాల ఎమ్మెల్యే స్పందిస్తూ... 'నేను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేనే. బీఆర్ఎస్ పార్టీలోనే గెలిచా. బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే అని అఫిడవిట్ ఇచ్చా. అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ బిల్లులు ప్రవేశపెట్టి, విప్ జారీ చేస్తే నేను మద్దతు ఇస్తా. నేనెప్పుడూ బీఆర్ఎస్ పార్టీని, అధిష్ఠానాన్ని విమర్శించలేదు. స్థానిక బీఆర్ఎస్ నాయకత్వం నాకు దూరంగా ఉంది. నాది ఎలక్షన్ కోసం కాదు.. అభివృద్ధి కోసం ఆరాటం. జగిత్యాల అభివృద్ధి కోసం సీఎం, ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నా' అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. నా జీతం నుంచి నెలకు రూ. 5 వేలు బీఆర్ఎస్ పార్టీకి కట్ అవుతున్నాయి. నేను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే అని అఫిడవిట్ ఇచ్చానని సంజయ్ తెలిపారు.



కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ బీఆర్ఎస్‌లోనే ఉన్నానని కడియం శ్రీహరి చెప్పడం హాస్యాస్పదమని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ వ్యాఖ్యానించారు. కడియం నీతులు చెప్పడం ఆపు. నువ్వు కాంగ్రెస్‌లో చేరావని స్పీకర్ ముందు అంగీకరించు. ఢిల్లీ వెళ్లి రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొని ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నావు. కాలయాపన చేసి అనర్హత నుంచి కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. ఆధారాలు లేవని ఎనిమిది మందికి స్పీకర్ క్లీన్‌చిట్ ఇచ్చారు' అని వివేకానంద తెలిపారు.



# కొత్త బడ్జెట్‌లో లక్షలాది ఇళ్లు

మొదటిపేజీ తరువాయి..

అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ప్రజలు కాంగ్రెస్‌కే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. వరి ఉత్పత్తిలో మిర్యాలగూడ ఆసియాలోనే ముందుంది. మిర్యాలగూడ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ బీఫాం మీద పోటీ చేస్తున్న ఆడబిడ్డలకు కూడా ఆర్టీసీలో ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించాం. సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా వివక్ష చూపలేదు. రైతు రుణమాఫీ కింద 25.35 లక్షల మందికి రూ.21 వేల కోట్లు ఖర్చు చేశాం. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం. రైతు భరోసా కింద రూ.6వేల చొప్పున రూ.9వేల కోట్లు ఇచ్చాం. మున్సిపల్ ఎన్నికలు ముగిశాక రైతు భరోసా నిధులు జమ చేస్తాం. దేశంలో అత్యధికంగా రైతుల కోసం రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేశాం. ఏప్రిల్‌లో కొత్త బడ్జెట్‌లో లక్షలాది ఇళ్లు పేదలకు ఇస్తాం. పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యత తీసుకుంటాం. నల్గొండ జిల్లాపై కోపంతో ఎస్ఎల్‌బీసీని పక్కనపెట్టారు. ఎస్ఎల్‌బీసీ ఆగిపోతే మామ, అల్లుళ్లు దావత్ చేసుకున్నారు. నల్గొండ ప్రజలు ఫ్లోరైడ్ నీళ్లు తాగడానికి కారణం బీఆర్ఎస్. రెండేళ్లలో పూర్తి చేసే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ పనులు చేపట్టాం. కేసీఆర్‌కు పోలీసులు నోటీసు ఇస్తే.. తెలంగాణ జాతికి ఇచ్చినట్టు చెబుతున్నారని సీఎం విమర్శించారు. గత ప్రభుత్వం సంక్షేమ పథకాలను మార్చి, అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని సీఎం విమర్శించారు. సన్నబియ్యం పొందుతున్న లబ్ధిదారులంతా కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలని కోరారు. ముఖ్యంగా మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే రైతు భరోసా అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు పథకం నిజంగా వరంగా మారిందని, ఆర్టీసీ బస్సుల్లో టికెట్ లేకుండా ప్రయాణిస్తున్న మహిళలు కాంగ్రెస్‌కు ఓటేస్తే.. బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతు అవుతుంది అంటూ వ్యాఖ్యానించారు. అలాగే ఇతర నాయకులకు కూడా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందుతుందని, సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి వివక్ష లేదని స్పష్టం చేశారు. 10 ఏళ్లపాటు అధికారంలో ఉన్న కేసీఆర్ పేదవాళ్లకు ఇళ్లు ఇవ్వాలని ఆలోచన రాలేదని సీఎం విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం డిమాండ్ ఉందని, రాబోయే బడ్జెట్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భారీగా నిధులు కేటాయించి పేదల ఆత్మగౌరవాన్ని కాపాడతామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం నల్లగొండ జిల్లా ప్రజలపై కోపంతో ఉదా: ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ఉదా: ప్రమాదంలో 8 మంది మృతి చెందితే మామ?అల్లుళ్లు సంబరాలు చేసుకున్నారని ఇంట్రెస్టింగ్ వ్యాఖ్యలు చేశారు. గంజి గతి లేని నాయకులు బెంజ్ కార్లు కొనుగోలు చేశారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో మిగతా నేతలు డబ్బులు ఇస్తే తీసుకోండి, కానీ ఓటు మాత్రం కాంగ్రెస్‌కే వేయాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిందని సీఎం ఆరోపిస్తూ.. జాతిపిత ఎవరన్న ప్రశ్నకు సమాధానంగా, తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన ప్రొఫెసర్ జయశంకర్‌నే జాతిపిత అని, తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీనే తెలంగాణ తల్లి అని స్పష్టం చేశారు. రెండేళ్లలో జరిగిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చూసి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయాలని సీఎం పిలుపునిచ్చారు. మరో ఎనిమిదేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని ధీమా వ్యక్తం చేస్తూ, 'కాంగ్రెస్ గెలిస్తే పేదవారు గెలుస్తారు' అని సీఎం అన్నారు.

### తెలుగు చిత్ర పరిశ్రమకు

# పెద్దపీట



మొదటిపేజీ తరువాయి..

సమాజానికి తన జీవితాన్ని అర్పించిన మహనీయుడు ప్రజా గాయకుడు గద్దర్ అని అన్నారు. అందుకే గద్దర్ పేరు మీద సినిమా అవార్డులను ప్రారంభించి సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకత ఆధారంగానే అవార్డులు ఇవ్వాలని జ్యూరీ సభ్యులకు సూచించారు. ఉగాది రోజు మార్చి 19న ఘనంగా అవార్డుల పంపిణీ జరగనుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. కాగా, ఫిబ్రవరి 6 నుంచి గద్దర్ అవార్డుల ప్రక్రియ ప్రారంభమవుతుంది. దేశవ్యాప్తంగా ఫిలిం ఇండస్ట్రీ హైదరాబాదును కేంద్రంగా చేయాలన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని భట్టి విక్రమార్క అన్నారు. బాంబే, కలకత్తా, చెన్నై వంటి పట్టణాల్లో సినీ ఇండస్ట్రీ పెరగడానికి అంతగా అవకాశాలు లేవు, కానీ దేశంలో ఉన్న అన్ని భాషల ఇండస్ట్రీలను హైదరాబాద్‌లో విస్తరించడానికి సానుకూల అంశాలు అనేకం ఉన్నాయని తెలిపారు. సకల భాషల సినీ ఇండస్ట్రీ హైదరాబాద్‌కు తరలి వస్తే రాష్ట్ర యువతకు, టెక్నీషియన్లు, రైటర్లు, డైరెక్టర్లకు ఉపాధి లభిస్తుంది. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన బ్లూ ప్రింట్ ప్రభుత్వం తయారు చేస్తుందని చెప్పారు. గత ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు సినిమా రంగానికి సంబంధించిన అవార్డుల విషయంలో నిర్లక్ష్యం వహించి వదిలేస్తే, సమాజంలో అత్యంత ప్రభావం చూపే సామాజిక పరివర్తన తీసుకొచ్చే సినీ రంగాన్ని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అవార్డులు ఇచ్చి తిరిగి ప్రోత్సహించడం ప్రారంభించిందని వివరించారు. సమాజం కోసం కళల ద్వారా తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు గద్దర్ అని డిప్యూటీ సీఎం కొనియాడారు. తెలంగాణ అంటే కళలు, విప్లవం, ప్రశ్నించడం, సున్నిత మనసుతో, ప్రేమానురాగాలతో కూడినదని, తెలంగాణ కళలు, సంస్కృతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి గద్దర్ అని పేర్కొన్నారు. అందుకే వారి పేరు మీద గత సంవత్సరం నుంచి సినిమా అవార్డులు ఇవ్వడం ప్రారంభించి, సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకతలే ప్రమాణంగా సినిమా అవార్డుల ఎంపిక ఉంటుందని, గత సంవత్సరం జ్యూరీ సభ్యులు అవార్డుల ఎంపికను గొప్పగా నిర్వహించి, అభినందనలు పొందిన విషయాన్ని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. సినీ రంగ ప్రముఖులకు ఉన్న అనుభవాన్ని, నిబద్ధతను, సినిమా రంగం పట్ల వారికున్న అభిమానాన్ని దృష్టిలో పెట్టుకొని ఎఫ్ డి సి ద్వారా అందరితో సంప్రదింపులు జరిపి జ్యూరీ సభ్యులను ఎంపిక చేశారని, ప్రభుత్వ నుంచి కావలసిన సహకారాన్ని పూర్తిస్థాయిలో అందజేస్తామని తెలిపారు. ప్రతి పని సమాజానికి ఉపయోగపడాలని, ప్రజలకు జవాబు దారిగా ఉండాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. గద్దర్ అవార్డుకు ఎంపిక చేసే సినిమాలో కమర్షియల్ అంశంతో పాటు సామాజిక సందేశం తప్పనిసరిగా ఉండేలా జాగ్రత్త తీసుకుంటే రాబోయే రోజుల్లో సమాజంలో మంచి సినిమాలను ప్రోత్సహించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈనెల 6 నుంచి గద్దర్ సినిమా అవార్డుల క్రీనింగ్ కార్యక్రమం ప్రారంభమవుతుందని, 19న ఉగాది పండుగ రోజు గద్దర్ అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల్లో బీసీ విద్యార్థుల జాబితా

### తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ సమీక్ష

హైదరాబాద్,ఫిబ్రవరి 4(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో వివిధ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల సమాచారాన్ని కులాల వారిగా సేకరించే విషయంలో బీసీ కమిషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డా ఇ. నవీన్ నికోలస్, స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ సెక్రటరీ ప్రొ శ్రీరామ్ వెంకటేష్, రిజిస్ట్రార్, కాళోజి నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ డా కె. నాగార్జున రెడ్డి, సెక్రెటరి, ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ శ్రీ కృష్ణ ఆదిత్యలతో బీసీ కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి బాలలక్ష్మి మరియు మెంబర్ సెక్రెటరి బాల మాయా దేవి, ఐఎఎస్., గారు సవివరంగా చర్చించడం జరిగింది. సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ యు. శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి కె. మనోహర్ రావు, ప్రత్యేక అధికారి కుమారి ఎన్. సునీత, సెక్షన్ ఆఫీసర్ జి. సతీష్ కుమార్, రిసెర్చ్ ఆఫీసర్ జి. లక్ష్మీనారాయణ మరియు తదితర అధికారులు కూడా పాల్గొన్నారు. బీసీ కమిషన్ ఛైర్మన్ మరియు అధికారులు రాష్ట్రంలో విద్యార్థుల డేటా సేకరించడంలో తీవ్రమైన జాప్యం జరుగుతున్నందున దీని ప్రాధాన్యతను గుర్తించి, సమాచారం సేకరించి, కమిషన్‌కు అందించాలని కోరడం జరిగింది. సమాచారం ఆధారంగా బీసీ విద్యార్థుల్లో ఏ కులానికి, ఏ వర్గానికి చెందినవారు విద్యకు దూరంగా ఉంటున్నారో గుర్తించి, వారిని ప్రోత్సహించే అవకాశం కలుగుతుందని వివరించి చెప్పడం జరిగింది. సమావేశానికి హాజరైన అధికారులందరు వెంటనే ఈ సమాచారాన్ని సేకరించి కార్యక్రమానికి స్వీకారం చుడతారని, ఈ సంవత్సరం మార్చి లోపల వివరాలు అందిస్తామని చెప్పడం జరిగింది.

## లోక్‌సభలో విపక్ష సభ్యుల ఆందోళన

మొదటిపేజీ తరువాయి..

పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో యూరోపియన్ యూనియన్, అమెరికాతో చేసుకున్న ఒప్పందాల వివరాలను పార్లమెంటు ముందుంచాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. దీంతో బుధవారం కూడా లోక్‌సభ ప్రారంభం అవ్వగానే ప్రతిపక్ష సభ్యులు ఈ ఒప్పందాలపై చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ పరిణామాలతో సభ ప్రారంభమైన ఐదు నిమిషాలకే మధ్యాహ్నం 12 గంటల వరకు స్పీకర్ వాయిదా వేశారు. మరోవైపు రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోదీ మాట్లాడదనున్నారు. ఇకపోతే భారత సైన్యం మాజీ అధిపతి ఎం.ఎం.నరవణే పుస్తకంలోని ఓ అంశంపై వివాదం కొనసాగుతోంది. దీనిపై తాజాగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ స్పందించారు. ఆ పుస్తకం చదివితే చైనా మన సరిహద్దుల్లోకి వచ్చినప్పుడు మన దేశ నాయకత్వం దానిపై ఎలా స్పందించిందనే విషయం బయటపడిపోతుందని ప్రభుత్వం భయపడు తోందన్నారు. అందుకే తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని ఈ విషయంపై పార్లమెంటులో మాట్లాడనీయ కుండా చేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంటు ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారు. భాజపా నాయకులు మాట్లాడేటప్పుడు కూడా పుస్తకాలు, పత్రికల గురించి ప్రస్తావిస్తారన్నారు. ఈ సందర్భంగా గతంలో ప్రభుత్వమైనా, ప్రతిపక్షమైనా తమ అభిప్రాయాలను నిర్భయంగా వ్యక్తం చేసేవి. కానీ, ఇప్పుడు ఓ వ్యక్తి అభిప్రాయాన్ని మాత్రమే ముందుకు తీసుకొస్తున్నారని విమర్శలు చేశారు. దానికి సంబంధించి ఏ విషయాలు బయటపడతాయోనని ప్రభుత్వం భయపడు తోందన్నారు. అందుకే ఆ పుస్తకం ప్రచురణకు అనుమతించడం లేదని ఆరోపించారు. ఇంకా ప్రచురణ కాని నరవణె రాసిన పుస్తకాన్ని విపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంటు ప్రాంగణంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నేడు ప్రధాని మోదీ లోక్‌సభకు వస్తారని తాను అనుకోవడం లేదన్నారు. ఒకవేళ మోదీ వస్తే.. తానే స్వయంగా ఆయన వద్దకువెళ్లి ఈ పుస్తకాన్ని అందజేస్తానన్నారు.

## పవన్ ఆంధ్రా రాజకీయాలు చూసుకో

మొదటిపేజీ తరువాయి..

రాజకీయాలు ఆంధ్రాలోనే చేసుకోవాలని, తెలంగాణలో ఆయన ప్రచారం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతుగా పవన్ కళ్యాణ్ ప్రచారం చేస్తారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో మహేశ్ గౌడ్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గతంలో పవన్ తెలంగాణ గురించి చాలా నీచంగా మాట్లాడారు. బీజేపీ నేతలు పవన్ కళ్యాణ్‌ను భజనం చేసి అని అడిగారు' అని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో పవన్ తెలంగాణ గురించి చాలా నీచంగా మాట్లాడారని, అలాంటి వ్యక్తి మాటలు విని ఇక్కడి ప్రజలు ఓట్లు వేయరని అన్నారు. ఆయన మాటలను ఎవరూ విశ్వసించరని, ఆయన ప్రభావం తెలంగాణ రాజకీయాలపై శూన్యమని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు. గతంలో తెలంగాణ రాష్ట్రం గురించి, తెలంగాణ వ్యక్తుల గురించి, భాష, సంస్కృతి గురించి దారుణంగా మాట్లాడారని మండిపడ్డారు. అందుకే పవన్ ను బిష్టి కళ్యాణ్ అని అంటామని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణ ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కోరుకుంటున్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వం వారికి సంక్షేమం, అభివృద్ధి ఇస్తుందని అన్నారు. అందుకే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతానికిపైగా మున్సిపాలిటీలు కాంగ్రెస్ గెలుచుకునే అవకాశం ఉందన్నారు. ఆ భయంతో పవన్ కళ్యాణ్ లాంటి సినీ తారలను బీజేపీ నాయకులు అడుక్కునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967